UNIVERSAL
LIBRARY
OU_204122
UNIVERSAL
LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T ... Accession No. T 1187.

Author S62A

Title ...

This book should be returned on or before the date last marked below.

శ్రీ

అళియ

రామ భూపాలుడు

(Life and times of Aliya Rama Raya of Vijayanagar).

1530 - 1565

శ్లో. అతఁడు కర్ణాటరాజ్యధమాధినాథుఁ
డార్యరక్షావిచక్షణుం డజితధైర్యుఁ
డనఘచారిత్రుఁ డఖిల రాజాధిరాజ
రాజపరమేశ్వరుఁడు రామరాజవిభుఁడు.

—రామరాజీయము.

తమకు వీఱున్నకములు కావలిసినను
చందా నారాయణ శెట్టి
పబ్లిషర్ అండ్ బుక్ సెల్లర్
భాంచుమా రోడ్, నిజాం ద్రాబాదు
అని వ్రాయవలెను.
టి. శివశంకరం.

వెల రూ. 1-8-0.

చెన్నపురి:
ఆంధ్రపత్రికా ముద్రాలయమున
ముద్రితము
1932.

ప్రథమముద్రణము, వేయిప్రతుల

To
My Esteemed and Dear Friend
Mrs. I. J. PITT
of Cambridge.

విన్నపము

విజయనగరసామ్రాజ్యచరిత్రము హిందూస్థాన చరిత్ర మునం దొక గంభీరఘట్టము. విజయనగరసామ్రాజ్యము రెండువందలసంవత్సరములు దక్షిణహిందూస్థాన మునందు మహమ్మదీయవిజృంభణమును ప్రతిఘటించిన హిందూమహాసామ్రాజ్యము. విజయనగరసామ్రాజ్యము వైదికసంస్కారమున ప్రతిహతముగను రెండువందల సంవత్సరములు రక్షించి, పోషించి ఆంధ్రకర్ణాటకసంస్కారములకు హిందూసంస్కారసామ్రాజ్యమునందు గౌరవప్రతిష్ఠలను సమకూర్చినది. శ్రీకృష్ణదేవరాయలు, విద్యారణ్యస్వాములు, పెద్దనామాత్యుడు, భట్టుమూర్తి, పింగళి సూరనార్యుడు, మంత్రితిమ్మరుస మొదలగు మహానుభావులు విజయనగరసామ్రాజ్య మంతరించినను విజ్ఞానధీరసామ్రాజ్యములందు పరంజ్యోతులవలెను ప్రకాశించుచున్నారు. విజయనగరసామ్రాజ్యవిజృంభణ విలయోదంతములు పండితపామరుల కాతోషలబ్ధికి సాధనభూతములు. విజయనగరచరిత్రమునందు ప్రసిద్ధఘట్టమైన అళియరామ

భూపాలుని చరిత్రమును రచియించిన శ్రీయుతులు. శివశంకరముగా రాంధ్రుల కృతజ్ఞతకు పాత్రులు.

ఇట్టి విజయనగరసామ్రాజ్యచరిత్రమునందు అళియ రామభూపాలుని చరిత్రోదంతము గంభీరవిషాదపూరితోదంతము. రామరాజు తన తొంబదియారవయేట కత్తిని చేతబూని శత్రుసైన్యమును పోరి వీరస్వర్గమును బడసిన యుదంతము వీరచరిత్రమునందు గంభీరాధ్యాయము. ఈవీరాధ్యాయ మతిగంభీరమైనను ప్రళయ బీజగర్భితము. వీరధర్మారాధనమును ఫలాపేక్షను గలిగి నపుడు ధర్మచ్యుతిని బొందుచున్నది. గ్రంథకర్త గుణాదర్శాధ్యాయమునందు ధర్మసందేహ నివృత్తిని జేయుటకు సమకట్టిన ప్రయత్నము సమయోచితమైనను సార్థకము గాలేదు.

"సనాతనుని చెయ్యం దుంచి తాను సింహాసనము నక్కు యిగ్రహాలని శిలువనకు కళింకముగ కస్పట్టినేమో. కాని యప్పటి సమయుండిన్నమ్ముల సమ్మగముగ సమీక్షించితి మేని గుణవిపర్యాసము కేవలము సామ్రాజ్యసుగ్రసనార్థముకొరకే చేకొనబడెనను స్పష్ట మగును. సంగభద్ర యొడ్డున నిల్చి తనయొక్క బాహుదండమును చేపైనుండి దగిపన్ను తుగకల నడ్డుకట్టి మరియొకదానిచే దక్షిణాపథము నందలి తీర్థక్షేత్రముల కథయుదాన మొసగిన గుణరాజ్యాని వ్యక్తి దృశ్యమునకు లేపారి విభ్రమాశ్చర్యముల గలిగించునట్టిది. ఇట్టి శ్రేత్ర

సాహసములనడుమను హిందూముహమ్మదీయసామరస్యమును ప్రజల మనసున పుట్టించి పోషించవలెను కార్యనీకు అనుహూమహూన తనలో పెంచుకొన్న దేశభక్తియొక్క సమగ్రతా మాహుమ.....

.....”

అలియ రామరాజన్యుని చరిత్రమునందు అమహా మహుడు తనలో పెంచుకొన్న దేశభక్తియొక్క సమగ్రతను, హిందూముహమ్మదీయ సామరస్యసాధనమునను పుట్టించి పోషించబూనిన కార్యదీక్షను కూడా పెంచి నిర్ణయించుట దుర్లభము. సదాశివరాయలు నిర్బంధము, స్వేయ సామ్రాజ్యాధిపత్యస్వీకారము స్వామిభక్తిని, సామ్రాజ్యసంయోగమునకును ప్రతికూలములై వినియోగపడియుండెను. వీర ప్రతాపములును కామురసుతైనపుడు వీరధర్మారాధన మునకును, త్యాగపరము లైనపుడు ధర్మప్రతిష్ఠకు వినియోగపడగలవిధమును భీష్ముని యుదంతము విశదము చేయుచున్నది. గుణాపరాధ్యాసముగా నదాహృతమైన ముఖ్యస్థితిని ధర్మప్రతిష్ఠను మాన్యముగను చెలుపుచున్నది. భీష్మునిస్వచ్ఛందమరణము ధర్మప్రతిష్ఠకు పరమార్థము.

క. “ఆశౌర్యం బాపత్త్వం, బాశీలం బాపరాక్రమాభిలత్వం,
బాశుద్ధవ్రతి మెందు న, నాశ్యములని భీష్ము బెద్ద నమ్మితిమిగదే.”

—శ్రీ. ప్ర. ఉద్.

గతకాలానుభవము వర్తమానప్రయోజనములకును, వర్తమానకాలానుభవము భావ్యభివృద్ధికిని వినియోగపడుట ప్రకృతిధర్మము. ఆంధ్రసంస్కారాభ్యుదయమునకు మధ్యయుగమునందు సకలవిధములను విజయనగరసామ్రాజ్యమును సామ్రాజ్యాంతర్భాగములును వినియోగపడిన విధమును పదునాలుగు పదునైదు పదియారు శతాబ్దుల దక్షిణహిందూస్థానచరిత్రము విశదముచేయుచున్నది. ఆంగ్లమునందు రాబర్టస్యూయలుగారు రుపక్రమించిన విస్మృతసామ్రాజ్యచరిత్రము చరిత్రపండితుల హస్తములందు క్రమవికాసమును బడయుచున్నవిధమును శ్రీయుతులు కృష్ణస్వామయ్యంగారు, హీరాసుపండితుడు మొదలగువారు ప్రచురించిన గ్రంథములు విశదముచేయుచున్నవి. ఆంధ్రమునందును శ్రీయుతులు కొ. లక్ష్మణరావు, చి. వీరభద్రరావు, మ. సోమశేఖరశర్మ, కుందూరి ఈశ్వరదత్తు, కు. సీతారామయ్యగారులు మొదలగు విద్వాంసులు రచియించిన గ్రంథములు చరిత్రాంశములను వికసింపజేయుచున్నవి. ఆంధ్రగ్రంథమాలయందు శ్రీయుత కుందూరి ఈశ్వరదత్తుకృతమైన జీర్ణవిజయ నగర చరిత్రము ౮-వ కుసుమముగను, శ్రీయుత కుసుగంటి సీతారామయ్యగారు రచియించిన తంజాపురాంధ్రనాయకరాజ చరిత్రము ౧౭-వ కుసుమముగను ప్రచురింపబడినవి.

శ్రీయుత టి. శివశంకరముగారు రచియించిన అళియరామ భూపాలుడు ఇరువదవకుసుమముగను ప్రచురితమగు చున్నది. ఈప్రచురణము లన్నియును సమగ్రమును, సప్ర మాణమును నైన చరిత్రావసరమును విశదము చేయు చున్నది.

శ్రీ శివశంకరముగా రాంధ్రభాషావిశారదులు, కళాభిజ్ఞులు, పరిశోధకులు, దేశభక్తులు, దైవభక్తులు. వారి సంస్కారప్రభావము గ్రంథమునందంతటను ప్రత్య క్షమగుచున్నది. తేటతెనుగు, ఉదారభావములు, కళా విలసితములైన ఘటనములు, సద్భావభరితములైన ముఖ పద్యములు శివశంకరముగారి సంస్కారశీలమును విశ దముచేయుచున్నవి. కృతికర్త అళియరామభూపాలుని చరిత్రమును రసవంతముగను, నుదారముగను, గంభీ రముగను, సాహసికముగను, ధర్మపరముగను ప్రద ర్శించుటకు జేసిన ప్రయత్నములు పాఠకలోకమున కానందమును గలుగజేయగలవు. కృతికి సుప్రసిద్ధచరిత్ర పండితులు కృష్ణస్వామయ్యంగారు తొలిపలుకును, కృతి కర్త పీఠికను వ్రాసి పాఠకలోకమునకు గ్రంథపరిచయ మును జేసియున్నారు. ఈగ్రంథమును ఆంధ్రగ్రంథమాల యందు ౨౦-వ కుసుమముగను ప్రకటించుట కనుమతిం చిన శివశంకరముగారికి ప్రకాశకులు కృతజ్ఞులు. గ్రంథ

ముద్రణప్రకాశనములందు సంభవించిన కాలయాపనము నకు ప్రకాశకులు చింతిలుచున్నారు. ఆంధ్రమహాజనులు శ్రీశివశంకరముగారి గ్రంథము నాదరించి వారి ప్రయత్న మును సార్థకముచేయుటకు ప్రార్థితులు.

ఆంగీరస సం. మార్గశిర
శు. ౫, శుక్రవారము.

కా. నాగేశ్వరరావు.

FOREWORD

BY

Rao Bahadur

Dr. S. Krishnaswami Aiyangar,

M. A., Ph. D., M. R. A. S., F. R. Hist. S., F. A. S. B.

I have great pleasure in contributing this foreword to an account of Aliya Ramaraja of Vijayanagar in Telugu by my friend, Mr. T. Siva sankaram of Penukonda. Mr. Sivasankaram needs no introduction to those interested in Vijayanagar History. He is well known as one of those taking a deep interest in matters like this, having the means and finding the leisure to utilise to purpose the local knowledge and information collected from various sources to bear upon the subject. He is well read in Telugu, and commands a literary style likely to be appreciated by lovers of Telugu literature. It is indeed kind of him to have asked for this foreword, and I accede to his request with great pleasure.

The booklet runs to very near 200 pages, of which almost a half is devoted to the previous history of Vijayanagar including in it an account of its foundation, its growth under the

first dynasty of Vijayanagar up to the reign of the great Devaraya II, the rise of the Saluva and Tuluva dynasties, bringing the account down to the death of the great Krishnadevaraya. In this part, the account, though brief, is, on the whole, clear and fairly correct, having regard to the material at our disposal. It could have been more elaborate, but the purpose of the author is merely to provide the background for describing the career of the dominant personality he has chosen for treatment. While on the whole the account may be regarded as satisfactory, the part dealing with the rise ot Saluva Narasimha to power and the assistance he received from Narasa Nayaka of the Tuluva dynasty ought to have been a little more elaborate to avoid the possibility that there is of the unwary reader misunderstanding the position to some extent. Of course, as was stated above already, this part is merely introductory to that which follows, and the want of elaboration may readily be excused therefore. In an account of Ramaraya, the rise to power of the Nayak of Madura, Nagama Nayaka, and more particularly his son Visvanatha Nayaka, is to a great extent appropriate. Mr. Sivasankaram takes the right line, although perhaps he does not indicate it quite clearly in his narrative, that the disturbances in

the last years of the reign of Krishnadevaraya were probably the influencing causes that led to the unsatisfactory condition of the Nayakship of Madura at the time. Though he does not state it in so many words, he gives sufficient indication that it is Achyuta's reorganisation of the southern part of the empire that was responsible for the rise to prominence of Visvanatha Nayaka. It is from this period that Ramaraja comes into prominence. Even so, we do not hear of him till some years after the accession of Achyuta to the throne. The actual occasion that called for the emergence of Rama and his brothers into importance seems really to have been the maladministration brought about by the brother-in-law of Achyuta, the elder of the two who bore the same name, who is described by historians as "The mad" Tirumala. The attempt that this Salakam Tirumala made to concentrate all power into his own hands, and ultimately even to extend an invitation to the neighbouring Sultans for support ending in the assasination of the young ruler Venkatadri, son of Achyuta naturally provided the occasion. Ramaraya's emergence therefore is that of a saviour of the empire, both from an usurpation and from the intrusion, not merely of the influence but of the actual power of the Adil Shah in the immediate

neighbourhood. Rama's relationship with the royal family, his disinterested efforts to bring about the succession of Sadasiva, and the carrying on of the administration in the earlier years solely in the interests of the empire, all indicate that he probably had no idea of usurping the imperial position. The actual exercise of power through critical stages of the history of the empire over a stretch of years seems gradually to have developed along the lines of not merely putting all power into his own hands, but even of his being made to stand before the world as the representative of the imperial power of Vijayanagar that ultimately brought about the actual usurpation, of which the only indication is the imprisonment of Sadasiva, though we do not know for certain when actually he was imprisoned and whether he was actually thrown into what might be called a prison. That Sadasiva was reduced to the position of a nonentity is quite clear. That position may have been forced upon Ramaraja and his brothers by the circumstances of the times. Mr. Sivasankaram points out in his account that at one time, early in his career, even his brothers were dissatisfied with the treatment accorded to the monarch. If that could be substantiated, Ramaraja would have to be regarded as having delibirately usur-

ped the position. Just a little over 100 pages of the book is devoted to a detailed description of the career and the campaigns of Rama and his brothers in the interests of the empire. The several wars between the various Bahmani Kingdoms and the effective intervention undertaken by Vijayanagar in these wars, and the ultimate commanding position achieved by Vijayanagar in Dekhan politics as a consequence thereof are all described with a certain amount of fullness and clearness.

Mr. Sivasankaram seems to lay himself out to show that in the ultimate combination of the Muhammadans and the war that resulted in consequence even, the dominent motive was nothing religious. He gives a certain number of instances to prove that in the days of Vijayanagar Empire, hostility to the Muhammadans as such was not a part of administrative policy. That particular point hardly needs any demonstration as even before the days of Vijayanagar that was more or less the policy of the Hindu rulers, and the Muhammadan subjects of the empire were generally fairly treated and

allowed a considerable amount of freedom. This was extended even to foreign settlers engaged in commerce, whether they were Muhammadans or Christians. That does not necessarily prove that religious fanaticism did not form part of the provocation that brought about the ultimate combination against Vijayanagar. So far as the Nizam Shah was concerned, one may regard that the personal humiliation and successive defeats that he suffered would be sufficient to explain his hostility. But what does need explanation is why the neighbouring Islamic states, which exhibited a more or less consistent friendship towards Vijayanagar, such as the Adil Shahi Bijapur and the Qutub Shahi Golkonda should have so readily and heartily joined in the combination. This position may perhaps require further exploration by Mr. Sivasankaram himself.

Writing a life of Ramaraya, as Mr. Sivasankaram does, the reader may sometimes feel that he is making too much of a hero of Ramaraya. A careful reading will however, show that there was enough in Ramaraya to

deserve the portraiture, and, on the whole, Mr. Sivasankaram's estimate may be regarded as fairly correct, though some explanation as to why he did not provide himself against so much hostility in his neighbours would have been in place. Ramaraja's interference in the Muhammadan kingdoms was not always of his own seeking, and intervention in behalf of one as against another, and the resulting discomfiture are likely to be causes of provocation. Repititions of this however brought about, would certainly leave irritation behind. That seems quite enough to account for the harted that the Nizam Shah conceived against him, and the common danger that there was on his achieving a dominence. which would put all the Muhammadan states in a position of established inferiority to the Hindu power would be sufficient to explain the dissatisfaction felt by the other powers that ultimately combined with Ahmadnagar.

On the whole, Mr. Sivasankaram has done his self-imposed task quite well from his own point of view, through perhaps it would have been better ſ he had devoted a smaller

proportion of the book to the anterior history of Vijayanagara, and brought in more details from Telugu literature with which he is thoroughly acquainted, into the Life of Ramaraja himself to have given us a fuller portraiture of the Raya. We congratulate him on his achievement and leave the suggestion to him to carry out, as soon as a new edition of the work should be called for, which we hope will soon be the case.

"Dassara"
12th October 1931.
Mylapore, Madras. S.

S. KRISHNASWAMI AYENGAR.

ప్ర స్తా వ న

ఇండియా దొరతనపువారు (Government of India) చిరకాలముగ 'ఆర్కియలాజికల్ డిపార్టుమెంటు' (Archaeological Department) అనియు, 'ఎపిగ్రఫీ డిపార్టుమెంటు' (Epigraphy Department) అనియు రెండు శాఖల నెలకొల్పి పరిశోధనల జరుపుచున్నారు. చరిత్రాత్మకములగు ప్రాతకాలమునాటి గుళ్లు, గోపురములును పాడుపడిన యంతఃపురములును, పూడియున్న నగరములును, నాణ్యములును, గృహోపకరణములును, ఇతరవస్తుచయమును త్రవ్వి పైకెత్తి శోధించి, కాలప్రవాహమున వానినన్నిటి వేశముల నిర్ణయించుట మొదటి శాఖవారు చేయుచుండు పని. రెండవసంస్థచే మూలమూలల నుండు శిలాశాసనములయు తామ్రశాసనములయు ప్రాతలు సమకూర్చబడి, వానిని దేశభాషా వాఙ్మయములతో పరిశీలించి, యందలి చరిత్రాంశములు స్థిరగ్రంథములుగ నేకరింపబడుచుండును. ఏకేటి నీ యిరుశాఖల వారు సాధించు కార్యనివేదిక సర్కారువారు వెవ్వేరుగ

ముద్రించి ప్రజలకు వెల కొసగుదుము. గొప్ప గ్రంథాలయ ములందును వీనిని కొని పేర్చుటయు కలదు. మదరాసు మ్యూజియంవంటి పురాతనచిత్రవస్తుశాలలయందును ఈగ్రంథములను ప్రేక్షకులకు చదువుట కొసగుదుము. చరిత్రకళాజిజ్ఞాసువుల కీసంబారము ముంగొంగుపసిడి వంటిది. దీనిని ముక్క-ముక్క-గ శోధించి, ఆయాకాలపు ఫలకమందు పొదిగించి, యీ మూలమున చన్నాటి చరిత్రమునకు సమగ్రతనిచ్చి, జీవకళనొసగి చిత్రించి ప్రదర్శించుట యీపండితులకు విహారము. ఇట్టి పండితాగ్ర గణ్యులలో కొందరు తగిన పారితోషికములతో సర్వ కళాశాలలచే మన్నింపబడుదురు. మరికొందరు యే వేత నములేకయే జిజ్ఞాసయే ప్రభుకు చవిగగొని రమించు చుందురు. బొంబాయినగరమున హేరాస్ (Rev Heras) పండితుడును మదరాసు, మైసూరులకు డాక్టర్ కృష్ణ స్వామి అయంగార్లును, వంగదేశమున యదునాథ సర్కా-రుగారును యిట్టి పండితవర్గమునకు మచ్చు లనవచ్చును. వీరిపరిశ్రమలఫలముల వివరమంతయు ఇంగ్లీషుభాష యందే ప్రచురింపబడుచున్నది. ఈరెండు ఉద్యమములకై సర్కారు బొక్క-సమునుండి యేటేట లక్షలకొలది ద్రవ్యము వెచ్చమగుచుండును. ఈ ఖర్చంతయు తుదకు పన్ను చెల్లించు పల్లెటూరిరైతుపైబడు భారమే.

ఇట్లున్నను ఈ వ్రాతలు దేశభాషలందు, కుగ్రామపు చదువరుల కందజేయుట మిక్కిలి తక్కువ. లేదనియే చెప్పవచ్చునేమో. ఈకొదవను సవరించు సంకల్పముతో చరిత్రకళాపండితులు వ్రాసియుంచిన ఇంగ్లీషు గ్రంథములగొని రాయలసీమనే నెలకొగ విజయనగర సామ్రాజ్యము నేకచ్ఛత్రముతోనేలిన చక్రవర్తుల జీవిత కథల సులభమైన తెలుగుతో వ్రాయ తలపెట్టి వెంకటపతిమహారాజచరిత్రమును తెలుగున వ్రాసి ప్రచురించితిని. ఈనా చిన్నయత్న మళియరామరాజుకథ నన్నెవ్రాయ పురికొల్పినది. ఈ మహామహుని జీవితో దంతము భారతీయయువకులకు సర్వతోముఖముగ గుణపాఠమయి వెలయించునట్టిది. శరీరమున నసువుల ధరించుటతో మాత్రము బ్రదుకనదగదు. బ్రదుకు రసజ్ఞులకు లలితకళ. తెంపు దానికి పెట్టని సొమ్ము. ఆంగ్లేయభాషయందు '(living dangerously)' అని యొకయుక్తియున్నది. అపాయముతో కూడిన బ్రతుకు తెఱగు అనుట దీనియర్థము. ఈజీవనపద్ధతియే యుత్తమోత్తమ మందురు. ఈనాడు యిటలీదేశనాయకుడగు ముసోలిని (Facist) ఫేసిస్ట్ అను పేరితో నొక యుద్యమమునే యీపద్ధతికి కుదురుగ నెలకొల్పి, దేశయువకుల నపాయములనరకు గొననంతటియను దిన పరిశ్రమలచే ధైర్యసాహసముల కలవరచుచున్నాడు.

ఇది మనపూర్వీకులకు క్రొత్తదై యుండలేదు. భారతికథయం దర్జునుఁడు, అభిమన్యుఁడు, కర్ణుఁడు, భీష్ముఁడు, ద్రోణుఁడు మున్నగువారి వర్తనమునకు సొగసు నిడునది యీ తెంపరితనమె. పూర్వకాలపు విద్యాపద్ధతుల చొప్పున, గురువులు శిష్యులకు బోధించుచుండిన మొదటిపాఠమదియె. విశ్వామిత్రుఁడు శ్రీరామలక్ష్మణులకునేర్పు మొదలిడినదియు, ద్రోణుఁడు కౌరవపాండవుల కారంభించినపాఠమును నీ 'సిలబస్' ననుసరించియె. రాముఁడు శివధనస్సును విరుచుటయు, అర్జునుఁడు మత్స్యయంత్రము తెగవ్రేయుటయు నీజీవితశిక్షణమున కుసిగురుతులు. జార్జి సార్వభౌముని యీరసుఁడగు (Prince of Wales) యువరాజున కలవరించిన శిక్షణక్రమమందు వన్నె నిచ్చునది యీ తెంపరితనమే. అళియరామభూపాలుని జీవితకథ యనర్గళముగ ప్రకటించువైఖరియు నిదియె. సర్వవిధముల నీరాజన్యుని జీవితచిత్రము వీరపూజకు ప్రతిష్ఠించతగిన మూలవిగ్రహము.

ఈకథకుమాత్రక పైచెప్పినహీరాస్‌పండితుఁడు(Heras) రచియించినఆరవీటివంశాభ్యుదయము(Aravidu dynasty). వారికి నాకృతజ్ఞతావందనముల మరియొకసారి యీ మూలమున సమర్పించుచున్నాను.

రాజ్యతంత్రపరిస్థితులు వేగముగ మారుచున్నవి. స్వరాజ్యకాంక్ష ప్రజలయందు ముదురుచున్నది. బ్రిటిషు ప్రభువులుసహితము దీనికిసుముఖులై మెలయుచున్నారు. ఇప్పటి భారతీయయువకులకు దేశరక్షణకై చాలినంత శిక్షణ చాలదనుట నుభయపక్షములకు దుఃఖము. స్వరాజ్యాపాదనమున కిది యభ్యంతరమై యెదురొడ్డి యున్నది. ఈయడ్డమును దాటుటకు దొరతనపువారే 'ఇండియన్ స్యాండ్ హర్స్ట్' (Indian Sandhurst) అను పేర సమరక్రమమును బోధించుటకై కళాశాల నొకదానిని మన దేశమందు నెలకొల్పి భారతీయయువకులకు శిక్షణము నొసగనున్నారు. భరతఖండమునకు విడుమర సమీపించుకొలది యువకులందు తెంపరితనము హెచ్చువలయుట యవసరము. అట్లుకాదేని యభ్యాగతమై నడచివచ్చుచున్న స్వరాజ్య భాగ్యలక్ష్మి ముందుకు సాగిరాదు. ఇట్టిసమయమందు భారతీయయువకుల కళియరామభూపాలుని కథవంటి వాఙ్మయ శకలము లుత్తేజకములనుట యతిశయము కాదు.

అనంతపురపు రాయలసీమ కళాశాలయందు చరిత్రకళాధ్యాపకులగు మ. రా. (శ్రీ) దేశభట్ల నరసింహం పంతులవారు (M. A. L. T.) యిందలి విషయపీఠికను సమీక్షించి యామోదించిరి. దీనికి ముఖవచనమును వ్రాసిన ఇతిహాసపరిశోధక పండితాగ్రేసరులు

డాక్టరు కృష్ణస్వామి అయ్యంగార్లవారు. నామిత్రులగు సి. యస్. వెంకటరావుగారు యిందలి మువ్వన్నె చిత్రముల రచించి పుస్తకమునకే వన్నె తెచ్చినవారు. హాస్య నిజాంపా త్రివర్ణచిత్రమునకు మాతృకనిచ్చి నాకు తోడ్పడిన యుదారులు హైదరాబాదు నగరమున ప్రఖ్యాత న్యాయవాదులగు ప్రతాపరెడ్డిగారు. ఆలిఆదిల్షా దిమ్మెను ఎరవొసగి (హైదరాబాదున చంద్రకాంత ముద్రాక్షర శాలాధికారులును పిక్టోరియల్ సంపాదకులు నగు) మ. రా. (శ్రీ) కృష్ణస్వామిముదిరాజుగారు నాచింతదీర్చిరి. పలుదిక్కులనుండి నాకు తక్కిన ఛాయాచిత్రముల నేకరించి యిచ్చిన మిత్రవర్గమును చిత్రపటముల పట్టికయందక్కడక్కడ వేరొకనియున్నాను. ఈపుస్తకపు ముద్రణమున గన్నట్టు శుద్ధసిద్ధికి ఆంధ్రగ్రంథమాలవారి యుత్తరవాదులు. ఈసహాయసంపత్తిని సమగ్రముగ తలచినప్పుడు శాంతిపర్వమున శుకజనన ఘట్టమందలి "అపుడు మందాకిని సాకారయైవచ్చి"అను 252 పద్యము మనసుకు వచ్చుచున్నది. వీరి కందరిని ఈమూలమున నాకృతజ్ఞతాపూర్వక వందనముల నాచరించుచున్నాను.

పెనుగొండ, టి. శివశంకరం.

విషయసూచిక

పుట

మొదటియధ్యాయము — రాజవైభవవ్యాప్తి

ఆర్థికసంపత్తి - నగరవైభవము ౧–౭

రెండవయధ్యాయము — ఆరవీటివంశావళి

ఆరవీడు - వంశవృక్షము - ఉద్యోగము - కుటుంబము ౮–౧౫

మూడవయధ్యాయము — సామ్రాజ్యపుపూర్వకథ

దక్షిణాపథము - సామ్రాజ్య కైంకర్యము - పాండ్యుని
స్వార్థపరత - ముసల్మానులరాక - ఉపద్రవము
లు - వీరబల్లాలుడు - విద్యారణ్యయోగి - సా
మ్రాజ్యస్థాపన - కుమారకంపన - గోపనరాయ
డు - కేంద్రప్రభుత్వరచన - వైభవోన్నతి -
శ్రీకృష్ణదేవరాయలు - కృష్ణరాయలనిర్యాణము ౧౬–౩౮

నాల్గవయధ్యాయము — విశాలోద్యమము

రామరాయనికార్యభారము - హిందూ మహమ్మదీయ
సామరస్యము ౩౯–౫౩

పుట

అయిదవయధ్యాయము — విశ్వనాథనాయకుడు

అచ్యుతుని దక్షిణదిగ్విజయము - విశ్వనాథునిబాల్యము-
అధికారపదవి - విశ్వనాథుని రాజభక్తి - విశ్వ
నాథుని కార్యసిద్ధి - విశ్వనాథుని యేలుబడి -
విశ్వనాథుని ధీరోదాత్తత - అరియనాథమొదలి
యార్ - విశ్లేషము - సంహారధర్మము ... ౪౩–౭౮

ఆరవయధ్యాయము — సలకముతిమ్మరాజు

తిమ్మనిచెల్లుబడి - వెంకటాద్రిపట్టాభిషేకము ... ౭౯–౮౨

ఏడవయధ్యాయము — వేంకటాద్రి (Venkata I)

వేంకటునిదిట్టతనము - పెనుగొండ బాబయ్యయినాము ౮౩–౮౬

ఎనిమిదవయధ్యాయము — సలకముతిమ్మనిచావు

వేంకటునిహత్య - తిమ్మనిదురాశ - ఆత్మహత్య - రామ
రాజుసన్నాహము. రామరాజు కార్యసిద్ధి ౮౭–౯౩

తొమ్మిదవయధ్యాయము — సదాశివుడు

రామరాయని స్వార్థరాహిత్యము - సదాశివుని పట్టాభి
షేకము - రాజ్యాంగరచన - విప్లవనిరోధము -
తమ్ములు ధిక్కరించుట - వారియనయము -
ఏలుబడి విభజన - పవిత్రక్షేత్రముల పెంపు -
మంగలుల మున్నత - రాజ్యాంగపు బిగువు ౯౪–౧౦౬

పుట

పదియవయధ్యాయము — విదేశసంపర్కము

పోర్చుగీసువారి ప్రవేశము - గుజ్జరాముల బేరము - పారి
తోషికము - పోర్చుగీసుల దుడుకు - మరల
సంధి - పోర్చుగీసుల వ్యాపకము - వారిదుడుకు
నరికట్టుట ౧౦౭–౧౧౩

పదునొకండవయధ్యాయము — అళియరామరాజు

సింహాసన మెక్కుట

కళంకము ౧౧౪–౧౨౨

పండ్రెండవయధ్యాయము — దండనీతి

భామినీ సుల్తానులు - బిజాపురపు దుడుకు : సామదాన
ములు - బిజాపురపు సుల్తానుని చపలత - మిత్ర
భేదము - సంధి - విగ్రహము - శరణాగతరక్ష
ణము - మరల మిత్రభేదము - అహమ్మద్‌నగర
పరిభవము - బిజాపురమున కుపకృతి ... ౧౨౯–౧౪౬

పదమూడవ యధ్యాయము - వైరివర్గపుమేలుకొల్పు

వైరివర్గపు మేలుకొల్పు ౧౪౭–౧౫౩

పదునాల్గవ యధ్యాయము - సమరసన్నాహము

శుద్ధాంతమున వీడ్కొల్పు - ఆయత్తత - తాకు ౧౫౩–౧౬౩

పదునేనవ యధ్యాయము - రక్షస్తత్ఘ్నియుద్ధము

రక్షస్తత్ఘ్నియుద్ధము ౧౬౪–౧౬౬

పుట

పదునారవ యధ్యాయము - వీరస్వర్గము

సుల్తానుల ఛేదతంత్రము ౧౬౭–౧౭౬

పదునేడవ యధ్యాయము - అస్తమయము

శత్రువులకొల్ల - సుల్తానుల సైరణ - సుల్తానుల
వీడ్కోలు - తిరుమలుని నగరప్రవేశము -
సంక్షోణప్రభ ౧౭౭–౧౯౯

పదునెనిమిదవ యధ్యాయము - గుణాదర్శము

గుణాదర్శము ౧౯౯–౨౧౪

అనుబంధము ౨౧౫–౨౩౫

శ్రీ

అళియ రామభూపాలుడు

చిత్రముల పట్టిక

---

1. ఇసాబెల్ పిట్ సాధ్వీమణి (Mrs. Pitt)

   వీరు ఇంగ్లాండున కేంబ్రిడ్జ్ నగరవాసులు. గ్రంథకర్తకు ఆప్తమిత్రులు. వీరికి వెనుగొండయం దభిమాన మెక్కువ. అనంతపురమండలమందు వీరి వెఱుగనివారరుదు. తెలుగు భాష్యయందు వీరికి రుచి మెండు. ఆంధ్ర (వార) పత్రిక నానేక సంవత్సరములుగఁ దెప్పించుకొని సవిమర్శనముగ చదువుకొను చుందురు. ఇంగ్లాండులోని భారతవిద్యార్థివర్గమున కా ప్తులు. ఈపుస్తకము నంకిత మొనర్చియుండుట ఈసాధ్వీమణికే.

2. అళియరామభూపాలుడు (త్రివర్ణచిత్రము)

   దీనికి మాతృక పూనా ఇతిహాససంశోధకమండలివారియొద్దనున్న పాతచిత్రము. ఇయ్యది రెవరెండుహీరాస్ (Rev. Heras) గారు వ్రాసిన ఆరవీడువంశాభ్యుదయ మను పుస్తకమున ముద్రింపబడియున్నది. దీనిని త్రివర్ణచిత్రముగ రచియించినవారు చిత్రకళానిపుణులగు మాll రాll శ్రీ, వెనుగొండ C. N. వెంకట రావుగారు.

3. కళ్యాణదుర్గము (ఊరు, వెనుక కోటకొండ)

4. పురద్వారము, కళ్యాణదుర్గము

(౫-వ పుట) "అనంతపురమండలమందలి కళ్యాణదుర్గమే యీ కళ్యాణపురమని ... ..."

(వీని చాయాచిత్రములు కల్యాణదుర్గములోనుండు మిస్ మిల్లర్ (Miss Miller) గారను క్రైస్తవసేవిక తీసినవి.)

5. హంపి శిథిలములు

(౭-వ పుట) "నగరమయొక్క చుట్టుకొలత ౨౮ మైళ్లు."

(ఈ చిత్రము గగనదృశ్యము. పాడుపడినచళను సూచించునది. ఇయ్యది ఆంధ్రగ్రంథమాలలోని 'జీర్ణవిజయనగరసామ్రాజ్యము'న ముద్రించినది.)

6. విజయనగరమున రాచనగరు

(౭-వ పుట) "ఆబాటసారి యెన్నియో రాచభవనముల చూచెనయు వైభవమున నేదియు విజయనగరపు రాజమందిరముతో సరిపోలదనియు వ్రాసియున్నాడు."

(ఈ చిత్రము 'జీర్ణవిజయనగరసామ్రాజ్య' మందలిది.)

7. విజయనగరసామ్రాజ్యశంకుస్థాపనము (త్రివర్ణచిత్రము)

(౭౬-న పుట) "ఇదియె విజయనగరసామ్రాజ్యస్థాపనమున కంకురార్పణ మందురు."

(ఇయ్యదియు పైచిత్రమువలెనే ఆంధ్ర గ్రంథమాలవారిచే నేకరింపబడినది. ఇది విద్యారణ్యులు హరిహరబుక్కరాయల సమక్షమున శంకుస్థాపన చేసిన దృశ్యము. చిత్రకారుని యూహయే దీనికి మూలకమై యుండనోపు.)

8. చంద్రవదన మంటపము (౨)

(౪౩-వ పుట) 'కదిరిదేవాలయపు ముఖమంటపమును నేటికిని చంద్రవదనమంటప మనెదరు.'

మొదటి చిత్రమున గోపురమును, దానిముందర పొట్టిగ నగపడు మంటపమును కలవు. మరియొకదానియందు మంటపమే ప్రత్యేకముగ నగపడును.

(ఈ రెండుఛాయాచిత్రములు తీసిపంపినవారు కదిరియందుండు క్రైస్తవసేవిక మిస్ డేయిస్ (Miss Dais) గారు.)

9. చంద్రవదన మోహినార్ గోరీ

(౪౩-వ పుట) 'ఆశెండుశరీరములు పూడ్చినచోటే పైపేరొక్కన్న చంద్రవదనమోహియార్ సమాధి.'

(దీనినిసహితము తీసిపంపినవారు పైచెప్పిన మిస్ డేయిస్ గారు.)

10. బాబయ్యదర్గా

(౪౭-వ పుట) 'ఈ సమాధియే బాబయ్యదర్గాయం దుండు పూజ్యస్థానము.'

(ఈఛాయాపటమును తీసియిచ్చినవారు పెనుగొండలోనుండు క్రైస్తవసేవిక మిస్ డియంగ్ (Miss De young) గారు. ఈకట్టడపు కుడివైపున గర్భస్థానమందిరమందు సమాధి కలదు.)

11. బాబయ్య ఉరుసు సమారాధన

(౪౭-వ పుట) 'హిందూమహమ్మదీయసామరస్యము నాట్య మాడుచున్నదోయన చూపట్టును.'

(ఇదియు పైచెప్పిన మిస్ డి యంగ్ గారు తీసినదే.)

12. బీబినాంచారు దేవాలయము, ఒరయూరు

(౪౯-వ పుట) 'ఈదేవాలయమునుకట్టించి దేవునిప్రతిష్ఠించి పూజలుసల్ప నియమించినప్రభువు విశ్వనాథనాయకుడు.'

(ఇయ్యది S. I. రైల్వే పోచనూరుననుండు మెకానికల్ ఇంజనియర్ దొంతి నారాయణస్వామిశ్రేష్ఠిగారు తీసి పంపిన ఛాయాపటము.)

13. అరాబిక్ మంత్రము, శ్రీరంగదేవాలయము

(౪౯-వ పుట) 'బ్రాహ్మణులకు గాయత్రియెట్లో తురకల కీవాక్య మట్టిది.'

(దీనిఛాయాపటమును తీసిపంపినవారు ఉపకారవేతనమునందిన తహసిల్‌దార్ నల్లూడైగ్రామవాసులగు, సి. చిదంబర మొదలియార్ గారు.)

14. విశ్వనాథనాయకుడు (త్రివర్ణచిత్రము)

(౫౮-వ పుట) 'సామ్రాజ్యసేవాధురంధరుడు స్వామికార్య దీక్షారతుడు.'

(ఈత్రివర్ణచిత్రమును రచియించియిచ్చిన చిత్రకారులు ధర్మవరము బోర్డుహైస్కూల్‌లోని చిత్రకళోపాధ్యాయులగు S. B. ఇసరెయిల్ గారు దీనికి మాత్సిక మధురమీనాక్షి దేవాలయములోని శిలాప్రతిమ.

15. మధుర మీనాక్షీ దేవాలయము

(౬౭-వ పుట) 'మధురయందు మీనాక్షీ సుందరేశ్వరుల దేవాలయముల జీర్ణోద్ధారణము గావించి విస్తరించెను.'

(ఈఛాయాపటము అసిస్టాంట్-ఇంజనీయర్ మ-రా-శ్రీ, A. రాజగోపాలయ్యంగార్ వారు తీసిపంపినట్టిది.)

16. శ్రీరంగక్షేత్రము

(౭౭-వ పుట) 'శ్రీరంగక్షేత్రములోని రంగనాథస్వామి దేవాలయమును విస్తరించి యభివృద్ధిచేసినకీర్తి విశ్వనాథునిది!' (ఇదియు A. రాజగోపాలయ్యంగారు తీసిపంపినది.)

17. అరియనాథ మొదలియార్ స్తంభము

(౭౧-వ పుట) 'అరియనాథమొదలియార్ ఈ నాయకునికి మంత్రిపుంగవుడై ఈకార్యదీక్షలయందు కుడిభుజమో యన మెలగి మన్ననలందినవాడు.'

(ఇయ్యది మధురదేవాలయములోని శిలావిగ్రహము. దీని ఛాయాపటమును తీసిపంపినవారు పైచెప్పిన రా॥ చిదంబర మొదలియార్ గారు.)

18. పెనుకొండ కొండకోట

19. గుత్తిదుర్గము

(౯౦-వ పుట) 'ఈనడుమ రాజధానివిడిచి చన్న అళియరామ రాయ తిరుమలరాయలును, వాని యనుచరులును పెనుగొండ * * గుత్తికోటల వళిపఱచుకొని * * * * .....'

20. తిరుపతి దేవాలయము

(౯౫-వ పుట) 'అదేతిరుపతియందు తమ్ముడు సదాశివునికి పదమూడవయేట పట్టముకట్టబడెను.'

21. ఆలీ అదిల్ షా

(౧౮౯-వ పుట) 'ఆయనకును ఆయనరాణికిని ఆలీయందున్న పుత్రవాత్సల్యము గాఢమైనది.'

(ఇయ్యది హైదరాబాదులోని చంద్రకాంతముద్రాశుద్ధశాలాధికారులు 'పిక్టోరియల్' సంపాదకులు నగు మ-రా-రా-శ్రీ, కృష్ణస్వామి ముదిరాజుగారు పంపినది)

22. హసన్ నిజాంషా (త్రివర్ణచిత్రము)

(౧౬౮-౧౬౩) 'హసన్ నిజాంషా రామరాజునకు ముఖాముఖి నెలకొన్నవాడాయె.'

(ఇయ్యది చిత్రకళానిపుణులగు పెనుగొండ C. N. వెంకట్రావు గారిచే త్రివర్ణచిత్రముగా రచియింపబడినది. దీనికి మాతృక హైదరాబాదు రెడ్డిగ్రంథాలయములోని పర్షియన్ వ్రాత ప్రుస్తకమందలి ఛాయాచిత్రము. దీనిని నా కొసగినవారు మ-రా-శ్రీ, S. ప్రతాపరెడ్డిగారు.)

23. పెనుగొండ

24. విజయనగరకాలమునాటి పెనుగొండ పురద్వారము

(౧౩౬-వ పుట) 'సింహాసనము మొదలయినవానితో నుపెగొండదిక్కు మొగమైసాగి నడువజొచ్చిరి.'

25. పెనుకొండ, రామబురుజు

(పెనుకొండ గగనదృశ్యపు పటమున కుడితట్టు దిగువకొనయందు కనబడునది రాచనగరు. పెనుగొండ ఊరువాకిలి రక్షస్తంగడి యుద్ధ మయినపిమ్మట తిరుమల సదాశివులు ఈ పురద్వారమును దాటియే లోపలికొండ చేరినది. రామబురుజు పడమటి యూరువాకిలియొద్ద నుండునది.

ఈ త్రివర్ణచిత్రము C. N. వెంకట్రావుగారిచే నడుపబడు బోర్డు చిత్రపాఠశాలలోని విద్యార్థిచే రచియించబడినది. ఈ చిత్రముల కన్నిటికిని కర్త వెంకట్రావుగారు.)

26. విఠల-అచ్యుత దేవాలయములు

(౧౯౨-వ పుట) 'విఠల - అచ్యుతదేవాలయములు భిన్నము కాకుండుట కు'

(హంపసేటి వకీలు నాటేశ మొదలియార్‌గారు తీసిపంపిన చిత్రము.)

27. విజయనగరమునాటి సింహాసనము

(౯౬ పుట).

(ఈ ఛాయాచిత్రమును సేకరించి పంపినవారు ప్రొఫెసర్ సి. వి. కృష్ణయ్యంగారు, మైసూరు.)

28. క్రీడాజలాశయము

29. ఏనుగుల లాయములు

30. పంపాపతి గోపురము

31. విజయనగరమున సభాభవనము

(౧౨౨ వ పుట.) 'క్రీడాజలాశయము, ఏనుగుల లాయములు, అతిసుందరమగు పంపాపతి గోపురము.'

32. జైన దేవాలయములు

33. గగనమహల్ (త్రివర్ణచిత్రము)

(ఇయ్యది పెనుగొండ బోర్డు చిత్రకళాశాలలోని బెస్తకులపు విద్యార్థి అక్కులప్ప (రా. C. N. వెంకటరావుగారి శిష్యుడు) చే రచియింపబడినట్టిది.)

34. రామబుద్ధుడు

౨౫ చిత్రములయొక్క సమదృశ్యము.

శ్రీ

అళియ రామ భూపాలుడు

మొదటి యధ్యాయము

రాజ్యవైభవవ్యాప్తి

పరపు లోఁతును గల పరిఖతోఁ బొడవును
ఘనమును నగుకోట గలిగి తగిన
వాకిళ్లు బలుపుఁ గావలి నొప్ప రమ్య గృ
హ్రావాతములు గొమరారు వీథు
లందంబులగు మేటియంగళ్ల సెల్లవ
స్తువులును శోభిల్ల సుజనబహుళ
మై ధాన్యములును ఘృతాదిరసద్రవ్య
ములును నానాయంత్రములును బహుమి
థాయుధములు బిరుదు లగుయోధులును బండి
తులు విలాసినులును దూతముఖ్య
పరిజనములు నెఱయఁ బరమోత్సవంబులు
మెఱయఁ బురము చెలువు మిగులపలయు.

—శాంతిపర్వము, పద్యములు 3౮3.

ధనములకు ధాన్యములకు నుత్పత్తితలము
లయినవాని కించుకయును హాని గాక
యుండఁ దనకును బండార మొదవఁ దగును
పార్జనము సేయవలయు భూపాలకుండు.

—శాంతిపర్వము, పద్యము 3౯౨.

శ్రీకృష్ణదేవరాయల యనంతరము (౧౫౩౦) పట్టమునకు వచ్చినవారు క్రమముగ నచ్యుత వేంకట సదాశివు లైనను, నిజముగ రాజ్యభారమును వహించి సామ్రాజ్యపు వెనుకటి యశోవైభవముల దలుగనీయక యుద్ధరించినకీర్తి యీ కథానాయకు డగు నళియరాము నిది. రాయలకాలమునసే పులికట్టు (ప్రళయకావేరి) ప్రధానపట్టణముగ జేసికొని, పూర్వోత్తరపు దిక్కున వ్యాపించియుండిన తెలుగుదేశమున కధినాథుడై యేలు చుండిన దిట్ట యితడు. ఈయనకు 'రామరాజీయ' మను గ్రంథపు బిరుదుగద్యమున 'కల్యాణపురవరాధీశ్వరు' డనియు పేరొసగబడి యున్నది. అనంతపుర మండలమందలి కల్యాణదుర్గమే యీ కల్యాణపుర మని చరిత్రకళానిపుణు లగు డాక్టర్ కృష్ణస్వామి అయ్యంగారు ఆధారముల విమర్శించి కని వ్రాసియున్నారు. ఆయూర మిగిలియుండు ప్రాతనాటికోటకొత్తళములం దాదాయని చూపులకాంతి నేటికిని లీనమైయున్న దేమొ.

రాయల కాప్త సచివు డన్నను, సేనాని యన్నను నళియరాముడే. విజయనగర చక్రవర్తి పరంపరలో రాయలకు పిమ్మట నళియరామునే యక్బర్ కాలపుచరిత్రకారుడగు ఫెరిష్టా (Ferista) సహితము పేర్కొనియున్న వాడు. అచ్యుత వేంకట సదాశివులను లెక్కగొని యుండలేదు. 'ప్రపన్నామృత' కావ్యమందుకూడ కృష్ణరాయలకు పిమ్మట రామరాజే చక్రవర్తిగ గణింపబడి యుండుట. తనకు పిమ్మట రామరాయడే సామ్రాజ్యసింహాసనము నెక్కుటకు తగినవాడని కృష్ణరాయలకే తోచి యుండె గాబోలు. తన యవసానకాలమున నారాయడు రాముని జేరబిలిచి, ప్రభుత్వాధికారమును జేత నునిచి, తన యనంతర మచ్యుతునికి పట్టము గట్టుమని పుత్తెంచుటకు కారణ మదియే. ఆయాజ్ఞను తలమోచియే, రామరాజు విజయనగరమున తానెదుటనిల్చి ౧౫౩౦వ సంవత్సరమున మహావైభవసంభ్రమములతో అచ్యుతునికి పట్టాభిషేకమహోత్సవమును జరుపుట. అచ్యుతుడు సింహాసనస్థుడై యున్న కాలము పండ్రెండుసంవత్సరములు. ఈనడుమ పొడకట్టిన సామ్రాజ్యవిస్తీర్ణ విజృంభణములకు మూలము తఱుచుగ రామరాయ డనుట జ్ఞాపక ముంచుకొన దగినది. ఆతరుణమున రాజ్యవైభవమును కినులారజూచిన పాంథులు వివ

రించియున్నారు. వారిప్రాతల గమనించినట్టయిన యారా
యని కార్యభారపరిమాణ మింతటిదని యూహించుటకు
చాలియుండును. పడమట గుల్బర్గ, యుత్తరమున బంగాళ
ములోని సాందీపము, దక్షిణమున మళయాళసింహళద్వీప
ములు, తూర్పున సముద్రమే పొలిమేరగ గల్గు ద్వీపకల్ప
మంతయు నాకాలమున సామ్రాజ్యవిస్తీర్ణమై యుండినది.
ఇందలిప్రజ యసంఖ్యాకము. సైన్యమో ఐదు లక్షుల
వరకు లెక్కగొనబడుచుండెను. పోర్చుగీస్ దేశస్థులవంటి
విదేశపు శస్త్రోపజీవులు రాజువయందు భృతికై యధికార
మును వహించి సేవించెడివారు. గజరాజి నాల్గువేలు,
మెఱికెలవంటి తురగరాజములసంఖ్య నలుబదివేలునయి
యుండెను. రాజ్యమంతయు పెక్కుచిన్న రాష్ట్రములుగ
భాగింపబడి, వానిని వెవ్వేరు నాయకులు పరిపా
లించుచు రాజధానికి కప్పములు చెల్లించుచుండిరి. అక్క
డక్కడ మనకంటి కగపడుచుండు కర్నూలు, గుత్తి,
గండికోట, పెనుగొండ, పావుగడ, మద్దిగిరివంటికోట
లాసామంతనాయకులవై యుండవలెను.

ఆర్థికసంపత్తి

రాజ్యమునకు ద్రవ్యసంపత్తియు నపారము. సామంతవర్గ
మేటి రాజధానికి చెల్లించుకప్పము లటుండ, నదులనుండి

యు, గనులనుండియు బంగారము పుష్కలముగ పుట్టు చుండెను. గుంతకల్లు నొద్దనుండు వజ్రకూటమువంటి ప్రదేశములందలి గనులు వెలగలరాళ్ల నీనుచుండినవి. వాణిజ్యపు రాకపోక లూహించుటకు నలవికాదని యిటలీ దేశపు యాత్రికుడొక డాకాలమున చూచి వ్రాసియున్నాడు. అప్పటి ధనికులు కుబేరుల బోలియుండిరట. ఇటలీనుండి ఎగుమతి యగుచుండిన బట్టలు మున్నగాగల సరకంతయు రాజ్యమున కర్చగుచుండినది. పడమటిసము ద్రతీరముననుండు గోవానగరమునుండి, విజయనగరము వఱకును దినదినమును వచ్చిపోవు సరకులబండ్లబారు సంతనాళ్లయందువలె బాటలనిండుకు క్రిక్కిరియుచుండెను. సరకులు రాజధానిచేరిన జాలును, లాభము నిశ్చయము. వ్యాపారులు పదునేనుదినములు కాలినడకతో సరకులు మోసికొనివచ్చినను తమసరకులనమ్ముట యతి సులభమై రూపాయకు నాల్గణాలకుమీద లాభవృద్ధి మిగులుచుండెడిది. వ్యాపారులు మరల కొనిపోవు రులు వులు రత్నములు, ముత్యములు, వజ్రములే. మీద్ది. వారికికల్గు నాదాయము మఱీహెచ్చు. ఇక దేశమునుండి దిగుమతి యగుచుండిన గు సుంకమే యేఁటి లక్షన్నర నిష్కములవె

ద్రపు రేవులే అగువదియుండెనన్న, ఓడవర్తకప్రవాహ మెంత విస్తారముగ నుండవలెనో యూహించనగును. పోర్చుగీస్ దేశపు వ్యాపారులు విజయనగరమందు బస చేసికొని యుండెడివారు. ఆ నగరరాజమున వేసవియం దెండవేడిమి యధికమైయుండుటచే, రాత్రులు వీథుల యందును, తాళ్వారములయందును పరుండినను భయము లేక నిద్రించ గల్గియుండిరి. వారు గోవాద్వారమున విజ యనగరమం దమ్ముటకై కొనివచ్చుచుండిన సరకులు, గుఱ్ఱములు, చీనాగాజు, వెల్వెట్, డమాస్క్ అనుపట్టు వస్త్రవిశేషములు, కేసరియే మొదలుగాగలవి. టర్కీ దేశపువ్యాపారులు తమ సరకులనమ్మి వానికి నూరుబం గారునాణెములును, నాభరణములను గొనిపోయెడివారు. ఆకాలమున నన్నిటికంటె ముఖ్యమైనది గుఱ్ఱముల బేరము. ఈగుఱ్ఱములు పరిషియా దేశమునుండి దిగుమతి యగుట. గోవామీదనే వీనికి మార్గము. రాజ్యమునకు గలసిన గుఱ్ఱము లన్నియు పోర్చుగీస్ వా రెగుమతి చున్నందుచే, విజయనగరపుచక్రవర్తులు వారి యం గముకల్గి వర్తించుటకు గారణ మయ్యెను. ఆ గనే పశ్చిమసముద్రతీరమున నుండు గోవానుండి దపు రేవగు మైలాపురమునొద్ద నున్న వారి

పట్టణమగు స్యాన్‌థోం (San Thome) వరకు నిర్భయముగ రాకపోకల జేయ గల్గియుండిరి.

నగరవైభవము

ఇక రాజధానివైభవమునుగూర్చి సీసర్ ఫ్రెడరిక్ (Caesor Frederick) అను నిటలీదేశపు యాత్రికుడు తల్లికోట యుద్ధమయిన పిమ్మట చూచి యచ్చెరు వంది వ్రాసియున్నాడు. వీధులవెడల్పును, సౌధముల నిడివియు కనులపండువొనర్చునట్టివై యుండెనట. నగరముయొక్క చుట్టుకొలత యిరువదినాల్గుమైళ్లు. ఆ బాటసారియెన్నియో రాజభవనముల చూచెననియు, వైభవమున నేదియు విజయనగరపు రాజమందిరముతో సరిపోలవనియు వ్రాసియున్నాడు. ఆ నగరవాసులు ధరించుబట్టలు వెల్వెట్, డమాస్క్ అను పట్టువస్త్రపు రకములవి. వారివారి యంతస్థునకు తగిన కుళ్లాయిలు తలపై ధరింతురు. చెవులయందు పోగుల పెట్టుకొందురనియు కని వ్రాసియున్నాడు. సవారికి గుఱ్ఱముల గొని యింటియం దుంచుకొనుట యప్పటి పౌరుల భాగ్యవైభములకు గుఱుతుగ నెంచబడు చుండెడిది.

రెండవ యధ్యాయము

ఆరవీటి వంశావళి

ఆభరతాన్వయంబున ర
ణాధ్వరయూపభుజుల్ మహోగ్రరి
త్రీభుజు లుద్భవించిరి యు
ధిష్ఠిరముఖ్యులు విశ్రుతాఖ్యు లు
ర్వీభరణప్రవీణులు వి
వేకధురీణులు దానదీక్షితా
గ్రాభిహితు ల్సుధీయుతు లు
దారదయాహృదయు ల్సుభోదయుల్

రవికులం బలరింప శ్రీరాముఁ డయిన
శౌరి తనరెండుకన్నులు సరియె కాఁగఁ
దలఁచి సోమాన్వయము పవిత్రంబుసేయ,
నవని శ్రీరంగవిభు రాముఁడై జనించె.

పట్టాభిషేక విపర్యయంబునఁబ్రోలు,
వెడలి ప్రియానుజు ల్వెంటఁగొలువఁ
జిత్రకూటాభిఖ్యఁ జెలఁగుపెన్గొండ సాం
ద్రహరిద్విషేంద్రనా డవనిఁజేరి
ఖలజనస్థానవాసులఁ బల్వర వధించి
మహిమ సలకఖర స్మయ మడంచి

హరివీరభటుమహోద్ధతి నబ్ధి గంపింప
దురమునఁ గదిసి తద్దోర్బిహీ దునిమి
యనఘతరపార్థివేందిర నధిగమించి,
సాధుకర్ణాటవిభవ సంస్థాపనంబు
పూని శరణాగతులనెల్లఁ బ్రోచె రాముఁ
డతఁడు నిజచరితంబు రామాయణముగ.

—వసుచరిత్రము, ప్రథమాశ్వాసము, ౨౪, ౪౩, ౪౪.

ఆ ర వీ డు

అంతటి రాజ్యవైభవవిజృంభణములకు బట్టుకొమ్మ లయి వెలసిన అళియ రామరాయని పుట్టుపూర్వోత్తరముల నిక గొంత విచారింతము. ఈయన యారవీటి వంశమువాడు. ఆరవీడను నూరు ఈవంశమునకు జన్మభూమి. అనంత పురమండలమున తాటిపర్తితాలూకు యెల్లనూరు నొద్ద చిత్రావతియొడ్డున నుండు పాడుపడినపల్లియే యప్పటి యీయూరవీడు. కర్నూలు మండలమునసహిత మారవీడను నొక యూరున్నది. ఈ వంశమువా రక్కడను వ్యాపించి యుండిరనుట సంభావ్యము. కృష్ణరాయలకు బూర్వమె యీసంతతివారు శస్త్రోపజీవులై విజయనగరపు సామ్రాజ్యపుపెంపునందు చేదోడు వాదోడుగ పాల్గొని దానికి క్రమముగ తెలుగుమెఱుగు నిచ్చినవా రనగు. 'ఆంధ్రకర్ణాటసామ్రాజ్య' మనుబిరుదమున నుత్త

రార్ధమును గడించినది సాళ్వనరసింహమునకు పిమ్మట యీరవీటివారే. మరి చెప్పిన రామరాయడే యనవచ్చు నేమొ?

వంశవృక్షము

చరిత్రశోధన వెలిపుచ్చినంతవరకు నీవంశావళికి మూల పురుషుడు తాతపిన్నమ. అరిభీకరుడనుట యీయన బిరుదము. సోమదేవు డితని కొరసుడు. తండ్రికి మించిన వాడు కొడుకు. ఒకలేవాసరమున నేడుకోటల ముట్టడించి పరాక్రమించి నిల్చిన వీరుడని ఖ్యాతిగాంచినవాడు. ఇట్టి సోమదేవునికి జన్మించిన రాఘవేంద్రుడు పేరుకు తగినట్లు పరగెను. రాఘవేంద్రునికి పిన్నమ యుద్భవించి, యీరవీటిపురాధీశుడై యేలినవాడు. ఈ పిన్నమకొడుకే యీరవీటి బుక్కరాజు. ౧౪౨౫-౫౬ సంవత్సరమున విరూపాక్షదేవుని కిరీటమును సాళ్వనరసింహుని నెత్తి పైనిడి సింహాసనమెక్కించిన కార్యదక్షుడు. ౧౫౧౦ సంవత్సరమున కృష్ణరాయల పట్టాభిషేకసమయమందు పరిషత్తు నలంకరించిన వీరవరులలో, నీ బుక్కరా జగ్రగణ్యుడు. ఇట్టి బుక్కరాయనికి రామరాజును పుత్రుడుదయించి బొలాంబిక యనుకన్యను వివాహమై, నపాదుని (గోలకొండ సుల్తానుని) నిర్జించిన శూరుడని పేరొందెను.

వేంకటపతి యీతనికి తమ్ముడు. ఈతమ్మునిగొని జ్ఞాతివర్గమునకు చేరిన వేంకటాద్రి తిరుమలులను వారి సహాయముచేగుత్తి పెనుగొండదుర్గములు నాక్రమించి గోలకొండ సుల్తాను నోడించెను. అవనగిరి కర్ణాలు కోటల ముట్టడించి జయించినదియు నీరామరాయడే. ఈయనకుగొడుకులు ముప్పురు, తిమ్మ, కొండ, శ్రీరంగయనుట వారిపేర్లు. వీరియందు కడవాడగు శ్రీరంగరాజే మన యళియరామరాజు తండ్రి. అనేకశత్రువుల జయించినవాడనుకీర్తి యీయనకు గలదు. ఉదారి. భయములేనివాడు. వినయపరుడు. సాహసి. 'వసుచరిత్ర'మందు భట్టుమూర్తి యీ క్రిందిపద్యమున బొగడియుండు 'శ్రీరంగశౌరి' యీ రంగరాజే.

వెసవిభీషణరాజ్యవిముఖుఁడై సహ్యాభూ
వలయంబు చేకొని నిలువఁడేని

స్వప్నసాలాంతరస్థాయియై నిదురించు
తఱినిజాగరణంబుఁ దాల్పఁడేని

శ్రుతిదూర భోగసక్తత విట్టివీగి తాఁ
జరణ మగ్రజుఁడెసఁ జాపఁడేని

నలరారు సిరి దనయడుగునఁగూర్చి గ
ట్టిగ నీగి చేయి మాటి కొనఁడేని

రమణఁబ్రతి నేయవచ్చు శ్రీరంగశౌరి
భయదరిపు పురహూతి నిర్భయవిహారి
యార్యసత్కారకారి యీదార్యవిభవ
ధారియై మించు శ్రీరంగశౌరి కెపుడు.

—వసుచరిత్రము, ప్రథమాశ్వాసము, 3ర పద్యము.

కృష్ణరాయలకాలమున నీశ్రీరంగరాజు మంత్రియైయుండె ననుటకు కర్ణాలున శాసనమొకటి యాధారమైయున్నది. ఇందు శ్రీరంగరాజుపేరు 'మహామండలేశ్వర రామరాజ పెదశ్రీరంగదేవమహారా' జని చెక్కబడియుండుట కనగును. కృష్ణరాయల కాలమునకు ముందునుండి సామ్రాజ్యపు మంత్రులకు 'మహామండలేశ్వర'యనుట బిరుదు. ఈ శ్రీరంగరాజు సతీమణిపేరు తిరుమలాంబ. వీరిరువురికి కోన,తిమ్మ,రామ,వీరతిమ్మ,వేంకటయను కొడుకు లైదుగురుంటినట్లు "వసుచరిత్ర" "నరసభూపాలీయ" గ్రంథములు పేర్కొనుచున్నవి. ఈయయిదుగురియందు కోన, తిమ్మ, యను నిద్దరు వసుచరిత్రమున పరాక్రమవంతులుగ బొగడబడి యున్నారు. క్షాని యిందుకు చరిత్రాత్మకమైన యాధారములు మరియేవియు గానరావు. మూడవవాడే యీ కథానాయకుడగు రామరాజు. కోదండరాముడనియు నితనికి నామాంతరము. తమ్ము

లగు తిరుమలవేంకటపతు లిరువురు రాయలకు పిమ్మట దక్కని సుల్తానులదాడి నరికట్టి సామ్రాజ్యజీర్ణోద్ధారదీక్ష యందు మన యళియరామ రాజునకు గుడియెడమభుజ ముగై యభినవభీమార్జునులోయన దోడ్పడిన వీరాగ్రగణ్యులు.

ఉద్యోగము

పసితనమున రామరాజు, గోలకొండ సుల్తాకుటుబ్బాసైన్యమందు భృతికి యధికారమును వహించి యుండెను. ఒకానొకప్పుడు నాకుటుబ్బా విజయనగరపు బాలిమేరపై దాడివెడలి కొంతభాగము నాక్రమించి తన యనుచరులలో మహమ్మదీయున కొప్పజెప్పటకుమారుగ రామరాజు నధినాథునిగ జేసి తన రాజధానికి మరలిన వాడాయె. రామరా జిట్లు మూడు సంవత్సరములు పాలించునంతలో ప్రక్కనున్న బిజాపురపు సుల్తా అదిల్షాయొక్క సైన్యము కొల్లకై బయలుదేరి రామరాజు రక్షణయందున్న ప్రాంతముల జొరబడి గ్రామా రామసీమల గొల్లలాడినవి. ఈ దుండగమును రామరా జెదుర్కొన మొనసినపుడు శత్రుసైన్యము లాతని వెడల నడచెను. రామరాజు చేయునదిలేక, తన నాథుడగు గోల కొండసుల్తానునొద్ద సహాయము వేడబోవ, జరిగినప్రమాద

వృత్తాంతమును విని తనభృత్యుడు పిరికిపందయని, నిండు సభయందు పరిభవించి కొలువు చాలించినవాడాయె. ఆ సమయమునసే రామరాజు కృష్ణరాయల నాశ్రయించుట. అదిమొదలు రామరాయల ధీప్రజ్ఞాశౌర్యపరాక్రమముల వికాసమున కనకాశముగలుగ నాతనిమెప్పు వడసి యామహామహుని యనుగుకూతును బెండ్లియై 'అళియ' బిరుదమును గడించినవాడయ్యె తుళువభూపయం దల్లునికి 'అళియ' యనిపేరు. ఆవలకు రాయలమంత్రియై యున్న యాతనితండ్రి శ్రీరంగరాజు పిమ్మట తాను మంత్రిపదవిని చేకొని రాజ్యరథము నీడ్చినట్టు గురుతు లున్నవి.

కుటుంబము

రామరాజునకు భార్యలు నలుగురు. తిరుమలాంబ, అప్పలాంబ, కొండమ, లచ్చమ్మ యనుట వారిపేర్లు. తిరుమలాంబ కృష్ణరాయల కొమరిత. అప్పలాంబ జిల్లేళ్ల పెద్దనంది రాజు పుత్రి. కొండమ్మలచ్చమ్మలు పొచ్చిరాజుతిమ్మని కొమార్తెలు. శుద్ధాంతమున వీరిలో ముగ్గురికి, సత్యభామ, వైవచింతామణి, మానమోహిని, నిజస్వరూపిణి యను మారుపేర్లున్నట్టు మహారాష్ట్రచరిత్రకారుడగు ఛందోర్కర్ వ్రాతవలన నూహింపదగియున్నది. తిరుమలాంబయందు కృష్ణప్ప, పెద తిమ్మ యను వీరు లుదయిం

చిరి. ఈపెదతిమ్మడే యహమ్మద్‌నగరపు సుల్తా నిజాంషా నెదిరించి జయించిన శూరుడు. ఈవృత్తాంతము కడప మండలపు బొల్లవరమును గ్రామమున నుండుశాసనము ప్రకటించుచున్నది. అం దీరాజకుమారునిపేరు 'పాపతిమ్మ యదేవమహారాజు'యని చెక్కబడి యుండుట కనగగును. అప్పలాంబకు సంతాన మున్నట్లగుపడదు. కొండ, తిమ్మ యను నిద్దరు కొండమ్మయొక్క కొడుకులు. ఆనెగొంది రాజ్యమున కధిపతియయియున్న వా డీకొండడే. తిమ్మడు రాయచూరి కోటయందధికారమును వహించియుండెను. రామరాజు కిద్దరుకొమార్తె లున్నట్లును కానవచ్చు చున్నది. దేవరకొండను, ఇంద్రకొండను జయించిన జ్యోత మరాజు ఒక యల్లుడనియు నంద్యాల, కర్నూలు కోటల పాలించుచున్న బస్వంతరాజు మరియొక కూతురిపెనిమిటి యనియు ప్రతీతి.

ఆ ర వీ టి వం శా వ ళి


పిన్నమరాజు
సోమదేవ
రాఘవదేవ
పిన్నమరాయ లేక పిన్నశౌరి (ఆరవీటిపురాధీశుడు)
ఆరవీటిబుక్క=చౌలాంబిక
రామరాయ=లక్కాంబిక
వెంకటపతి
తిమ్మరాజు
చెన్న వెంకటపతి
శ్రీరంగ
వెంకటపతి

* ఈయన్ని కిరీటి మన కథానాయకుడు.

మూడవ యధ్యాయము

సామ్రాజ్యపు పూర్వకథ

వేనుంగుహజ్జులో నెల్ల సత్త్వంబుల
హజ్జులు నడఁగిన యట్ల పోలె
రాజితక్షత్త్రి ధర్మమునకు లోనయి
సర్వధర్మంబులు జను మఖములు
వేపంబులును శుభవృత్తంబులును దండ
నీతి మాసినఁ జెడు భూతలంబు
సంస్కారరహితమై చాల హీనతఁ బొందు
నట్లైన ప్రజకుఁ జే టావహిల్లు
రాజులరసిన నెమ్మది బ్రదుకుఁగాన
రాజు సర్వోత్తముడు ధర్మరాజి యందు
రాజధర్మంబ యెక్కుడు రాజనంగ
ధర్మదేవతయన వేఱె ధర్మతనయ.

—శాంతిపర్వము, ద్వితీయాశ్వాసము 363.

అళియరాముని విశాలదృష్టి, స్వార్థత్యాగమును, మొన యికలోతును, విరివియు, కార్యదీక్షల దృశ్యమును చదు వరుల మనఃఫలకముల చిత్రించవలె నన్న విజయనగర సామ్రాజ్యపుకథ సంక్షేపముగ, దాని వెనుక భిత్తికబడ గుర్తించినగాని సమగ్రత యలవడదు.

దక్షిణాపథము

భరతఖండమందు చిరకాలముగ దక్షిణాపథము హైం దవజాతీయపరార్థ సంప్రదాయములచే వివిధరీతుల పవి త్రతనందినట్టిది. రామసేవాపరాయణు డగు నాంజనేయుడు విహరించిన పట్టులుండుట యిచటనే. శంకరరామానుజ మాధ్వులవంటి బ్రహ్మజిజ్ఞాసువులకు జన్మభూమి. శైవ సిద్ధాంతసామరస్యమున కాటపట్టు. వైష్ణవప్రపత్తి యాం డాళ్ కన్యయై రూపమెత్తి వెలయించిన ద్వీపకల్పము. సం సారసాగరమును తరింపమొనయు మానవవర్గమునకు శ్రీశైలము మొదలు కన్యాకుమారివరకు తిరుపతి శ్రీరంగము కంచి మొదలుగాగల నూటయెనిమిది తిరుపతులను నఖండ దీపస్తంభములకు కుదురుదరి దోవజూపులకు అవై వ్, తిరు వళ్లువర్, తిక్కన, పోతన, వేమనవంటి రెక్కమానులకు నెలవు.

సామ్రాజ్యకైంకర్యము

ఇట్టి పావనప్రదేశమునకు రక్షణవలదా? ఈరక్షణ కైంకర్యమునకై విజయనగరసామ్రాజ్యమే ఈశ్వరసంకల్ప మున నెలకొనియుండెననుట చరిత్ర వెలయించుచున్నది. ఈకైంకర్యమే మహోదారమగు నాదర్శమై వీరబల్లాళుడు మొదలుకొని చక్రవర్తిపరంపరల యెదుటనిల్చి వారిసం

కల్పముల త్వరముగ నుద్దీపించి నిర్వహింప చేసెననుటయు వ్యక్తమగును.

పాండ్యుని స్వార్థపరత

ఇపుడు మన రాయలసీమయను ప్రాంతములకు దక్షిణభాగమంతయు రెండువేలేండ్లకుపూర్వము చోళ పాండ్యచేరదేశములన బరగుచుండినవి. పాండ్యరాజ్యమునకు మధుర రాజధాని. పదునాల్గవ శతాబ్దారంభమందు, అనగా1310 సంవత్సరమున దీనికి రాజైయున్న వాడు 'వీరపాండ్య'. సుందరపాండ్య వీని సవతితల్లికొడుకు. అన్నను పదభ్రష్టునిజేసి సింహాసనమును తానాక్రమించ వలెననుట వీనిమురాశ. వీనిని సాధింపసమకట్టి సహాయ సంపత్తికై యపుడు ఢిల్లీసుల్తానుగ నుండిన అలావుద్దీఖిల్జీకి కబురుపంపి సహాయమును వేడెను.

ముసల్మానుల రాక

అసుల్తాను డదిసమయమని గ్రహించి, తన వజీరగు మాలిక్ కాఫరును బలములతో మధురకు పంపినవాడాయె. వీరపాండ్యుడు ముసల్మానుల రాక రాపిడికై భయమంది పురమువదలి 'ప్రబలికియుండిన శుభములు బడయవచ్చు' ననునట్లు పఱచి వెన్ను చూపెను. అప్పటికిని మాలిక్ కాఫర్ విడువలేదు. వీరపాండ్యుని వెన్నంటిపట్టి

చెరగొని ఢిల్లీసుల్తానునొద్దకు పంపెను. మాలిక్ కాఫర్ కొన్ని దినములుండి మరలుటకుముందు తన యనుచరుల గొందరిని సైన్యములతో పట్టణమందు దిగవిడిచి చనియె. అది మొదలు మధురనగర మనేకసంవత్సరములు ముస ల్మానుల యనాయకత్వమునకు పాలయ్యెను. పాండ్యు లెట్లో కొంతకాలమునకు తమ రాజ్యమునుండి తురకబలముల వెడలగొట్టిరి. కాని యీవిశ్రాంతి యవధి చిరకాలముజరిగి నట్లు కానరాదు. మరల ౧3౭౭ సంవత్సరమున నప్పటి ఢిల్లీసుల్తాన్ మహమ్మద్ తుగ్లక్ (Mohamed Toghlak) కన్యాకుమారివరకు దక్షిణాపథ మంతయు నాక్రమించి యుండెనని ఫెరిష్టావ్రాసియున్నాడు. ఇందును పట్టిచూడ కొంతకాలమునకే పాండ్యరాజ్యము రాజధాని మధురతో కూడ మరల ఢిల్లీసుల్తాను సేనాని జలాలుద్దీన్ హసన్ షా యొక్క యాధిపత్యమునకు లోనయ్యెనని తెలియుచున్నది. వీడైనను తననాథుని యాజ్ఞలపైవర్తించుట మాని వానిపై తిరుగబడి స్వతంత్రించి వర్తింపజొచ్చెను. వానిచే నియ మింపబడిన యధికారులు జలాలుద్దీన్‌చే హతులైరి. తన పేరనే నాణెముల ముద్రించి తానే మధురకు సుల్తానుడై అయిదుసంవత్సరములు రాజ్యమేలెను. వీని మంత్రియు, వీనియల్లుడు గయాజుద్దీన్ క్రమముగ సుల్తానులై మధుర పట్టణము నధివసించినవారైరి.

ఉపద్రవములు

ఈనడుమ మహమ్మదీయులు మధురనగరమున కాపా దించిన యుపద్రవము లనేకములు. వీరి రాపిడికి వెఱచి ప్రజలొకరినొకరు చూచిమాటాడుటకే వెనుదీయుచుండిరి. పురవ్యవహారములన్నియు నున్నదున్నట్లు ముసల్మానుల సంప్రదాయమునకు లోనయ్యెను. జనులు వివిధములగు సంకటములకు పాలయిరి. పురదేవతను మళయాళము నకు కొనిపోయి దాచిరి. శ్రీరంగములోని రంగనాథునియు, శ్రీదేవి భూదేవులయు నుత్సవవిగ్రహములు మహమ్మదీయులచే బడియె. దేవాలయములందలి పూజలు సంపూర్ణముగ నిల్చిపోయెను. పదునాల్గు శిఖరములచే కనులకు పండువై యొప్పుచున్న దేవాలయప్రాకారముల మహమ్మదీయులు కూలద్రోచిరి. రథ్యల చెఱచిరి. ఎట్లోగర్భగుడియు రెండు సత్రములుమాత్ర మీయాపదకు తప్పి మిగిలెను. ఇదియంతయు జరుగుట 1310 సంవత్సరము మొదలు 1340 సంవత్సరముల నడుమ. రాజ్యములోని ప్రజలకు రానురాను తమలోతమకు స్పర్ధలు ప్రబలుచున్నందున, ఐకమత్యము సున్నయై యప్పటి మహమ్మదీయపాషండుల నెదిర్చి గెలువజాలరైరి.

వీరబల్లాళుడు

అయినను విధివశాత్తున నీవిషాదపరిస్థితుల దూరదృష్టి చేగని పావనదక్షిణాపథమున కాసన్నమయియుండు ప్రమాదము నరికట్టుటకు వీరాగ్రణి యొక డీమహా నాటక రంగమున పొడకట్టెను. ఈయన పేరు వీరబల్లాళసార్వభౌముడు (Veera Ballala III) హొయిసల చక్రవర్తులలోని వాడు. ఈమహోదారసంకల్పమును నెరవేర్చుట కసువులనే యర్పించిన త్యాగశీలుడు. తనజీవితమందు కార్యసిద్ధిగాంచలేకున్నను విజయనగరచక్రవర్తుల కీ కార్యదీక్ష నొప్పజెప్పి చన్నమహోపకారి.

వీరబల్లాళుని బలము లక్షయిరువది వేలపదాతులని లెక్కగొనబడినది. అంతకుముందు పలుమార్లు దక్షిణాపథము నాక్రమించ మొనసిన మహమ్మదీయులతో బోరి గెల్చిన వాడు. దక్షిణపుకొనయం దుండు రామేశ్వరమున తన విజయధాటిని గుర్తించుటకై విజయస్తంభమును నాటించిన వీరాగ్రణి. ఈసమరములలో తుదిదానిని ౧౩౮౦ సంవత్సరమున సమక్షముండి చూచినవాడు ఇబ్న్ బౌటుటా (Ibn Batuta). వీడు ముందువేరొక్కన్న మధుర సుల్తాన్ జలాలుద్దీన్ బావమరిది. ఇప్పటి శ్రీరంగక్షేత్రము నొద్ద 'కణ్ణనూరుకొప్ప'మను నూరొకటియున్నది. ఇది యప్పటి

మధురసుల్తానునకు రాణువస్థాసమై యారువేల బలము నకు నసతిగ నుండెడిది. వీరబల్లాళుడు తనసైన్యములతో నీ యూరిపై దాడివెడలి యక్కడి తురుష్కబలము నోడించి యాకోటను ముట్టడించెను. ఈ ప్రమాదమును సుల్తాను నకు దెల్పిరి. వాడు ఏడువేలగుఱ్ఱపురౌతుల గూర్చుకొని వీరబల్లాళుని నెదుర్కొన నడచెను. ఒక్కొక్క రౌతును తనపాగనువిప్పి గుఱ్ఱపుగొంతుకు చుట్టి (అది చావున కైనను సిద్ధమగుటకు సంకేతముగ) మొనసెను. అది మంచి మధ్యాహ్న సమయము. వీరబల్లాళుని సైన్యములు విశ్రమించుకాలము.

ఆవేళగుర్తెఱిగి యున్నదున్నట్లు మహమ్మదీయుల బల ము శత్రువులపైబడ, అవి కకావికలై చెదరె. మహమ్మ దీయులు పఱచినశత్రువుల ననేకులఁ జంపిరి. మిగిలిన వారిలో కొంద రడవులలో దూరి దాచికొనిరి. వీరబల్లా ళుడు శత్రువులచే జిక్కెను. మహమ్మదీయులు వానిని తెగటార్చి వాని సర్వస్వము నాక్రమించిరి. వానిశవ మును కోటగోడ కానించి యున్నది తాను చూచినట్లు ఇబ్న బౌటుటా (Ibn Batuta) ప్రాసియున్నవాడు. మహమ్మదీయుల యెడతెగని పోరాటముతో హొయిసల వంశమే యిట్లు నిస్సంతుగ నంతరించెను.

కల్యాణపురము (దూరం, వెనుక కోటలుండేవి)

అనంతపురమందలి కల్యాణదుర్గమే ఈ కల్యాణపురము (పుట 1)



పురద్వారము, కల్యాణదుర్గము
"ఆయూర మిగిలియుండు పాతనాటి కోటకొ త్తళములం చారాయని చూపులకాంతి
నేటికిని లీనమై యున్నదేమో." (౨ పుట.)

విద్యారణ్యయోగి

ఈహొయిసల సార్వభౌముని పరంపరయొక్క సామంతవర్గమునకు చేరియుండి మిగిలినరాజన్యులైదుగురు పట్టువిడువక యుత్తరాభిముఖులై యచట ప్రబలియున్న భూమినీసుల్తానులనైనను దక్షిణమునకు దిగిరానీయక నరికట్ట సంకల్పించి వెడలిరి. వీరైదుగురు కాకతీయ ప్రతాపరుద్రునిమంత్రులనియు మరియొకప్రతీతి యున్నది. ఆతురుష్కులు దిగివచ్చుచో మధురసుల్తానుని కలసికొన్నప్పుడు దక్షిణాపథమున కాసన్నమగు నుపద్రవము నూహించియే యూరాజన్యపంచక మీపనున్నగడ కుపక్రమించుట. వారి భాగ్యవశమున విద్యారణ్యయోగి తుంగభద్రాతీరమున - పాండవులకు వనవాసమున వ్యాసుడు పొడగట్టినరీతి. వారికంట బడెను. ఆపరిసరములందే కుందేళ్లుకొన్ని వేటకుక్కల తఱుముచుండినట్లును, ఆ విపరీతమును గని యీక్షేత్రమం దేదో క్షాత్రమహిమయుండవలెననియు విద్యారణ్యుడు గ్రహించినట్లు గాథయొకటి యనూచానముగ వినబడుచున్నది. ఆనెగొంది పరిసరములే యీక్షేత్రము.

సామ్రాజ్యస్థాపన

విద్యారణ్యయోగి యీయయిదుగురు రాజన్యులలో నొకడైన బుక్కరాజున కానెగొందియందు పట్టముగట్టి, యుం

తరించిన హొయిసల నంశము నుద్ధరించిన ట్లొకగాథ యున్నది. ఇది జరుగుట 1340సంవత్సరమున.ఇదియె విజయ నగరసామ్రాజ్యసంస్థాపనమున కంకురార్పణ మందురు.

కుమారకంపన

ఈ బుక్కరాజునకు కుమారకంపనయను పుత్రుడుండెడివాడు. వీరబల్లాళునిపేరు సాధించుటకై —మధుర లోని మహమ్మదీయుల వెడలగొట్టుటకయి తండ్రిచే నాజ్ఞాపితుడైన వీరుడు. వీడు పాండ్యరాజ్యమునే కాక దాని దిగువ యిప్పటి రామనాథపురపు జమీందారీ ప్రాంతముల సహితము స్వాధీనపఱచుకొనెను. ఈసంగతి కంచి, తిరువణ్ణామలైలోని శిలాశాసనములు ప్రకటించుచున్నవి. పాండ్యక్రానికల్ (Pandya Chronicle) అను గ్రంథమందును దీని కాధారము కలదు. ఈకుమారకంపన భార్యలలో గంగాదేవి యను విదుషీమణి యొకతె. తన భర్త యొక్కచరిత్రమును సంస్కృతభాషయందు కావ్యముగ రచియించిన ప్రౌఢ. ఈగ్రంథము కొన్ని సంవత్సరములకు ముందు అనంతశయనమున దొరికినది. 'మధుర విజయ' మనియు 'కంపరాయ చరిత' మనియు దీనికి పేరు. మొదట దీనిని చదువువారికి యిది వాల్మీకి రామాయణశైలియా యని తోచును. దానిరచన యంత సౌష్ఠవ

ముగను, సులభముగను నుండుట యాశ్చర్యము. ఈనెరుదు మధురసుల్తానును సంహరించినట్లు లిందు కనగను.మహా మ్మదీయశత్రువుల నిర్జించి పురప్రవేశముచేసి వా దర్బారున మూయబడిన దేవాలయముల గర్భగుళ్లను తెఱచి చూచెనట. ఏండ్లకుముందు వెలిగించి యుండిన యఖండము మండుచుండుటను, విగ్రహముల మెడలయం దలి పుష్పహారములు వాడుపోక యపుడే వేసినట్లులుండు టను, నాభరణము లన్నియు నుత్సవకాలములలో వలెనే దేవి నలంకరించియుండుటను కుమారకంపన కనినట్లు లప్పటి వ్రాతలు చెప్పుచున్నవి. మరల శివ, విష్ణు దేవా లయముల దెఱచిచూడ నాగర్భస్థానము లందును నుత్సవ కాలములందువలెనే విగ్రహము లలంకరింపబడియుండుట నారాయడు కనుగొనెనట. కండ్లకొత్తికొని, యర్చనల జేయించి వెలగల భూషణములను, గ్రామములను దేవా దాయములుగను, దానములుగను సమర్పించుటయెకాక, యదిమొదలుజరుగవలసిన పడితరదీపారాధనాద్యుత్సవము లకు కట్టుదిట్టముల నమరింప నదిమొద లాదేవాలయము లందు యథావిధి పూజలు జరుగ మొదలిడె నందురు.

గోపనరాయడు

కుమారకంపనుని విజయధాటివలన సిద్ధించిన దింతియ కాదు.ఆతరుణమున నిప్పటి దక్షిణఆర్కాడుజిల్లాలోని జింజి

కోట్రప్రాంతములు విజయనగరమునకు సామంతరాజ్యమై వెలసియుండినవి. దీని కధినాథుడు గోపనరాయ డను వాడు; కుమారకంపనున కాప్తసచివుడు. తన నేత, కుమార కంపన మధుర సుల్తానుపై దాడివెడలు సన్నాహమును ముందుగనెఱిగినవాడై తిరుపతి జేరి యచట దాచియుంచిన శ్రీరంగనాథుని విగ్రహమును, శ్రీదేవి భూదేవి ప్రతిమ లను తనవెంట గొని జింజికేతెంచి, సింగవరపుగ్రామమున నుండుగుహాయందు దాచియుంచెను. ఈ విగ్రహములే మొ దట మధురసుల్తాన్ సైన్యముచే చిక్కియుండినవి. వానిని తురకల చెరనుండి వదలించి సాధించి తెచ్చినది యీగోపన రాయడే. ఈయంశము తిరువాసియను గ్రామముననుండు రంగనాథదేవాలయపుగోడలో శిలాశాసనముగ చెక్కబడి యున్నది. అక్కడినుండి యీవిగ్రహములు మలయాళము, మైసూరులకు గొనిపోబడి అచటదాచబడి; పిమ్మట గొం తకాలమునకు తిరుపతికిదెచ్చి దాచబడినవె యిపుడు గోపనరాయడు శింగవరపు గుహాయందు నెలకొల్పుట. తన రాయడు(కుమారకంపన) మధురప్రాంతముల మహా మ్మదీయుల జయించుటకై విజయధాటివెడలిన సంగతి నిని, శ్రీరంగపరినరములందు నెలకొనియున్న మహమ్మ దీయ శత్రుసైన్యముల బలాబలముల నరసి, సరియయిన

తరుణమున దగినంత సైన్యములతోపాటు విగ్రహముల దెచ్చి, శత్రులజయించి యచటదేవాలయమందు వానిని విధ్యుక్తసంప్రోక్షణలతో పునఃప్రతిష్ఠ గావించెను. ఈ విజయధాటియందు కుమారకంపనునికి తోడైన మరియొక వీరుడు సాళువమంగు. ఇంతటితో మధురరాజ్యమున సుల్తానుల యధికార మంతరించెను.

ఇవి యంతయు జరుగుట సుమారు ౧౩౭౭ వ సంవత్సరమున. అటుపిమ్మట పాండ్యరాజభాగమునకు కుమారకంపనుడే రాజై విజయనగర సామ్రాజ్యమునకు లోబడి పాలించుచుండెను. వానిపిమ్మట పట్టమునకువచ్చిన వాడు ఔరసుడగు బుక్కనయొడయరు. వీడు ౧౩౯౯ వరకు రాజ్యాధికారము వహించియుండెను. బుక్కన యొడయరుకు తర్వాత పట్టమునకు వచ్చినవాడు ప్రకాశుడనువాడు ౧౪౦౪ సంవత్సరమువఱకు రాజ్యమేలెను. ఈకాలమంతయు పాండ్యరాజ్యప్రాంతములకు రాజాధిరాజులై ప్రభుత్వమును సల్పినవారు విజయనగర సార్వభౌములేయని రెండవహరిహరుని (Harihara II) కాలపు(౧౩౯) శాసనమొకటి వెలయించుచున్నది.

కేంద్రప్రభుత్వరచన

విజయనగరసామ్రాజ్య నిర్వహణమందు స్వార్థపరత కానరాదు. ఇందుకు దృష్టాంతముగ కుమారకంపనుని

యూదార్యకార్యము లెక్క-గొనదగినది. సుల్తానుల మధుర నుండి వెడలనడచినపిమ్మట ఆప్రాంతముల తా నాక్ర మించుకొనక పాండ్యరాజ్యమునకు వెనుకటి వారసుల వెతకి వారిని సింహాసనస్థుల జేయుటయే యిది. అప్పుడు పట్టమునకు వచ్చినవాడు సోమశేఖరపాండ్యుడు. అది మొదలు వానివశీయులు విజయనగరమునకు సామంతు లై యనువర్తించుచు వచ్చిరి. కాని కుమారకంపనుని తొత్రప్రతిభ కాలక్రమమున క్షీణింప, పాండ్యులు మరల తిరుగబడి సామ్రాజ్యాధికారుల వెడలగొట్టి స్వతంత్రించి వర్ధింపసమకట్టి 1564 సంవత్సరమున కాంచీపురము వరకు వ్యాపించిన మునుపటి సామ్రాజ్యభాగము నాక్ర మించినవా రయిరి. విజయనగరపుచక్రవర్తులిట్టి దుడుకుల నరికట్టి, సామ్రాజ్యాధికారమును కేంద్రీకరించుటకై తమ బలముల నంపి యాప్రాంతముల మరల రాజధానికి లోబడ జేసికొనుచుండిరి.

ఈతిరుణమునకే రెండవ హరిహరరాయడు సార్వ భౌముడగుట. విరూపాక్షు డితనికొడుకు. ఈవీరుడు తుం డీర-చోళ పాండ్యరాజ్యములజయించి తండ్రికొసగి సామ్రా జ్యమునకు చేర్చినవాడు. సింహళద్వీపమునకు సహితము విజయధాటివెడలి యచట విజయస్తంభము నాటించినట్లు ప్రకటించుకొని యున్నాడు.

వైభవోన్నతి

పిమ్మట సింహాసన మెక్కిన సార్వభౌముడు రెండవ దేవరాయుడు. (Devaraya II) ఈ చక్రవర్తికాలమున సామ్రాజ్యము నావహించి యుండిన వైభవోన్నతు లన మానము లయియుండెనని అబ్దుర్‌రజాక్ అను పరిమియా దేశపు యాత్రికుడు వ్రాసియుంచిన వ్రాతలవలన కన నగును. వీడుసుమారు ౧౪౩౪ వ సంవత్సరమున విజయ నగరమునకు వచ్చి కొన్ని నెలలు నిల్చి రాజ్యస్థితిగతుల సమక్షము చుట్టిచూచినవాడు. నేల యెల్లెడల సారవంత మును, ఫలవంతమునయివానికికన్న కొట్టను. మంచిసముద్రపు రేవులు మూడువందలు ఉండినవి. ఏనుగులను చూచినపు డు ఇవి కొండలా, దయ్యములా యను భ్రాంతి కలిగించిన వట. అవి యంతగొప్పవై వానికి కన్న కొట్టనన్నమాట. సైన్య బలము పదునొకండులక్షలు. భరతఖండమందే యింతటి ప్రతాపవంతుడగు భూపుడు లేడని యీబాటసారికి తోచి నది.లోకమందు విజయనగరమంతటిరాజధాని మరియొకటి కని విని యెఱుగనని వ్రాసియున్నాడు. ఒక్కొక వీథికిని మహా ద్వారమును, ఆమహాద్వారముపై సౌధము శిఖర ముతో నలంకృతమై యొప్పుచుండెడిది. సార్వభౌముని నగరు విస్తారమై ఉన్నతోన్నతమగు చంద్రప్రస్తర

గోపురముతో నీబాటసారికి కనుల పండువొనర్చినది. వీథుల పొడవటుండ వెడల్పు మిక్కిలియై ఇరువైపుల పూల యంగళ్లు నాపాంథునికంటికి సొంపునాపాదించెను. సువాసన గల పుష్పములు వాడుపోక కోరినన్ని యమ్ముడు పోవు చుండెనయు, యానగరపు జనులు పువ్వులు లేనిచో బ్రదుకలేరేమో యనునట్లు తనకు తోచెననియు ఆతడు వ్రాసియున్నాడు. నానావిధములగు శిల్పవస్తువుల, కార్మికులు వెవ్వేరు వీథులందు నెలకొని, పనిచేయుచుండిరట. కళాదులు వజ్రవైడూర్యములవంటి వెలగల రత్నములను బహిరంగముగ నమ్ముచుండినదియు తాను చూచిన వాడు.

దేశమెల్లెడల ప్రజ యసంఖ్యాకమై వరలుచుండెను. దేహకష్టముచే బ్రతుకువాడు సహితము బంగారు చెవిపోగులు, హారములు, కంకణములు, ఉంగరములు ధరించుచున్న ట్టాపాంథుడు వ్రాసియున్నాడు.

మహానవమి యుత్సవవైభవమును గూర్చి యాతడు వ్రాసినసంగతి ఇంకను చిత్రమై యొప్పును. విశాలమైన బహిరంగప్రదేశమునందు అక్కడక్కడ మనోజ్ఞములగు మంటపముల నంతస్థులంతస్థులుగ తీర్చియుండిరి. పొడుగునను వాని గోడలయందు వన్నెలతో చిత్రించి

యుండిన ఏనుగులు, గుఱ్ఱములు యితర మృగములే కాక దోమ చీమలంతటి చిన్న పురుగులను సహితము సూక్ష్మాం గములతో ప్రదర్శించిన కౌశల మాయభ్యాగతుని కచ్చెరువు గొల్పినటులు వ్రాసి యున్నాడు. ఇంతేకాదు. ఈ మంటపము లొక్కొక్కటియు నిలువున తిన్నగ లోపలి నిలువుటిరుసుపై తిరుగుచు నలుప్రక్కల చిత్రముల చూపరులకు ప్రదర్శించునటులు రచియింపబడిన విన్నాణము వానికి మెప్పుతోగూడి నయచ్చెరువు గల్గించెనట.

ఈ దేవరాయని కాలమున (Devaraya II) సయిత ము పాండ్యరాజ్యమంతయు మొదటివలెనె విజయనగర చక్రవర్తులకు లోనయియుండి వారిపక్షమున లక్కన మాదన లనువారిచే, మధురయేరాజధానిగ పాలింప బడుచుండెను. మధురలోని పాండ్యరాజులు కొన్ని వేళల విజయనగరమునకు లోబడి వర్తించుటయు, నందుదొరకిన పుడు స్వతంత్రించి నడువజూచుటయు సంభవించుచుండె డిది. పిమ్మట నూరుసంవత్సరములకు మానభూషణుడను రాజు విజయనగరమునకు సామంతుడై పాలించుచున్న వాడున్నదున్నట్టు విజయనగరమునకు ధిక్కరించి వర్తింప జొచ్చెను. అపుడు విజయనగరమందు చక్రవర్తి విరూ పాక్షుడు. వీనికి నరసనాయకుడను వీరుడు సేనాని. ఇత

నికి నరసింహనాయకుడనియు పేరు. మరల పాండ్యరాజ్య ముపై దండెత్తి మానభూషుని జయించి వానిని విజయ నగరమునకు లొంగి వర్తింపజేసిన దిట్ట. ఆపిమ్మట సామ్రా జ్యసింహాసనము నధిష్ఠించినవాడు సాళువ నరసింహుడు. వీనిని సింహాసనమెక్కించి పట్టముకట్టినవాడు మన కథా నాయకుడగు రామరాయల పితామహుడు బుక్కభూపతి యని యింతకుముందే సూచింపబడినది. ఇతనితోనే సాళువవంశ మారంభమగుట. ఈసార్వభౌముని కాల మున సహితము పాండ్యరాజ్యమునేకాక చోళరాజ్య భాగమును సహితము జయించి సామ్రాజ్యమున కిచ్చిన యోధ యీనరసింహనాయకుడె. ఇతడు తుళువ వంశము నకు చేరినవాడు. తనవిజయధాటియం దనేక రాజన్యుల జయించి సామ్రాజ్యవిజయధ్వజమును రామేశ్వరమువరకు గొనిపోయి నాటించిన కార్యశూరుడు. అచటనుండి తిరిగి మైసూరునొద్దనుండు శ్రీరంగపట్టణపువైపున ప్రయాణము కాగ, కావేరినది వెల్లువలతో నడ్డమైదాటుట కలవికాక పోయెను. అపుడేతనసైన్యముచేత వంతెనను కట్టించి దాటి వచ్చిన కార్యదక్షుడీ నరసనాయకుడు. శ్రీరంగపట్టణము చేరి యక్కడి యధిపతిని జయించినవాడు సామ్రాజ్యము నకు సామంతుడై పాలించ నొప్పుకొన్నందున జయించిన

రాజ్యమును వానికే యొప్పజెప్పి రాజధానికి మరలిన యుదారవర్తనుడు. సాళువ నరసింహుని పెమ్మట వాని కుమారసుడు ఇమ్మడి నరసింహునికి పట్టముకట్టించినదియు ఈనరసనాయకుడే. వీనికొడుకు నరసింహుడు ఇమ్మడిని చంపి తాను సింహాసనము నెక్కెను. అపుడే తుళువ వంశ మారంభమగుట. వీనిపిమ్మటనే కృష్ణరాయలు సార్వభౌముడయి విజయనగరసింహాసనము నధివసించెను.

శ్రీకృష్ణదేవరాయలు

పైచరిత్రాంశముల నొట్టుగవిచారించి చూచినయెడల, రమారమి రెండునూర్ల సంవత్సరముల కాలము విజయ నగరచక్రవర్తులు దక్షిణప్రాంతముల తమసార్వభౌమ తను వ్యాపింపజేసి యేలికబలము నొకతట్టు కూర్చుటకు చేసిన యత్నములును, ఆయత్నములు కార్యసిద్ధియందు నిలుకడ లేకపోవుటయు, దృష్టిపథమునకు వచ్చును. కృష్ణ రాయలు ౧౫౧౦ వ సంవత్సరమున సింహాసనమెక్కిన తర్వాతనే యీయుద్యమమునకు కుదిరిక కల్గి తుంగభద్ర మొదలు కన్యాకుమారీ సింహళద్వీపముల వరకు సామ్రా జ్యాధిపత్యము కేంద్రీకరింపబడుట. ఉత్తరమున కటకాధీ శుడగు గజపతిని, ఉదయగిరి, కొండవీడు కొండపల్లె, రాజ

మహేంద్రవరములనుండి తరిమి సింహాచలమునకు మరలి యిచటవిజయధ్వజమును స్థాపించెను. ఆటుపిమ్మటనే కృష్ణ రాయలవిజయధాటి దక్షిణాభిముఖముకాజొచ్చినది.ఆతరు ణమున జింజిరాష్ట్రప్రాంతము మరల పలువిధములు చెదరి వెవ్వేరు నాయకులపాలయి యుండెను. వీ రొక్కొక్క రును సామ్రాట్టును లెక్కగొనక వర్తింపజొచ్చిరి. ఈవిష మస్థితిని సవరించుటకై రాయలు లక్షసైన్యముల ప్రోగు చేసి తగినసేనానాయకులతో దక్షిణ దిగ్విజయయాత్రకు పంపినవాడాయె. వయ్యప్ప, తుబుకి కృష్ణప్ప, రాఘవ, వెంకట యనువా రీవీరవరులు. వీనికి ప్రధాని వయ్యప్ప. ఇది బయ్యపనామాంతరము. వీరందరు తమదళములతో రాయచేలూరుచేరి దండు విడిసిరి. చుట్టునున్న నాయకు లొక్కొక్కరుగ వయ్యప్ప యొద్దకు విధేయులై వచ్చి నతులొనర్చి సామ్రాట్టునకు వాడునిర్ణయించిన కప్పముల చెల్లించిరి. అపుడు కాళహస్తి నాయకుడుగ నున్న బొమ్మి రెడ్డి యావిధేయవర్గమునకు జేరినవాడె. అనంతర మీ జిగీషువులు చేలూరినుండి జింజికోటజేరి యచట తమ శిబి రముల నెలకొల్పినతోడనే చోళరాజ్యపు రాజన్యులు యథావిధి విధేయులై తమతమ కానుకల వయ్యప్ప కర్పించిరి. పాండ్య చేరి రాజ్యాధిపతులును నిదేతీరున నను

వర్తులై వచ్చినందున వారివిజయధాటి ఫలవంతమై చూస్తు దిక్కాంతయు రాయల యధీనమయ్యెను. అప్పుడు పోగ యిన కానుకలు మొత్తము మూడుకోట్లు. ఇక పడమటి ప్రాంతములు పాలించుచుండిన గెరసొప్ప, బరకూరు, కల్లికోట, భట్కల్ రాజు లంతకుముందే సామంతవర్గ మునకు చేరినవారై యధావిధి రాజధానియందు మన్నింపబడుచుండెడివారు. ఈతీరున దక్షిణప్రాంతములం తయు తుంగభద్రమొదలు సింహళముపరకు సామ్రాజ్య మునకు లోనయి విజయనగరప్రభుత్వము కేంద్రీకరింప బడుట కారంభమయినదియు నపుడే. అది మొదలు పాండ్య చేర చోళ రాజ్యములం దంతఃకలహములు తఱుచుగ నస్తమించెనన వచ్చును. పుణ్యతీర్థములు, దేవాలయ ములు మెలమెల్లన ముసల్మానుల దాడినుండి పరిరక్షింప బడుచు వచ్చెను. అంతియకాక క్రొత్తక్రొత్త నిమిత్త ముల కల్పించుకొని పుణ్యక్షేత్రముల, దేవాదాయముల హెచ్చించుటకు రాయల యౌదార్యమే మేల్బంతిగ గొని సామంతులు సహితము తమతమ రాష్ట్రభాగమందు గల పుణ్యతీర్థముల నర్థవంతములుగ జేయసాగిరి. ఇదియటుండ ను త్తరమున బ్రబలుచున్న బహమనీసుల్తానులను దక్షిణాప థమునకు దిగిరానీయక పవిత్రదేశమును రక్షించివీరబల్లాళ

సార్వభౌముడు దిగవిడచి దివికేగిన కార్యధీశును సిద్ధిగా వింప మొదలిడినవాడు కృష్ణరాయడే. ఈయుద్యమమున రాయలుచేసిన సన్నాహకథ యీయనచరిత్రమందు వచ్చు నధ్యాయమునకు విషయము.

కృష్ణరాయల నిర్యాణము

ఈపరిస్థితు లిటులుండునపుడే ౧౫౩౦వ సంవత్సరమున కృష్ణరాయ లంతరించుట. అదివరకు చోళరాజ్యమునకు సామంతనాయకుడై యుండిన సెల్లప్ప యీసమయమున విజయనగరమునకు తిరుగబడి వర్ధింపమొనసినందున రాజధానినుండి బలములు వెడలి వాని నెదుర్కొని లొంగ జేయవలసివచ్చెను. అప్పుడు వాడు కేరళదేశపు (అనంత శయనము) రాజు మరుగుజొర, నారాజు సెల్లప్ప నూతగ గొని యప్పటికి సామ్రాజ్యమునకు లోనై యుండిన తిరు నెల్వేలి ప్రాంతములపైబడి యాక్రమించెను. రాయ లస్తమించుటచే నుత్తరమునన్న బహమనీ సుల్తానులు తమకు విషత్తు తప్పెనని యెదకునీరుతట్టుకొని మరల విజయనగరముపై దాడివెడల లోలోన నువ్విళ్లూరజొచ్చిరి. రాజ్యమం దక్కడక్కడ యనాయకత్వ మేర్పడెను.

నాల్గవ యధ్యాయము

విశాలోద్యమము

"ప్రారబ్ధార్థము లుజ్జగింపరు సుమీ
ప్రజ్ఞానిధుల్ గావునన్."

—(ధైర్యపద్ధతి, భర్తృహరి.)

కృష్ణరాయ లవసానకాలమం దళియరామరాజును చేర బిలిచి ప్రభుత్వాధికారమును చేత నునిచి అచ్యుతు నికి పట్టము కట్టుమని చెప్పిన ట్టిదివరకె సూచింపబడినది. ఆతరుణమున నగరున కోశాధిపతిగ నున్నవాడు సలకము తిమ్మరాజు. వీనికి చిరుపిచ్చి. ఉచ్చుతిమ్మ యనుట వీనికి మరియొకపేరు. రామరాయ లదివరకే మంత్రియై రాజ్య తంత్రమున యనుభవము గడించినవాడు.

రామరాయని కార్యభారము

ఇక రాజ్యభారమంతయు నాతనిపై బడుట యేమియాశ్చ ర్యము? రాయల యభీష్టముచొప్పున నచ్యుతునికి పట్టము కట్టెను. అదిమొదలు సామ్రాజ్యచరిత్రమంతయు తఱు చుగ రామరాజు జీవితకథయే. అచ్యుతుడు సింహాసన

మొక్క– జీవించిన పండ్రెండు సంవత్సరముల కాలము రామ రాజు రాజ్యమున కాపాదించిన దశనుగూర్చి వెనుకటి యధ్యాయమున వివరింపబడినది. ఈవిళంబమునందును, నటుపిమ్మట తాళికోటయుద్ధమున తెగి వీరస్వర్గమునందు వఱకు నీరాజన్యుడు గుఱియందుంచి మొనసిన కార్య భాగములు మూడు. ఇందు దక్క–నీమహమ్మదీయులను తుంగభద్ర దిగి దిగువకు రానీయకుండుట మొదటిది. దక్షిణమందు చోళ పాండ్య చేర కర్ణాటరాష్ట్రములలోని సామంతనాయకులయందు స్వయూధకలహములనివారించి వారినందరినిసామ్రాజ్యమునకు వలయించి విజయనగరమం దలి కేంద్రప్రభుత్వమునకు శక్తి నాపాదించుట రెండవది. జాతీయపరార్థ సంప్రదాయముల కాసన్నమయిన చ్యుతిని సవరించి పునఃప్రతిష్ఠ కావించుట మూడవది. ఈ కార్యపరిమాణ మింతయని తెలియవలెనన్న మధుర సుల్తా్ జలాలుద్దీ్ వీరబల్లాళులయొక్క వెనుకటి చరిత్రమును మనసునకు తెచ్చుకొన్న చాలును. ఇక సామంతవర్గములలో సామరస్యము నెలకొల్పబడకున్న వీరపాండ్యునివంటివా డెపుడైనను దేశభక్తిని, దైవభక్తిని తుంగలోద్రొక్కి స్వార్థమునే కులదైవముగ భావించి, దూరముననున్న విముఖుల జేరబిలిచి లోపలికి విడిచి,



విజయనగర సామ్రాజ్య శంకుస్థాపనము

తుదకు తాను చెడి దేశమునే యనర్థమునకు పాల్పఱచుట పొసగును. ఇట్టి ప్రమాదముల నాపుటకొరకే సామ్రాజ్యమును కంటిని రెప్పకాచినట్లు కాచి రాజ్యాంగపు నడుమునకు బిగువును సమకూర్చి భద్రముగ నిఱబెట్ట బూనిన వాడే దేశసేవాధురంధరుడు. వీరబళ్లాళ విద్యారణ్యుల మనోరథము నీడేర్చుటకై రణరంగమం దసువుల ద్యజించిన గుణోత్తరుడు; మానధనుడు; వీరాగ్రణి.

హిందూమహమ్మదీయ సామరస్యము

ఈ రాజన్య (అళియరామరాజు) నిట్టి వీరదీక్షకు సమకట్ట పురికొల్పినది మహమ్మదీయ మతద్వేషముగ నగపడదు. సామ్రాజ్యోద్యమమందే ఇట్టి విరసపుగరిమ కెడమే లేదనవచ్చును. హిందూమహమ్మదీయసామరస్యపు గురుతులు పదునేనవశతాబ్దమున దేవరాయ సార్వభౌముని కాలముననే ప్రాచుర్యమం దుండెననుటకు, స్థిరసంకేత మొకటి అనంతపురమండలపు కదిరిపట్టణ పరిసరములందు సమాధిరూపమై యుండుట నేటికిని చూడ నగును. ఈసమాధి యొకభాగము హిందూవైఖరిని, మరి యొకభాగము మహమ్మదీయ సంప్రదాయమునను నమరి యుండుట యతిచిత్రము. దీనినిగూర్చిన యైతిహ్యమిది:

చంద్రవదనయను కన్య యొకానొక రంగానాయని కామరిత. ఈనాయడు దేవరాయ సార్వభౌముని కాలమున యిప్పటికి కదిరికిక్రక్క-నుండు పాతరేపల్లెపట్టణమున నెలకొని యూపరిసరముల పాలించుచుచున్న వీరుడని ఆయూరి దేవాలయములోని శాసనము వెలయించుచున్నది. నేటికిని ఆయూరుచెరువునకు రంగానాయనిచెరువని పేరు. చంద్రవదన పేరునకు తగినట్లు దినదిన ప్రవర్ధమానమై యూపై చక్క-దనపుకీర్తి దిక్కు-లకు వ్యాపించియుండెను. ఈయమ ప్రతిశుక్రవారము కదిరి నృసింహదేవాలయములోని అమ్మవారిపూజకై తగిన పరివారముతో వచ్చుచుండెడిది. ఆకాలమున 'మోహియార్' అను తురకవణిజు డొకడు-పారసీకమువాడు కాబోలును - ముత్యములు రత్నములు, నితరములగు వెలగల రాళ్ల వ్యాపారమున దక్షిణ హిందూస్థానమున తిరుగుచు కదిరి చేరినవాడాయె. చంద్రవదన చక్క-దనమును గూర్చి విన్నవాడై యాకన్నియను దర్శించుటకొరకు కొంతకాలము కదిరియందు నిల్చియుండెను. ఆనడుమ యొకశుక్రవార మెప్పటివలె యా సుందరి యమ్మవారిని పూజించినపిమ్మట దేవాలయము వెడలి వచ్చుసమయమున కావిదేశవణిజుడు బైరాగివేషమున గోపురపుముఖద్వారమున నిల్చియుండి

దానిని కని మోహితుడై సాహసించి చెట్టబట్టుకొనియె. పరివారములోనివారు యీదుడుకు నాపి యాకన్నియ చెరవడలింప సమకట్ట, పోరుజరిగి యం దా కపటసన్యాసి హతుడయ్యెను. దేవళపువాకిలి కిట్లడ్డమైపడిన శవమును చుట్టునున్న వారు మోసివేయ మొనసినపు డదికదలదాయె. విస్మితులై వా రుపాయాంతర మేమని యోచించుచుండ తన్ను నాశవముతో కట్టికొని మోయుపట్ల నది జరుగునని చంద్రవదనయే సూచించె ననెదరు. వారందుల కీయకొని రెండు శరీరములుకట్టి పైకెత్తినపుడు చులకనై మోసికొన పోవ గల్గిరనుటగాథ. ఈ గాథయందలి సత్య మెంతయో చెప్పటకు కాదుగాని యిప్పటి పాతర్లపట్టణమున రంగా నాయడనువాడు అయిదునూర్ల సంవత్సరములకు ముందున్న వాడనియు, వానికొమరిత చంద్రవదన యనువరకు నిజమనుట కనుమాన ముండదు. కదిరిదేవాలయపు గోపుర ముఖమంటపమును నేటికిని చంద్రవదన మంటపమనెదరు. ఆ రెండుశరీరములు పూడ్వబడిన చోట్ల పైపేర్కొన్న సమాధి. 'చంద్రవదన మోహియార్ గోరి' యనుట దీని కనూచానముగ వచ్చినపేరు. దంపతులకు ప్రణయభంగ మొదవినపుడు దుఃఖితు లీసమాధికి ప్రొక్కులు చెల్లింతురనియు, నామూలమున వారి విప్రలంభము సమయు

ననియు, నేటికిని ఈచుట్టుప్రక్కల ప్రతీతియున్నది. ఈవిచిత్రక్షేత్రములోని మట్టిపొట్లములకై కాబూల్ బెలూచిస్థానములనుండి దరఖాస్తులు వచ్చుచుండునట. ఇక్కడి దుమ్ము దంపతుల విరసతను పోగొట్టి సామరస్యమును నెలకొల్పుటకు సిద్ధౌషధమనుట యిక్కడి ప్రజల నమ్మకమై యున్నది.

మరియొకచిత్రము. ఈనూరనే పురాతనపు మశీదొకటి కలదు. మోహరంపండుగ కాలమందు దీనికి సున్నముపూయించుట వాడుక. ఇట్లు సున్నము పూయించుటకై యక్కడి నృసింహస్వామి దేవాలయపు టఫికాగులు కోవెల బొక్కసమునుండి ఖర్చుపెట్టి, రెండుపొరకలు, కొంతసున్నము, పూతకూలికై కొంత రుసుమును ఈ మశీదున కేటట పంపుట యనూచానపద్ధతి యైయున్నది. అట్లే మశీదునుండి ఒక్కొక్క ఫాల్గునమానమందును జరుగు రథోత్సవకాలమున గుడి పూయించుటకై రెండుపొరకలను కొంతసున్నమును, పూతకూలికి కొంత పైకమును యిప్పటికిని పంపబడుచుండును. ఇప్పటికి సుమారు ముప్పది నలుబది సంవత్సరములకు ముందువరకు దేవాలయపు రంగనాథస్వామి యుత్సవవిగ్రహము మెరవ

ణిత్తో వీథులవెంబడి యేఁటఁ గొంపోబడుచు నా ప్రాత మశీదు నెదుట నిల్చి కొలువుతీరుచుండు ననియు ప్రతీతి యున్నది.

మధురసుల్తాఁజలాలుద్దీనయినను అప్పటిహైందవమత సంప్రదాయములజోలికి బోక యిప్పటిబ్రిటిష్ ప్రభుత్వము వలెనో, హైదరాబాదు నైజాంపద్ధతి ననుసరించియో తటస్థుడై పాలన సల్పియుండిన, వాఁడు తురకయనుట ప్రజల మనసునకే వచ్చియుండదేమో. తమకార్యదీక్ష యందు మహామ్మదీయమతమునెడల విరసమున కెడ మీయక విజయనగరపు చక్రవర్తులు మెలఁగుటయేకాక సామరస్యమును నెలకొల్ప జూచిరనుటకు గుర్తులుమెండు. ఉత్తర హిందూస్థానమందువలె గాక, రాయలసీమ ప్రాంతముల మొహరంపండుగకాలమున హైందవులు లాడీలుధరించి ఫకీరులగుటయు, పీర్లపంజాలకు బ్రాహ్మణులు సహితము భక్తిపురస్సరముగ జక్కెరచదివించుటయు, తొమ్మిదవ సరగస్తినాఁడు మతభేదముల నెంచక నుభయజాతులవారు కలసిమెలసి యలావాడి వినోదములు సల్పుటయు, హైందవసామ్రాజ్యపు టుదారధర్మ ప్రతిభ యనుట విచారపరులకు పొడగట్టకమానదు. విజయనగరపు చక్రవర్తులకు దక్కని సుల్తానులపై నొకక న్నెడ

తెగకయుండుచువచ్చినను, నొక్కొక్క సుల్తానుడు తన స్వార్థమునకై పొరుగు సుల్తాను నెదుర్చుటయందో, లేక తన్నెదుర్చు మరియొకసుల్తానుదాడినుండి తప్పించుకొనుట కో, విజయనగరపుచక్రవర్తులసహాయముకోరి సఖ్యములు సల్పినసమయములు పెక్కులు. తాళికోటయుద్ధకాలము వఱకును దక్కని సుల్తానులలో నెవడో యొకడైనను నెడ తీయక విజయనగరముతో నెయ్యముగల్గి వర్తించుచుం డెను. ఇట్టి పరిస్థితియందు మతభేదభావముల కెడమిచ్చుట రాజనీతికాదని విజయనగరచక్రవర్తులవంటి యుదారులకు దెలియకపోయె ననుట యెట్లు? ఈ తీరున చెలిమిసాగించ వలసిన తరుణములందును పరస్పరసంభాషణ సంపర్కములందును, నాతిథ్య మొనర్చుటయందును మతభేదభావములు పొడకట్టినను, వానిని మిర్యాదకైనను మరుగు పఱచి వర్తించవలసిన యవసరములచే నట్టిభేదజ్ఞానము నసమసిపోయెననుట యేమియాశ్చర్యము? ఇంతమాత్రమే కాదు. మహమ్మదీయ మతసంస్థల విజయనగరచక్రవర్తులు కేవల ముపచారమునకే కాక త్రికరణ పురస్సరముగ గౌరవించుచువచ్చిరనుటకు మెనుగొండలో నుండు బాబయ్యదర్గా ప్రబలమైన సాక్ష్యము. 'బాబయ్య' యనునది బాబా ఫకురోద్దీకు నామాంతరము. ఈ

మహమ్మదీయ సాధువు ౭౦౦ సంవత్సరములకు ముందు వెలసిన బ్రహ్మజిజ్ఞాసువు. ఈయన సమాధియే పెనుగొండ బాబయ్యదర్గాయందుండు పూజ్యస్థానము. దీనిపూజాదీపారాధనలకును, నాయవధూతస్మృతిని, ఏటేటజరుగు నురుసు వెచ్చములకును తొమ్మిదిగ్రామముల నినాముగ నొసగిన వారు విజయనగరపు ప్రభువులు. ఉరుసుకాలములందు చుట్టుపట్లపల్లెటూళ్లహిందవ-కాపు-వర్గమునేటికినికొమ్ము తప్పెటమేళముతో నన్నమును బండ్లుబండ్లుగా తెచ్చి తురకలనక, హిందువులనక యాత్రికులకు వడ్డించుట చూచినపుడు హిందూమహమ్మదీయ సామరస్యము నాట్యమాడుచు నున్నదో యనునట్లు చూపట్టును. ఈ బాబా శకర్దీక్ గురుపరంపరకు చేరినవారి సమాధులు ఇప్పటికిని తంజాపూరుజిల్లా నాగూరు నాగపట్టణములందు చిరకాలముగ నెలకొనియున్నవి. విజయనగరపు చక్రవర్తులును, వారి యనుచరులును చోళరాజ్యముపై దాడివెడలిన సమయము లెన్నియో యైనను నొకవేళనైనను నామహమ్మదీయ సంస్థల నుదాసీనముతో తిరస్కరించిన ట్లగుపడదు. అట్లుండినట్లయిన నాసమాధులు భగ్నములై శిథిలస్థితి నుండియుండవలెను. ఇంతెల; శ్రీరంగక్షేత్రమందలి శ్రీరంగనాథుని

సతీవర్గమున శ్రీదేవి భూదేవులతోపాటు, తురకబూబూ బీబీనాంచారును దేవేరిగ మన్నించుచు పూజించుచు వచ్చిన యుదారవర్తనులు విజయనగరచక్రవర్తులు. ఈ దేవికై తిరుచునాపల్లెయొద్దనుండు ఒరయూరున దేవాలయము ప్రత్యేకముగ నొకటియున్నది. ఇది శ్రీరంగమునకు నాల్గుమైళ్లు. సామ్రాజ్యమునకు చోళ రాజ్యమున వెలసియుండిన యుపరాజధాని. ఈ దేవాలయమును కట్టించి, దేవిని ప్రతిష్ఠించి పూజలు సల్పు నియమించిన ప్రభువు విశ్వనాథ నాయకుఁడు. ఈరాజన్యుడు విజయనగరమునకు సామంతుడై ౧౫౬౧ వరకును సుమారు 30 సంవత్సరములు మధురయె రాజధానిగ పాండ్య చోళ రాజ్యములనేలిన నేత. ఒరయూరు నధివసించిన చక్రవర్తుల ప్రతినిధులు ఈదేవి సన్నిధిని స్వయముగ కైంకర్యముల చేయుచుండెడివారు. ఇదేవ్యక్తియే తిరుపతియందును మేలుకోటయందును నెలకొని పూజలనందుచుండిన సంగతి యాత్రికు లెఱిగినది. శ్రీరంగదేవాలయముయొక్క లోపలి ప్రాకారపుగోడయందు

"లాఇలాహఇల్లల్లాహు
మొహన్మదుర్ రసూలుల్లాహి"

చంద్రవదన మంటపము (23 పుట.)

చంద్రవదన మంటపము (23 పుట.)

"కదిరి దేవాలయపు గోపుర ముఖమంటపమును చంద్రవదనమంటప మనెదరు."

చంద్రవంకపోకూర్ గోర్ (పుట 43)

అను అరాబిక్ మంత్రము, చమురపు రాతిపలకపై యుబ్బు వ్రాతతో సమర్చబడియున్నది. బ్రాహ్మణులకు గాయత్రి యెట్లో తురకల కీ వాక్య మట్టిది. 'ఏదేవుడు మహమ్మదును నీ లోకమున నవతరింప చేసెనో ఆదేవు డొక్కడే' యనుట యిందలి తాత్పర్యము. ఈ పవిత్రక్షేత్రమందు ఈ మహామంత్రపు రాత్రివాలు నేటికిని వైష్ణవపూజారులచే ధూపదీపములతో నర్చింపబడుట కనగనును. మునుపటి శ్రీరంగమును జీర్ణోద్ధారముచేసి నవరించిన వాడు విశ్వనాథనాయకుడు. ఈ అరాబిక్ మంత్రము శ్రీరంగము వంటి పవిత్రక్షేత్రమున బహిరంగస్థలమం దమర్చి దానికి పూజల విధించిన సాహసకీర్తి ఈ విశ్వనాథునిదై యుండవలెను. ఈ విశేషముల సమగ్రముగ నాలోచించినట్లయిన విజయనగరపు చక్రవర్తులు భారతదేశీయజాతీయైక్యమును, రచించి హిందూమహమ్మదీయ సామరస్యమును వివాహసంస్థల మూలమున స్థిరముగ సమర్థింప నెంచిరేమో బీబీనాంచారునకు గుడి కట్టించిరేమో యనవలసియున్నది. ఉత్తరహిందూస్థానమున నటుపిమ్మట అక్బర్ చక్రవర్తి రసపుత్రకన్యను వివాహమై యుభయజాతుల సమ్మేళనమునకు దొడరుట విజయనగర మదివర కాపాదించుచున్న సామరస్యపుప్రభావ మనుట యసంభావ్యము కాదేమో.

ఈ మహోదారాశయముయొక్క పరమార్థమును మాలిక్ కాఫర్ నాటి మహమ్మదీయసుల్తానులు గ్రహించునంతటి చిత్తసంస్కారము చాలక విముఖులైయున్న కారణమున నీఘనయత్న మప్పుడు ప్రాచుర్యమునకు రాలేక పోయెనని యూహించుట యెప్పును. పిమ్మట కొంతకాలమునకు గోలకొండ సుల్తాన్ తానీషా యీ నవీనాదర్శమును చవి గొన గల్గి సామరస్యము ననుభవించిన వాడనుట రామదాసు చరిత్రమును చదివిన వారెల్ల రెరుగుదురు. ఈ యనుభవపు ప్రతిభయె యది మొదలు పరంపరగవచ్చి యిప్పటి నైజాం, భద్రాచల తీర్థస్థానమునకు కైంకర్యముల జేయుచున్న వాడనుట సంభావ్యము. పదునెనిమిదవ శతాబ్దమున సయిత మిప్పటి కడప ప్రాంతముల నేలుచున్న మహమ్మదీయాధికారులు హైందవసంస్థలకు దానము నిచ్చుచుండిరనుట కాధారము లేకపోలేదు. దుర్వ్వారు పరగణాయందు శంకరపురమును కట్టించి, యచట వేదశాస్త్ర పాఠశాల నెలకొల్పుటకై మహమ్మద్ సాబ్ ౧౨౫౭ సంవత్సరమున దానపత్రమును వ్రాయించి యున్నాడు. ఇప్పటి మైసూరు మహారాజు శ్రీకృష్ణరాజేంద్ర ఉడయర్ ఈ రేగింపులందు పట్టపుటేనుగుపై తమవెనుక మహమ్మదీయమంత్రిని

కూర్చుండబెట్టుకొని మెరవణియగుట ప్రజలు కీ పాతనాటి పెద్దల సామరస్యధర్మమును ప్రకటించుటకే.

మనరామరాజే తన కుమారుడు మృతుడయి దుఃఖించుచున్న సమయమున గోలకొండ సుల్తాన్ అడిల్షా దుఃఖోపశమనము చేయబోయి తన్ను చనిపోయిన కుమారునికి మారు కొడుకగ భావించి మోదార్పు చెందుమని వేడుకొనెనట. ఈ వేడికోలు కేవల ముపచారమై సమసిన ట్లగుపడదు. రామరాజు సతీమణి యీ యనునయవాక్యమును కార్యతఃగ్రహించి యీ మహమ్మదీయ రాజయువకుని పుత్రునివలె భావించి రాణివాసమున నుంచుకొని వానియెడల నిజమైన వాత్సల్యమునే పెంచియుండెను.

సామ్రాజ్యమునకు సామంతుడై మధుర నేలుచున్న విశ్వనాథ నాయకుడు ముల్లాఫిరోజ్ అను మహమ్మదీయ పురోహితునిపేర మసీదున నమాజు చదివించుటకై కొంత క్షేత్రము నినాముగ నొసగినసంగతి యప్పటి తామ్రశాసనమున వ్రాయబడి యుండుట మదరాసు మ్యూజియమున గననగును. చోళరాజ్యమున కధినాథుడై పాలించిన నేవప్పనాయకుడు మన యళియరామరాజు తమ్ముడగు తిరుమలునికి షడ్డకుడు. తురకషకీరుల మనువృత్తికై

యీరాజన్యుడు కొంతభూమిని ఇనాముగ నిచ్చెనను టయు తంజావూరు సామసారుమసీదులోని శాసనపు వ్రాత తెలుపుచున్నది. ఈ చరిత్రాంశముల విశాల దృష్టితో తిలకించితిమేని యప్పటి చక్రవర్తులు "యథా రాజా తథా ప్రజా"యను ధర్మమున ప్రజలును హిందూ మహమ్మదీయసామరస్యమును జీవితవ్రతముగా ననుష్ఠించు చుండిరనుట ఊహింపనగును. మన దేశమునకు స్వరాజ్య క్రమము లభించినపుడు, ప్రకృతము క్లిష్టమై తోచుచుండు నీమతభేదసమస్యను, విజయనగరకాలమునాటి తీరున సమర్థించుకొనుట కుపాయ మిదియే యని వేరు చెప్ప నేల? అహమ్మద్ నగరమున రామరాజు అక్కడి మహమ్మదీయసంస్థల కొకానొకపుడు చేటు నాపాదించినది నిజమే యయినను, దానికి మూలము తాత్కాలికస్థితియే, కాని మహమ్మదీయమతవిద్వేషమైయుండదు.

అయిదవ అధ్యాయము

విశ్వనాథనాయకుడు

చ. అతనికి వార్ధి కుల్యయగు, నగ్ని జలంబగు, మేరుశైలమం
చితశిలలీల నుండు, మకసింహము జింకతెంగు దాల్చు, గో
పితఫణి పూలదండయగు, భీష్మవిషంబు సుధారసం బగున్
క్షితి జనసమ్మతంబగు సుశీలము దెవ్వనియందు శోభిలున్.
(భర్తృహరి ధైర్యపద్ధతి)

కృష్ణరాయల దిగ్విజయయాత్ర ఫలవంతమై చోళ, చేర, కర్ణాట రాజ్యభాగము లన్నియు సామ్రాజ్యము నకు వలయింపబడినవి కాని, ఈ రాజ్య విస్తారమునకు దగి నట్లు రాజ్యాంగమును బిగించి దిట్టపరచుపని సంపూర్ణ ముగ ముగియకముందే యీ రాయడు పరమపదించుటచే నాతరుణమున నయ్యది యత్యావశ్యకమై మిగిలినభాగము. ఈ కార్యభారముల వహించి యచ్యుతుని వెనుక నిల్చి సూత్రధారియై సాధించిన యవికిష్ణను డళియరామరా జనుట మరిచెప్ప నవసరముండదు. ఈ విశాలోద్యమమం దీరాజన్యుని కుడిచేయియో యన, దక్షిణమున మధురలో

సామంతుడై నెలకొని తోడయి సంకల్పముల నెరవేర్చుచు వచ్చినవాడు విశ్వనాథనాయకుడు. ఇతడు వీరబల్లాళుని దీక్షను గురియం దుంచి మహమ్మదీయవిముఖుల కడ్డమై నిల్చి శిథిలమైన యప్పటి పరార్థసంప్రదాయముల మరల సవరించుటయె కాక యాసంస్థల విస్తరించి వానికి నూతన తేజోవైభవముల నాపాదించి యుద్ధరించిన సామ్రాజ్య సేవాధురంధరుడు, స్వామికార్యదీక్షోరతుడు. ఈ మహా మహుని యుదంత మీయుచ్ఛ్వాసమందు కానరాదేని యీ చిత్రఫలకమందలి యళియరాముని యాకృతి యెంటి కంటిదైయుంట బోలునేమొ.

అచ్యుతుని దక్షిణదిగ్విజయము

కృష్ణరాయ లంతరించునప్పటికి యరవదేశమందు నా యకుడై యేలుచుండిన సెల్లప్ప విప్లవకారియై విజయనగ రముపై తిరుగబడి వర్ధింపజొచ్చెను. వీనిది చోళరాజ్యము. రాజధాని తంజావూరు. అసమయమున వీని నెదిరించి యణచుటకై యచ్యుతనార్వభౌముని దండు వెడలి సంగర మున నోడించినది. సెల్లప్ప తిరువాన్కూరు రాజ్యము నకు పారి యారాజు శరణుజొచ్చెను. వా డది సమయ మని వాని తోడుగొని తానును విజయనగరమును ధిక్క రింప సనుకట్టి పాండ్యరాజ్యముపై దాడివెడలి, తనపైత్య

మునుండి వానిని వెడలనడచుటయే కాక సామ్రాజ్య మునకు జేరియుండిన యిప్పటి తిరునల్వేలి మండలప్రాంత మంతయు నాక్రమించుకొనియె. ఈభాగము వెనుక తిరువా న్కూరు (అనంతశయనము)నకు చేరియుండెననుటయు, తాను దానిని మరల సాధించుకొనవలెననుటయు సీదుర్ణ యమునకు నెపము. ఈతిరువాన్కూరు రాజు పేరు భూతల శ్రీమార్తాండవర్మ. ఈదుడుకుసంగతి అచ్యుతసార్వభౌము డెరిగి స్వయముగ సెల్లప్పపై విజయధాటివెడల సమకట్టి సైన్యములకూర్చి సిద్ధమగునట్లు తనబావ సలకము తిమ్మ రాజున కాజ్ఞనొసగివాడాయె. వాడట్లుచేయ నచ్యుతుడు రాజధాని బయలుదేరి మొదటదండు విడియుట చంద్రగిరి యందు. అచ్యుతుడు సమీపముననున్న తిరుపతిక్షేత్ర మందలి వేంకటేశుని సేవించుటకై కొండయెక్కి యచట స్వామికైంకర్యమందు కొన్నాళ్లుగడపి వెలగల రాళ్లపొది గించిన కుండలములజత, కిరీటము మున్నగు నాభరణ ముల స్వామికర్పించుట యాతరుణమందే. అవి యిప్పటి కిని తిరుపతికొండయం దున్నవేమొ. అప్పటినుండి కాళ హస్తి, కంచి, తిరువణ్ణామలై, మొదలగు పుణ్యతీర్థముల దర్శించుచు తుదకు శ్రీరంగముచేరి యచట తాను నిలిచి సేనాని సలకము తిమ్మరాజును సైన్యములతో సెల్లప్పపై

నడువబంపెను. తిమ్మరాజు తామ్రపర్ణినదియొడ్డు చేరునం తలో సెల్లప్పకు శరణమొసగిన తిరువానూ్కరురాజుమా ర్తాండవర్మ బలయుతుడై యెదుర్కొనినపుడు తిమ్మనిసైన్య ము లాశ్రితునితాకి యోడించినవి. మార్తాండవర్మ విధే యుడై సెల్లప్పను తిమ్మని కొప్పగించెను. అతడు పరాజితు డైన భూర్తాండవర్మను వెంటగొని విజయధ్వానములతో ననంతశయనమువెళ్లి పద్మనాభస్వామిని సేవించి శ్రీరంగ మునకు మరలి చెరగొని పట్టితెచ్చిన సెల్లప్పను ముందిడి తన విజయోదంతమును నివేదింప సార్వభౌముడు సంతుష్ట చిత్తుడై బాధితుడైన పాండ్యరాజు రాజ్యమును వాని కిప్పించిన దేకాక వా డనంతశయనమునుసహితము తానే పాలించునదిగ నాజ్ఞాపించినవా డాయె. పాండ్యు డిది మహోపకారమని తలచి యచ్యుతునికి తనకొమార్తెనిచ్చి వివాహము సల్పిన దపుడే. ఈవిజయయాత్రయం దంతయు నచ్యుతుని సైన్యమున తన శౌర్యపరాక్రమముచే తోడు పడి యచ్యుతునికి విజయము నాపాదించిన వీరుడీవిశ్వనాథ నాయకుడు.

విశ్వనాథుని బాల్యము

విశ్వనాథుని తండ్రి పేరు నాగమనాయకుడు. అచ్యు తుని దిగ్విజయయాత్రయందు కంచిలో సామంతుడై



బాబయ్య దర్గా

" ఈయనసమాధియే పెనుగొండ బాబయ్యదర్గాయందుండు పూజ్యస్థానము "

(రచయిత)

బొబ్బిలియుద్ధ ఉపసంహారాధ్యన
సూత్రికులకు వడ్డించుటకుముందు వచ్చిన పుట్టు" (పుట.)

యేలుచుండినవాఁడు. విజయనగరపు వీరులలో నప్పటికే పేరుగని యుండెను. ఇతనిది కశ్యపగోత్రము. జన్మస్థానము కంచి. సంతతికై కాశీయాత్ర చేసిన పిమ్మటనే విశ్వనాథుని గనుట. సాళ్వనరసింహ సార్వభౌమునికి ఆప్తభృత్యుడని యితనికి పేరు. కొడుకు విశ్వనాథుడు శౌర్యశీలముల బ్రబర్ధిల్లి కృష్ణరాయల యనుచరుడై పదునారవయేటనే యామహామహుని మెప్పువడసెనట. ఒకానొకపుడా రాయని వెంట మృగయావినోదమున విహరించుచున్న పుడు కారెను మొకటి తన నాథుని తరుముకొనివచ్చుట పోసగినది. అపు డావీరకిశోరము తన కరవాలముతో దానిని ఖండించి సార్వభౌముని యాపదనుండి రక్షించెనను గాథ యొకటి యున్నది. వయసువచ్చిన పిమ్మట నారాజు నాజ్ఞగొని శత్రురాజుల ననేకుల జయించి, పరాజితులైన వారిని చెరగొని తెచ్చి ముందిడి రాయల మెప్పువడయు చుండెను. తన విజయఘాటియందు శత్రుసైన్యముల నోడించి వానినుండి పట్టితెచ్చిన ఏనుగులు, గుఱ్ఱములు, తక్కిన యుద్ధపరికరములు దొరకిన వానిని రాయల ముందర కానుకగా నిడి యాయనను రంజింప జేయుచుండెడి వాఁడు. ఇతడు లోకైకవీరవర్గమం దొకడని వెంకటాద్రి కుణి మూరున చెక్కించిన తామ్రశాసనము ప్రకటించుచున్నది.

అధికారపదవి

ఇతడుఅచ్యుతునికాలమునమధురరాజ్యమునకునేతయై వరలి యక్కడి నాయకవంశపరంపరకు మూలపురుషుడన బ్రభవిల్లెను. ఈవీరుడు మధుర సింహాసనమెక్కిన కథ మిక్కిలి హృద్యము. ఒకానొకపుడేకారణమునఁనో మధుర యందలి విశ్వనాథునికి ఆధిపత్యము వదలుట పొసగినది. ఆ తరుణమెరిగి యపుడు తంజావూరు నేలుచుండిన వీరశేఖరచోళుడు పాండ్యరాజుగ నున్న చంద్రశేఖరునిపై దండెత్తి విజయనగరమును లెక్కింపక వాని రాజ్యము నాక్రమించెను. ఇట్లు పరిభూతుడైన పాండ్యుడు తన కుమారుని వెంటబెట్టుకొని, రాజధానికి వెళ్లి, యచ్యుత సార్వభౌముని శరణుజొంది మొరబెట్టుకొనియె. ఆమొరను విని యచ్యుతుడు తనయొద్ద నప్పటికి సేనానియై యుండిన నాగప్పను పిలిచి, చోళరాజుపై దండెత్తి వానిని జయించి రాజ్యము పాండ్యుని కిప్పించుమనదిగ నాజ్ఞాపించ నాగమ నాయడు చోళరాజు నెదుర్కొని తంజావూరు సమరమందు వానిని పరిమార్చి మధురకు వెడలి యచట వాడు నిల్పియున్న రాణువను తరుమగొట్టి రాజ్యమును వీరశేఖరపాండ్యునికి సార్వభౌముని యాజ్ఞచొప్పన నొసగెను. అప్పటికి రాజ్యమున కట్టుదిట్టములకుదిరిక చాలకయున్నం

చునను, నాపాండ్యునికి రాజ్యభారము వహించను ప్రాణ చాలకపోయినందుననను తనకు రాజ్య మక్కరలేదనియు జీవనాంశము నిచ్చిన జాలుననియు విన్నవించెను. నాగమ నాయ డందుల కియ్యకొని వానిపదవికి తగినట్లు భృతి నొసగి రాజ్యభారమును తానే వహించినవాడాయె. కొంత కాలమునకే యాపాండ్యుడు తనకొసగిన భృతిత్రో దృప్తిజెందక మరల విజయనగరమున కేగి యచ్యుతుని దర్శించి నాగమనాయనిపై కొండెములుచెప్ప నూహిం చెను. చోళరాజును పరిమార్చినపిదప మధురరాజ్యమును రాజాజ్ఞచొప్పున తన కొప్పచెప్పటకు మారుగ నాగమ నాయడు తానే యాక్రమించుకొన్నాడనుటవాని ధిర్యాదు. ఈమొరవిని యచ్యుతు డాగ్రహించి తనయాజ్ఞోల్లంఘ నముచేసినందుకై చీవాట్లతో నాజ్ఞాపత్రమును ప్రాసి యదేపాండ్యుని చేతికొసగి నాగమనాయనికి గొనిపోయి యిమ్మని సెలవొసగ నాపాండ్యుడు తనదేశపుదిక్కు మొగమై యేగెను. ఈనడుమ నాగమనాయడు తనస్వాధీ నమైన పాండ్యచోళరాజ్యభాగములందు చిరకాలము శిక్షణముతప్పి వర్తించుచువచ్చిన యుద్ధ్వృత్తుల నణచి యా ప్రదేశముల కుదురుబాటునకు తెచ్చి సవరించుచుండె. ఇంతలో పాండ్యుడు విజయనగరమునుండి తెచ్చిన యాజ్ఞా

పత్రము చేతికందిన తోడనే వాడు తనకు రాజ్య మొల్ల నని చెప్పినదిమొదలు జరిగిన యుదంతమంతయు వివరించుచు సభ్యార్థి పాండ్యునియొక్క పితామహుని దానీపుత్రులయిదుగురు పంచపాండవులను వేరితో రాష్ట్రమంతయు వ్యాపించి దేశోపద్రవమును కలిగించుచున్న సంగతియు వారినెదిర్చి కార్యభారముల నిర్వహించుటకు పాండ్యునికి సమర్థత చాలదనియు విషమపరిస్థితుల సవరించి యీదేశ భాగమున నెమ్మది యలవడుటకై యదివరకే రాజ్యపు బొక్కసమునుండియే కాక తన స్వంతద్రవ్యమును సహితము వెచ్చపెట్టినట్టును వివరించి యచ్యుతునికి నివేదిక నంపెను.

విశ్వనాథుని రాజభక్తి

సార్వభౌముడు దానిని చదివి తనయాజ్ఞ చెల్లలేదను నాగ్రహము ద్విగుణమై పైకొన తనమంత్రులను, సేనాధిపతులను గొలువునకు రావించి, వారిలో నెవ్వరు నాగమనాయని శిరస్సును తనముందు తెచ్చిపెట్ట నోపుదురని ప్రశ్నింప సభ్యులు మిన్నకుండిరి. విశ్వనాథుడు మొనసి "దేవరవారు సెలవొసంగుదురేని నేను సిద్ధమై యున్నా" నెను.

"నీవు నీతండ్రితో జేరిపోవుటకా"యని సార్వభౌముడు మేలమాడినందుకు " నాభుక్తి దేవరవారిది. శ్రీవారి సేవయే నాకర్తవ్యము. దానిముందు తండ్రియన నెంత? దేవరవారి యాజ్ఞానువర్తినయి మెలగువాడనుగాని తది తరముకా"దని వినయపురస్సరముగ విన్నవించుకొన నచ్యుతుడు మరల విశ్వనాథుని యార్జవమున కలరి వాని రాజభక్తికి మెచ్చి సెలవొసగినవాడాయె.

విశ్వనాథుని కార్యసిద్ధి

అప్పుడు తనయధీనమందున్న రెండువేలగుఱ్ఱపు రౌతులును, యారువేల పదాతులును కలసినబలముతో తండ్రిపై వెడలి చోళరాజ్యపు పరిసరముల దండువిడిసి, 'వెంటనే పాండ్యరాజును సింహాసనస్థుని చేయడేని రాజాజ్ఞ గొని తన్ను వంచుటకు బలముతో యుద్ధమునకు సిద్ధముగా నున్నా'నని తండ్రికి హెచ్చరిక నంపెను. ఈ సందేశము చేరినతోడనే అతడు కొడుకునుచేరి ముఖాముఖి మాటలాడినపుడు రాజశాసనమును చెల్లింప నిద్దరును సమ్మతించిరి. తోడనే విశ్వనాథుడు మధురకు ప్రయాణమై పాండ్యుని తన పెద్దలసింహాసనమం దునిచి మరల పట్టము కట్టెను. అపు డా పాండ్యుడు విశ్వనాథునితో నిట్లనెను:

"నీతండ్రి నాకై చోళరాజు నెదిర్చి యోడించి మాకు శాంతి నొడగూర్చెను. ఆయన కొడుకవు నీవు నీతండ్రినే యెదిర్చి నారాజ్యము నా కిప్పించితివి. ఇందుకు ప్రత్యుపకారము నే నేమిచేయగలను? నానంశము సమసిపోయినది. సంతానమో లేదు. నేనంతరించితినా నారాజ్యమును చోళరా జాక్రమించును. నీవే నాకు దత్తుకొడుకవు. నా యనంతరము రాజ్యము నీయది." ఈసంకల్పము ననుసరించి పాండ్యుడు తోడనే విశ్వనాథుని మధురమీనాక్షి దేవాలయమునకు పిలుచుకొనివచ్చి, యాదేవి సన్నిధియందు పురోహితునిచే ఖడ్గకిరీటములను, రాజదండమును, ముద్రను, మీనచ్ఛత్రమును నొసగజేసెను. తదనంతరము విశ్వనాథుడు తన తండ్రిని, చంద్రశేఖర పాండ్యుని వెంటబెట్టుకొని రాజధానిచేరి వారిరువురిని సార్వభౌముని ముందిడి జరిగిన యుదంతమును విన్నవించి తండ్రి యపరాధమును క్షమింప వేడ నారాజన్యుడందుల కియ్యకొనియె. అపుడే అచ్యుతుడు విశ్వనాథుని మధురకు రాజప్రతినిధి (Viceroy)గ నియమించి పంపుట.

విశ్వనాథుని యేలుబడి

తోడనే వాడు గొప్పసైన్యముతోను, తగిన పరివార ముతోను మధుర చేరి రాజ్యభారము వహించి వెనుక

శిథిలమైన కోట కొత్తళముల సవరింప సమకట్టెను. ఎని మిది ద్వారములు, డెబ్బది రెండు బురుజులతో మధురకోట యలంకరింపబడుట యపుడే. తిరుచునాపల్లెయందు చుట్టు నగడ్త నిర్మింపబడినదియు నాకాలమునసే. కోటలోపల వసతిగృహముల కట్టించుటయెకాక స్వామి తెప్పయుత్సవ ములకై ఇప్పుడుండు విశాలసరోవర మపుడు త్రవ్వబడి నదే. కావేరి యిరువైపుల వ్యాపించియుండిన యడవుల కొట్టించి రాజాంతఃపురముల నిర్మించెను. పెరచోట్లనుండి క్రొత్తగ నేద్యపు కాపుల రప్పించి పరిసరక్షేత్రములందు వ్యవసాయపరిశ్రమమును పెంపొందించుటయు నపుడే. మధురయందు మీనాక్షి సుందరేశ్వరదేవాలయముల జీర్ణోద్ధారముల గావించి విస్తరించెను. పాండ్యరాజుల నాటి పాతకోటగోడను పడగొట్టించి రెండుప్రాకారము లతో కొత్తగదానిని నిర్మించినవాడు విశ్వనాథుడు. ఇతనికి ప్రధానమంత్రి యరియనాథ మొదలియార్. సేనానిపేరు కేశవప్పనాయడు. పైకార్యదీక్షులయందు నిద్దరును విశ్వ నాథునికి తోడ్పడినవారు. ఈ రాజన్యుడు మధురను పాలింప మొదలిడిన కొన్ని నెలలకే వృద్ధుడైన చంద్రశేఖర పాండ్యుడంతరించుట తటస్థించినది. అచ్యుతు డాసమయ మున విశ్వనాథుని విజయనగరమునకు రప్పించి వానిని

సామ్రాజ్యపుదక్షిణభాగమునకు మధురయే ప్రధానపట్టణ ముగ, అధిపతిగ నియమించినపు డడినమాట లివి:

"నీ వెరిగినట్లు దక్షిణరాజ్యమంతయు నీతండ్రి యధీనమున నుండెను. పాండ్యరాజవంశము సంతాన ము లేక క్షీణించినది. ఇక పట్టమునకు రాదగినవా డెవ్వడు లేడు. కారెనుమును తెగిటార్చి దుర్గకు బలిగా నొనగి దేశోపద్రవము నరికట్టితివి. ఉత్తరదిశను సామంత రాజులు కప్పములు చెల్లించక ధిక్కరించినవారిని జయించి వారిదేశముల సామ్రాజ్యమునకు గడించిపెట్టితివి. నీతండ్రి రాజాజ్ఞ నుల్లఘించి వర్తించినపుడు తండ్రియని లెక్కగొనక వానిని దెచ్చి మాయెదుట నిలబెట్టి తండ్రి కన్న రాజశాసన మధికమని తలచితివి. మాసింహాస నము వంటిసింహాసనము నీకొనగినపుడు దానికి తోడుగ గాలక్రమమున రాజ్య మొకదానిని నిత్తుమని చెప్పియుం టిమి. పాండ్యరాజు సంతతిలేక నిన్ను దత్తపుత్రునిగ జేసికొని యధికారముద్రలను నీచేతికొనగి చనినందున నా రాజ్యమంతయు నీయదియె. ఇది మొదలు మధుర రాజ్యమునకు నేతవై యేలుము."

ఇది జరుగుట 1312 వ సంవత్సరమున. "మహారాజ మన్నె రాజాశ్రీ విశ్వనాథుని అయ్యలుగారు" అనుట అది

బీబీనాంచారు దేవాలయము-ఒరయూరు (1గ పుట)

అరాబిక్ మంత్రము-శ్రీరంగదేవాలయము

"ఈ అరాబిక్ మంత్రమును శ్రీరంగమువంటి పవిత్రక్షేత్రమున
బహిరంగస్థలమం దమర్చి దానికి పూజలవిధించిన సాహసకీర్తి
ఈ విశ్వనాథునిదై యుండవలెను" (౮౯ పుట.)

యాదిగ నారాజన్యుని బిరుదావళి. ఈరాయనిరాణి పేరు నాగమ. ఉత్తరమున ఉరత్తూరు, బలికొండాపురము అను నూర్లును, దక్షిణమున కన్యాకుమారి అగ్రమును, పడమట కోయంబత్తూరు, చిత్తూరు, ఈరోడు, ధారాపురములును, తూర్పున రామేశ్వర సేతువులే యీనాయకు డేలిన సామ్రాజ్యపు పొలిమేరలు. ఈరాజు ఏటేట సామ్రాజ్యమునకు చెల్లించుచువచ్చిన కప్పము ముప్పదిమొదలు నలువదిలక్షల రూప్యములు. రాజ్యభారమును వహించిన పిమ్మట దేశమునంతయు డెబ్బదిరెండు పాళెములుగ భాగించుట విశ్వనాథుడు తలపెట్టిన కార్యములలో మొదటిది. పూర్వము తనవిజయధాటులందు భక్తితో దన్ను గొల్చుచువచ్చిన యనుచరవర్గమున కీపాళెపు టధికార పదవులు పారితోషికములై యొసగబడెను. పాళెమనగ రాణువభాగము. దీని కధినాథుడైనవాడే పాళెగాడన బడుట. విశ్వనాథుడు తనరాజ్యమునంతయు డెబ్బదిరెండు భాగములుగ విభజించి యొక్కొక్కదాని నొక్కొక్క పాళెగాని వశమం దునిచి ఆయాపాళెముల పరిపాలనము వాని కొప్పగించుటయు, మధురరాజధానియొక్క కోట లోని డెబ్బదిరెండు బురుజులలో నొక్కొక్క డొక్కొక్క దాని రక్షణ కుత్తరవాదిగనుండవలె ననుటయు నీవిధానపు

క్రమము. ఒక్కొక్క పాళెముయొక్క విస్తీర్ణము, గ్రామములసంఖ్య పొలిమేరలతో నిర్ణయింపబడినవి. రాజధానిని శత్రువర్గము తాకుట సంభవించి నపుడొక్కొక్క పాళెగాడును తనసైన్యశకలముతో తనపాలికి వచ్చిన బురుజునొద్ద కేతెంచి కాపాడవలయుట వాని కర్తవ్యము. ఒక్కొక్కడును నేటేట రాజునకు కప్పమును చెల్లించుట మరియొకటి. ఈపాళెములకు తెలుగువారు, అరవవారు కూడ నియమింపబడిరి. రెండుభాషలవారి ప్రభేదముల నంతరింపజేసి వారియందు సామరస్యమును నెలకొల్ప వలెననుట ఈవిన్యాసమునకు గురి. దక్షిణాపథమున నీప్రయత్నముమూలమున జాతీయతను నెలకొల్పవలె ననుట యప్పటికే సామ్రాజ్యాధికారుల యాదర్శమై వారు దానిని సాధింప మొనయించుచుండిరనుట కిది తార్కాణ మెందుకు కాదు?

విశ్వనాథుని ధీరోదాత్తత

ఇంతటి యుదారయత్నములు ఫలాభివ్యక్తియం దధినాయకులలో నీర్ష్యాసూయల కాకరమగుట విషాదకరము. చన్న పాండ్యరాజులకు సామంతులై వెలసిన వారిలో రాజన్యులయిదుగురు తెలుగువాడగు విశ్వనాథుని క్రొత్త యాధిపత్యమునకు మనసొగ్గక యొకటియై కప్పములు

చెల్లించక తిరుగబడి మానవుడగువా డెవడేని తమస్వా తంత్ర్యమును జెనకనీయమనుట వారిశపథము. వీరిపుట్టు పూర్వోత్తరముల శోధించిచూడ చన్న పాండ్యవంశము నకు జ్ఞాతివర్గమువారై కాన్పించినది. తిరునెల్వేలి కుల శేఖర పెరుమాళ్ ఈ యయిదుగురి యందు మేటి. పరా క్రమపాండ్యదేవయనియు, కులశేఖరదేవయనియు నితనికి నామాంతరములు. గిశర ఏ-వ సంవత్సరమున విధ్యు క్తముగ తెక్కాసి (దక్షిణకాశి) యను పురమున పట్టాభి షిక్తుడయినవాడు. లోకైకవీరుడనియు, చంద్రకులతిలకు డనియు, త్రిభువనాధిపతియనియు మరి మూడేండ్లకే చెక్కబడిన సింగోట్టయను నూరి శాసనమందు వీని బిరుదావళి ప్రకటింపబడియున్నది. వీరైదుగురును చేరి విశ్వనాథుని యాధిపత్యమునకు విముఖులై విప్లవమునకు దొడరుట గిశర ఉ-వ సంవత్సరమున. వీరిని పరాజితుల జేయను విశ్వనాథునివంటి వీరాగ్రణికి ఆరు సంవత్సర ములు పట్టెను. ఈ సన్నాహకథ పర్యవసానమందు ఉభయపక్షముల ధీరోదాత్తతను వెలయించునట్టిది.

ఈ నైదుగురిని వంచి దేశమునకు శాంతి నాపాదించ వలెననుట విశ్వనాథుని సంకల్పము. దీనిని నెరవేర్చ తన మంత్రియగు నరియనాథమొదలియారును తగిన బలము

లతో నావిప్లవకారుల నెదుర్కొన బంపెను. అపుడు వారు నెలకొనియున్న కోటపట్టణమునకు కయటత్తూరని పేరు. ఈ రాజన్యపంచకము కోటదాపుననుండి శత్రుసైన్యమును ఘోరముగ ప్రతిఘటించి యోడించెను. అరియనాథుడు తన పాళెగాండ్రచే పరాభవింపబడి వెన్ను చూపి మధురకు మిగిలిన బలముతో మరలవలసి వచ్చెను. అది కని విశ్వనాథుడే స్వయముగ నా సైన్యములతో వారి నెదుర్కొన మొనసి యారునెలల కాలము పోరాడినను నా వీరపంచక మోటువడక నిల్చెను. ఇరువైపుల హతు లగుచున్నవారి సంఖ్య నానాటికి హెచ్చి వారి కుటుంబములు యూర్తస్వరము విశ్వనాథుని చెవిసోక తనయొక్కని యభ్యుదయమే గురిగ నంతమంది యోధులు తెగుటయు, నామూలమున వారి కుటుంబ వర్గమంతయు తీవ్రమనఃక్షముల పాలగుటయు, పరికించి మిక్కిలి విషణ్ణహృదయుడై యా వీరవరుల కొక్కజాబును వ్రాసి చారులతో పుష్తించెను. ఇది యా జాబు: "ఖా రయిదుగుసు; నే నొకడను. మనయుభయుల పోరాటము కారణముగ నిట్టి విషాదములు కల్గుట. ఇది యిట్లు గాదగదు. ఉభయులము నీసమరము నాగి యిరునేనల నడుమ నొక రాతికంబమును నాటుదము.

ఒడంబడిక నొకదానిని వ్రాసి దానిపై నుంతము. ఆపిమ్మట మీరు నన్నెదుర్కొని పోరాడునది. నేను మిమ్ములఁ గెల్చితినా, మీరు కట్టుబట్టలతో మీరాజ్యములనువీడి వెళ్ళునది. మీరు నన్ను గెల్చితిరా, నేను నట్లే నారాజ్యమును సర్వస్వమును మీకు వదలువాడను. ఇట్లుభయులును ప్రమాణము చేసికొందము. ఈయెడంబడిక తామ్రశాసనమున జెక్కించి యుభయసేనల నడుమ పాతించు స్తంభముపై నిడి దానియండ పోరాడి తీర్మానించుకొందము."

ఆరాజపంచకము దీనికిచ్చిన ప్రత్యుత్తర మిది: "మే మైదుగురము. ని న్నొక్కనిని తాకుట న్యాయము కానిది. మాలో నొక రెవరైన వచ్చెదము. నీవు వచ్చి యెదుర్కొందువా?"

ఈ యౌదార్యము తన ధీరోదాత్తతను మించబోవుట యొల్లనివాడై విశ్వనాథవీరాగ్రణి యీతీరున బదులు వ్రాసిపంపెను:

"మీరైదుగురును అయిదు వేర్వేరు ప్రాంతములకు నాథులై యున్నారు. నే నొకడనే మిమ్ము నయిదుగురిని నోడింప తొడరితిని. ఆకారణమున మీరైదుగురును న న్నొక్కని మార్కొనుట తగవే."

ఇందు కారాజపంచకము సమ్మతించక తమలో యోధుడైనవాని నాయత్నపరచిరి. వాడు యుద్ధకవచము ధరించి, ఖడ్గము చేతబూని, యుత్తమాశ్వ మొకదాని నారోహించి పై పేర్కొన్న రణరంగమునకు తోడ్కొని రాబడెను. విశ్వనాథుడును తరలి వచ్చియుండి ప్రతివీరుని తిలకించి "ముందు నీవు రాకుము" అనెను. తన ఖడ్గమును పాండ్యుడు విశ్వనాథునిపై విసరినితోడనే తన కర వాలము నడ్డుపెట్టి తప్పించుకొనియె.

"ఇక నీవు రాకు" మని పాండ్యుడు విశ్వనాథుని హెచ్చరింప నా వీరు డందు కియ్యకొనమికి ముమ్మారు పాండ్యుడే విశ్వనాథుని రాకియు, గురితప్పి నిల్చెను. ఆ పిమ్మట విశ్వనాథుడు పాండ్యవీరునికి హెచ్చరిక చెప్పి మొనసి తన కరవాలముతో వేయ నాపాండ్యుని శరీరము రెండు తునియలై నేలబడెను. వెంటనే మిగిలిన నలుగు రును తమరాజ్యమును వదలుకొని దేశద్రిమ్మరులై వెడలి పోయిరి.

ఈసమయమున విశ్వనాథుని జయము తెలుగువారిపై యరవలకు నుద్వేగజనక మగుట గని యా విషమ పరిస్థితిని సమయింప సమకట్టి, మధురనాయకుడు దేశ

భ్రష్టులై వెడలిన వారిలో పరాక్రమదేవుని సహోదరుడగు తిరునల్వేలికుల శేఖర పెరుమాళునకు అదే తెఱ కాశి యందు పట్టముకట్టి పాండ్యరాజ్యమును వాని కొప్పజెప్పి తనకు సామంతుడై యేలునట్లు నియమించెను. ఇది జరుగుట ౧౫౩౩ వ సంవత్సరమున. మరి పదునొకండు జేడులకు వీని యూరసుడు పట్టమునకువచ్చినది మొదలు తెఱ కాశి ప్రాంతములకు పాండ్యవంశీయులే యధినాథులై పరగుచువచ్చిరి. తండ్రి కొడుకులు క్రమముగ 'వీరవేళ' 'శివల వేల్' అను సామంతబిరుదముల బడసి విజయనగర మున కనువర్తులై మైత్రపద్ధతుల చాలించుకొని, వాఙ్మయ కావ్యరచనల రమించుచు కాలము గడుపుకొనుచువచ్చిరి.

అరియనాథమొదలియారు

ఈతీరున నేలుబడిరీతుల సవరించి కుదుర్చుటయందును, నపుడపు డుద్వృత్తులై తన యాధిపత్యమునకు ధిక్కరింప మొనయువారిని వశవర్తులుగ జేసికొనుటయందును ప్రయాసలకోర్చి సాధించిన కార్యదక్షుడు విశ్వనాథుడు. అరియనాథ మొదలియారు ఈ నాయకునికి మంత్రిపుంగవుడై యీ కార్యవీక్షలయందు కుడిభుజమోయనమెలగి మన్ననలందినవాడు. విశ్వనాథునికి ఈ సచివాగ్రణియందు నెలకొన్న చనువులోతును వెలిబుచ్చు దానశాసన మొకటి

కానవచ్చుచున్నది. పండ్రెండు గ్రామముల నేదో ధర్మ సంస్థకు వృత్తిగ నొసగుట యిందలి విషయము. దానకర్త తా నొకడేయయ్య నరియనాథుని తన పేరుతో జేర్చి యుండుట రాజు వానియందు పెంచిన చెలిమిని ప్రకటించు నట్టిది. దీనికాలము ౧౫౬౦-వ సంవత్సరము. కాంచీ పురమండల మీ మొదలియూరు జన్మస్థానము. ఈయన ధీకౌశలమును, దిట్టతనమును మొదట కనుగొన్నవాడు విశ్వనాథుని తండ్రి నాగమనాయడు. ఈనాయడే యరియ నాథుని వెంటబెట్టుకొని విజయనగరమునకు వెళ్ళి యచ్యుత సార్వభౌముని దర్శనమును వానికి సమకూర్చినవాడు. చక్రవర్తి యాజ్ఞను తలమోచి తండ్రి నాగమనాయనిపై విశ్వనాథుడు దండువెడలినపుడు మొదలియూరు పరివా రములో నగ్రగణ్యుడై వర్తించిన రాజసేవాధురంధరుడు. అళియరామరాజుకార్యసిద్ధికి విశ్వనాథు డెట్లో విశ్వ నాథునికి నరియనాథు డట్టివాడన్న సత్యమునకు దూరము కాదు.

విశ్వలుడు

విశ్వనాథుడు తనరాష్ట్రమును సైతీరున సవరించి దిట్ట పరచుచున్నట్లె ౧౫౭౧-వ సంవత్సరమున నచ్యుతరాయ డంతరించుటయు, నది సమయమని తిరువాన్కూరు రాజు

మరల కప్పము చెల్లింపక సామ్రాజ్యమునకు తిరుగబడుటయు, పశ్చిమసముద్రతీరమున పోర్చుగీసువారు వికటించి వర్తించుటయు పొసగినది. రామరాజీ విషమపరిస్థితుల పరికించినవాడై యీ కార్యభారమంతయు విశ్వనాథునిపై బడవలయుటగని, విఠలు డను మరియొకవీరుని నాప్రాంతముల కుప-అధినాథునిగ బంపెను. వీడు అళియరామరాజు జ్ఞాతివర్గములోనివాడై యాతరుణమున పెనుగొండయం దధికారమును వహించినవాడు. వీడిట్లు సేనానిపదవి నధిష్ఠించి దక్షిణదిగ్విజయమునకు వెడలుట ౧౫౭3-వ సంవత్సరమున. మొదట దండెత్తుట తిరువానూ్కరుపై. ఈవిజయథాటియందు విఠలునితో పాల్గొన్నవాడు వాని తమ్ముడు చిన్నతిమ్మ, విశ్వనాథుడును, వాని కొడుకు కృష్ణప్పయునే. తమసైన్యములతో ౧౫౭3-వ సంవత్సరమున శ్రావణమందు యుద్ధసన్నద్ధులై తిరువానూ్కరు దిక్కున కేగినపు డచట రాజుగ నున్నవాడు ఉన్ని కేరళవర్మ. వీనికి భూతల (శ్రీ)వీర కేరళవర్మయనియు నామాంతరము. పైబడివచ్చుచున్న విశాలబలములగని వానిథాటికి వెరచి యీ పరిసరముల నున్న పల్లెటూళ్ల జనులు దిక్కు-దిక్కుల పరచుటకు మొదలిడిరి. కేరళవర్మ తన బలము శత్రుసైన్యముల మార్కొనజాలకుండుట యూహించి,

పోర్చుగీసుదేశస్థుడును, క్రైస్తవయోగియు నగు సెంట్ జేవియరు (St. Xavier) ను తన యొద్దకు రప్పించుకొని తన విపత్తును విన్నవించి సహాయమును వేడినట్టును, నం దుకు వల్లెయని యా మహామహు డెదిరించి వచ్చుచున్న బలము నెదుట-భారతమున యక్షప్రశ్నల కథయందు యుధి ష్ఠిరునికి తాటిచెట్టు పొడవుతో కానవచ్చినయక్షునివలె— తా నష్టమై నిల్వ నాశత్రుసైన్యములు ముందు సాగిరాలేక స్తబ్ధములై కట్టుబడి మరలెనట. ఆమ్మాద కేరళవర్మ యా క్రైస్తవసాధువు నాలింగనము చేసికొని తన కృతజ్ఞతను దెల్పి, దేశమెల్లెడల నాతని గొప్పతండ్రిగ భావించవలె నని ప్రకటించినట్టు గాథ యొకటి నేటికిని ఈ ప్రాంత ముల వినవచ్చుచున్నది. ఇ దెంతవరకు సత్యమో నిర్ణ యింపరానిది. అయినను తిరువాన్కూరు రాజ్యభాగమున రోమన్ క్యాథలిక్ (Roman Catholic) శాఖకుచేరిన క్రైస్త వుల సంఖ్యయు, వారి దేవాలయములును, నారాజ్యమున నేటికిని ఆమతసన్న్యాసుల కలవడు పూజ్యతయు, వారి మతమున కాప్రాంతమున గల వ్యాప్తియు పరికించి చూడ వానికి పై నుదహరించిన గాథవంటి కారణ మేదైన నుండునా యను ననుమానమున కెడము కల్గుచున్నది.

విఠలుని దిగ్విజయయాత్ర యింతటితో విరమించ లేదు. వాని బలములు తుదకు తిరువాన్కూరు ప్రాంత ముల జొరబడి, పశ్చిమతీరమున పోర్చుగీసువారి యాధీన మునకుండు ప్రాంతముల నాక్రమింప తొడరినది. అపుడు కేరళవర్మ వానితో సంధియత్నములు గావింప సమకట్టి యదే సెంట్ జ్జేవియర్ సాహాయ్యముతో రాయబార ములనడపెను.అంతలో ఉన్న కేరళవర్మ గతించి వాని యా రసుడు రామవర్మ పట్టమునకు రా సంభవించినది. ఈసంధి సమకూరుట ౧౫౮౭-వసంవత్సరమున,తిరునల్వేలియందు. అప్పటి కాయూరు తిరువాన్కూరు పాలనయం దుండెడిది. దానిని సామ్రాజ్యమునకు కానుకగ నొసగుట యప్పటి సంధిసమయములలో నొకటి. అది మొదలు తిరువాన్కూరు విజయనగరమునకు నేటిట కప్పములు చెల్లించుచుండ వలె ననుట కండవది. విఠలుని జన్మనక్షత్రమగు రోహిణీ పర్వకాలమున పుణ్యక్షేత్రమగు సుచీంద్రములో విష్ణు దేవాలయమున వానిపేర సర్చనల జరుపవలెనుట మూడ వది. ఈ సంగతి యచటి తామ్రశాసన మొకటి వెలయిం చును. రామరాజు విశ్వనాథునికి తిరుమణిదేశమును,అమర నాయకమణియు పారితోషికముగ నొసగి మన్నించుట యీసంధిసమయమందే. ఇదే విజయధాటియందు పశ్చిమ

సముద్రమందు నెలకొనియున్న పోర్చుగీసువారును వేదో యొకవిధముగ విజయనగరమున కల్పముగు కానుకల చెల్లింప సమ్మతించి యామూలమున సార్వభౌమత నంగీక రించినట్లు తెలియవచ్చుచున్నది.

మరల పది సంవత్సరములకు రామవర్మకు క్రైస్తవ సన్న్యాసులే తోడయినట్టును, వారి పూజాప్రార్థనలచే మాత్రమే విఠలుడు పరాజితు డైనట్టును గాథ మరియొకటి వినబడుచున్నది. కాని యిది యెంతవరకు సత్యమో నిర్ణ యించరాదు. కాని దక్షిణప్రాంతములందు ౧౫౭౨-వ సం వత్సరమునకు పిమ్మట విఠలుని యాధిపత్యము చెల్లుచు వచ్చినట్లు గుర్తులు కానరావు. ౧౫౭౬-వ సంవత్సరమున వీశ్వనాథుడును, వాని యనంతరము కొడుకు కృష్ణప్పనా యకుడును సింహళద్వీపమును చొచ్చి సామ్రాజ్యపు పాలి మేరల నావరకు విస్తరించినట్టును గుర్తులున్నవి.

గుణాచర్యము

విశ్వనాథుడు జీవించియుండగనే ౧౫౬౮-వ సంవత్సర ము జనవరి ౨౫ వ తేది కుమారుడు కృష్ణప్పకు పట్టముకట్టి పిమ్మట కొంతకాలమునకే స్వర్గస్థుడయ్యెను. ఈ రాజ న్యుడు మధురయే రాజధానిగ దక్షిణప్రాంతముల కొడ

యఁడై యేలిన సుమారు ముప్పదిసంవత్సరముల కాలము కావించిన కార్యసిద్ధి రామరాజు ప్రథమసంకల్పమును - సామ్రాజ్యాధికారమును కేంద్రీకరించుట-ఈడేర్చుటకు తరుగ తోడైనదనుట పైచరిత్రాంశములు తేటపరచును.

విశ్వనాథుఁడు రాజ్యతంత్రవేత్త. రాజ్యాంగనిర్మాణమం దారాజు తలపెట్టి సాధించిన పాళెగాండ్రపద్ధతి యాకాలపు టాదర్శముల యవధికి మించి ఫలవంతమై వెలసెను. ఏలుబడియందు విషమపరిస్థితులు పొడగట్టినపుడెల్ల వాని నపుడపుడె యంతరింపజేసి సామరస్యమును నెలకొల్పు కౌశలమందు దక్షుఁడు. తిరుచునాపల్లె, మధుర, తిరునల్వేలి మండలాంతముల ప్రవహించు జీవనదుల నూతగగొని, వ్యవసాయజలాధారముల విస్తరింపజేసి కృషిజీవిక నుద్ధరించిన మహోపకారి. ఈరాజన్యుని కాలములో ప్రజావృద్ధి హెచ్చుచు వచ్చెను. అనేకములగు క్రొత్తగ్రామముల నిర్మించినవాఁడు. విజయనగరమునుండి దుర్గాదేవి విగ్రహమును మధురకు కొనివచ్చి ప్రతిష్ఠించి యాదేవాలయమును విస్తరించెను. ఇప్పటి శ్రీరంగక్షేత్రములోని రంగనాథస్వామి దేవాలయమును విస్తరించి యభివృద్ధి చేసిన కీర్తి విశ్వనాథునిది. స్వర్ణపూజా పాత్రములు, లక్షల

కొలదినెలచేయు నాభరణములు దేవునికిసమర్పించినవాడు. ఇట్లు మధురలోని సుందరేశ్వర దేవాలయమునకు దానము లెన్నో చేసెను. తన రాజ్యమం దాయా చోట్ల క్రొత్తగ కట్టించిన దేవాలయములు, మండపములు ననేకములు. బ్రాహ్మణుల కగ్రహారముల నిర్మించి యొసగెను. పర మతసహన మీరాజన్యుని సొమ్ము. తాను జీవించి యున్నంతకాలము విజయనగరము ననుసరించి వర్తించిన సామ్రాజ్యసేవాధురంధరుడు. రామరాయనియందు భక్తియు నెయ్యమును తరుగక పెంచిన వినయగుణ సాంద్రుడు.

ఆరవ యధ్యాయము

సలకము తిమ్మరాజు

క. వినుఁ డుర్వీనయూత్మకుఁ డను
జనుఁ డుజ్జ్వలమైన సిరియు సద్విద్యయుఁ గ
ల్గిన నందు మెలఁగనేరక
చెనటి తెఱంగునకుఁ బొచ్చి చెడిపోవుఁ డుర్వి.

—భారతము, అర. మ. ష్టాశ్వాసము. ౧౯.

తిమ్మని చెల్లుబడి

అచ్యుతసార్వభౌముడు ౧౫౭౮-వ సంవత్సరమున పరమపదించినపిమ్మట రాజాంతఃపురమున చిక్కులు ప్రబలజొచ్చెను. పట్టమునకు రాదగిన యీరసుడు వేంకటాద్రి యుండెను. కాని యతడు బాలుడు. బయటి పరిస్థితుల సవరింప జూచుటయె గురిగా మెలగుచున్న రామరాజునకు నంతఃపురమున ప్రోగగుచున్న విషమపరిస్థితులు మనసునకు రావాయెనేమొ. సలకము తిమ్మరాజు కోశాధిపతి. వీడు అచ్యుతసార్వభౌముని తోడబుట్టువును పెండ్లాడెను. ఈ రెండు కారణములచే నచ్యుతునికాలమునన

వీనికి లోపలను బయటను చెల్లుబడియు, నధికారశక్తియు బలియుచువచ్చినవి. ఇంతకు నప్పటికి సింహాసనము నెక్కనున్న వేంకటాద్రి సొంతమేనల్లు డగుట తనప్రతిష్ఠకు మరింత ప్రోది నొసగెను. ఈ బలసంపత్తితో సలకము తిమ్మడు కొంతవరకైనను శమదమాదుల నలవరచియున్న నంతఃపురమున పరిస్థితులు విషమములై పరిణమించి యుండవు. అట్లుకాక వీనికి చిరుపిచ్చి యొకటి యని యింతకు ముందే సూచింపబడినది. రామరాజున కైనను తనయుదారకార్యదీక్షయం దంతఃపురమున నిట్టివ్యక్తిపై కన్నుంచి యుండవలె ననుట తోచదాయెగాబోలు. అట్లొకవేళ తోచి మొనసినను నపుడే భర్తను పోగొట్టుకొన్న యచ్యుతుని వితంతుసతిమనస్సు నొచ్చునేమో యనుసంకోచభయములు సహితము రామరాజును వెనుదీయ జేసియుండనోపు. ఇట్టి వాతావరణమం దశీతిపరుడైన సలకముతిమ్మనియెదలో పిల్లపాము పడగనెత్తనేర్చినట్లు రాజ్యకాంక్ష తలచూపెనన్న నిందాశ్చర్యమేమి? సామ్రాజ్యాధికారమంతయు నిరంకుశముగ చెల్లింపను వీని కవకాశముగల్గుట యనర్థములకు మూలమయ్యెను. రాజ్యకాంక్ష ముదిరి యధికారపు రుచి మరిగినవాడాయెను. బొక్కసపు ధనము నిచ్చవచ్చినట్లు

వెచ్చింపసాగెను. మంత్రివర్గమును, ననుచరులును తిమ్మని కెదురాడిన నేమి ప్రమాదమో యని భయపడ జొచ్చిరి. రాణివాసమున కృష్ణరాయని సతులు వెక్కసమంది యోర్వలేక భావి సార్వభౌముడగు వేంకటాద్రిని తిమ్మని బారినుండి తప్పించి సామ్రాజ్యపు కీర్తి ప్రతిష్ఠల మిగిలించు కొనుటకు లోలోపల నుపాయముల నూహింపసాగిరి. తల్లి వరదాంబికయె బిజాపురపు అదిల్షాకు రాయబారిచేత తనకొడుకును సింహాసన మెక్కించి నిల్పుపట్ల నమిత మైన ద్రవ్యము నిత్తునని సందేశము నంపెను. వాడు విజయనగరము చేరునంతలో సలకము తిమ్మనిచారు లెదురొక్కని ఎక్కుడు లంచమిచ్చి లోబరచు కొన్నందున వాడు బిజాపురమున కక్లే మరలినవాడాయెను.

వేంకటాద్రి పట్టాభిషేకము

వేంకటాద్రి పట్టాభిషేకశుభముహూర్త మాసన్న మాయెను. వానికి పట్టము కట్టిరో, లేదో, కృష్ణరాయల సతులు చిన్నాదేవియు, తిరుమలదేవియు నాతరుణమున సలకము తిమ్మని నిరంకుశత్వమున కడ్డుపెట్టి తమ యల్లుడగు నళియరామరాజును, నతని తమ్ముడగు తిరుమల రాయడును వేంకటునికి మంత్రులుగ నుండి రాజ్య భారము నిర్వహించవలె నని బాహాటముగ పట్టు

బట్టిరి. ఈవిప్లవము తిమ్మరాజు సహించలేడాయె. ఈ విషమస్థితిచే నంతఃపురమున నిరుకక్షు లయ్యెను. తిమ్మని ప్రతికక్షికి నాయకులగు రామరాజును, తిరుమలరాజును వానియనుచరులను ఉన్నవారి నున్నట్లు చెరగొనుటకై యీదుశ్శీలుడు పన్నుగడల జేయదొడగె. ఈ సన్న యెరిగి వారు తప్పించుకొని గుత్తి, పెనుగొండల దాపున తలదాచికొన నడచిరి. అనుచరులలో కొందరు వెవ్వేరు ప్రదేశములకు వెళ్లి స్వతంత్రించి వర్తింపజొచ్చిరి. ఈవర్గ మునకు సామ్రాజ్యమును విప్లవమునకు దేవలెననుట కాదు; వేంకటాద్రిని పదభ్రష్టుని జేయవలెననుటయు కాదు; సలకముతిమ్మని యుపద్రవమును నిరోధించవలె ననుటయే వారి గురి.

ఏడవ యధ్యాయము

వేంకటాద్రి (Venkata I)

కీ. తనయొప్పెదురఁ గన్నఁ దగిలి యెవ్వరి కైన
మలఁగి క్రమ్మఱఁ జూడవలయువాఁడు,
ఎన వర్తనము విన్న మునిజనంబులకైన
నలవరించికొనంగ వలయువాఁడు,
ఎన బంటుతన మాజిఁ గనిన మార్తురకైనఁ
బలుమాఱు నగ్గింపవలయువాఁడు,
ఎన వితరణకేళి వినినఁ గల్పకతరు
వ్రలకైనఁ జిల యూఁపనలయువాఁడు,

* * * *

—భారతము, విరాటపర్వము ద్వి ఆం.

వేంకటుని దిట్టతనము

వేంకటాద్రి పట్టమునకువచ్చినపుడు వాని వయస్సెం తయో నిర్ణయించుట కాధారములు చాలవు. విద్యా నికేతమనియు, లోకావనచతురుడనియు, రూపమున పుష్పబాణుడనియు నర్థమిచ్చు బిరుదికలు సదాశివుని కాలమునాటి కృష్ణాపురపు శాసనములందు కానవ

చ్చుచున్నవి. పరాక్రమవంతు డనుటకును సూచనలు లేకపోలేదు. తండ్రి యచ్యుతుడు సింహాసన మెక్కినపుడే వాని శీలసంపదయు, కార్యదక్షతయు చూచి మెచ్చి యూవరాజ్యపట్టాభిషిక్తునిగ జేసినట్లు వరదాంబికాపరిణయమున కనగలను. ఈ గ్రంథమును రచించిన విదుషీమణిపేరు తిరుమలాంబ. అచ్యుతుడు దక్షిణదిగ్విజయయాత్ర చేసిన మూడు సంవత్సరములకు సకుటుంబముగ కాంచీపురమునకు విజయముచేసినప్పుడు ఆతనిని, ఆతని రాణిని, వేంకటాద్రిని రక్షింప శ్రీవేంకటేశ్వరుని ప్రార్థించుటయే యీకృతికి చరమపద్యము. అచ్యుతుని రాణిపేరు వరదాంబిక. ఆమె వివాహచరిత్ర మిందు వర్ణించియుండుటచే నీ కృతికి వరదాంబికాపరిణయ మని పేరిడి అచ్యుతరాయల కంకితమొనర్చిన ట్లూహింప దగినది.

పెనుగొండ బాబయ్య యినాము

పెనుగొండ బాబా ఫకృద్దీన్ సమాధి-ఉత్సవ శ్రీకైంకర్యమునకు తొమ్మిదిగ్రామముల నినాముగ నొసగినవారు విజయనగరప్రభువు లని యింతకుముందు చెప్పబడి యున్నది. ఈ దానకర్త సాళ్వ నృసింహ సార్వభౌముడు. ఆనాటిశాసనము నష్టమయినందున నదా

శివుడును నాపెనుక అచ్యుతునికొడు కీవేంకటాద్రియు నాదానమును స్థిరపరచినట్లు తెలియుచున్నది. దీనికి సంబంధించిన ఇనామతీ రిజస్టరు ప్రతియొకటి అనంతపురపు కలెక్టరు కచేరియందు చూడనగును. దీని పదునొకండవ కలము దానకర్తపేరును, దానకాలమును గుర్తించు శీర్షిక కలది. ఆకలమున 'వీరవేంకట మహాదేవ లయ్య వారు A. D. 1538' అని వ్రాయబడియుండుట కనగును. అచ్యుతుడు మృతినొందినది ౧౫౩౭-వ సంవత్సరమున. అటుపిమ్మట కొంతకాలమునకే వేంకటాద్రి పట్టాభిషిక్తుడగుట. ఆధునిక చరిత్రకారులు ఈరాజన్యునికి ప్రథమవేంకటుడని (Venkata I) సంకేతనామము నిచ్చియున్నారు. ఈయాధారముల సమగ్రదృష్టితో తిలకించినపుడు పైయినామును స్థిరపరచిన వేంకటదేవుడును, అచ్యుతుని కొడుకు వేంకటాద్రిసార్వభౌముడును నొకడేయనుట స్ఫురించును. ఇది యటుండ ఇనాము గ్రామము లిప్పటి పెనుగొండకు సమీపమున నుండునవి. పెనుగొండ యువరాజునకు రాజధానియై చిరకాలము ఖ్యాతి గాంచియుండె ననుట జ్ఞాపక ముంచుకోదగినది. అచ్యుతుడు మృతుడగుట ౧౫౩౭-వ సంవత్సరమంటిని. దానకాలము ౧౫౩౮-వ సంవత్సరము. అనగా దానకాలమున నచ్యు

తుడు సజీవుడైయుండుటయు, దానకర్తయగు వేంకటు డిదివరకే యువరాజుగ పరిగణింప బడుటయు గమనించితి మేని, వేంకటాద్రి దానకాలమున యువరాజై పెనుగొండ యం దాధిపత్యము వహించియుండె ననుట సత్యమునకు దూరమైన యూహ కాదేమొ. వేంకటాద్రి సామ్రాజ్య దండమునే చేతబూని చక్రవర్తియై యేలినట్లు కడచిన సంవత్సరము రెండు శాసనములు దక్షిణ కన్నడపుజిల్లా ఉడిపి తాలూకు హందాడి యను గ్రామమున గాన నయ్యెను. ఈ చరిత్రాంశముల సమష్టిగ నాలోచించి నపుడు పట్టాభిషేకకాలమున వేంకటాద్రి యుక్తవయ స్కుడును వితరణశీలుడును ప్రజారంజకుడును నై విలసిల్లుచుండె ననవలసి యున్నది.

ఎనిమిదవ యధ్యాయము

సలకము తిమ్మనిచావు

* * * *

వృథాన్యార్థభం, గముగావించెదువార
లెన్నగా యెఱుంగక శక్యమే యేరికిక్

—భర్తృహరి.

వేంకటునిహత్య

వేంకటాద్రి సింహాసనమెక్కినపిదప దినదినము దిట్ట తనమునందును, సౌజన్యమునందును పెంపొందుచువచ్చుట సలకముతిమ్మని రాజ్యకాంక్షాసిద్ధికి హృదయకంటకమై పొల్చియుండనగును. పట్టమునకు వచ్చి యారునెల లయ్యె నోలేదో, పాపము! వేంకటాద్రి యున్నవా డున్నట్టు లే రోగములేకయే మృతుడగుట సంభవించినది. తిమ్మడే వేంకటాద్రిని గొంతుపిసికి చంపించె ననుఘోరవార్త సామ్రాజ్యమం దెల్లెడలు వ్యాపించెను. ఆకాలమున సమ కూముండి పరిస్థితుల గమనించుచువచ్చిన కొరియ (Corea) యను పోర్చుగీసుదేశస్థుడు ఈహత్యనుగూర్చి వ్రాసియు

న్నాడు. తన్నుమాత్రము మిగిలించుకొని తుళువనంశ మునంతయు నిర్మూలము చేయవలెననుట తిమ్మనిసంకల్ప మై పొడకట్టినది. సదాశివునితండ్రి రంగరాజును సహితము పరిమార్చెను. సదాశివుడును తిమ్మనిచేత జిక్కియంతరించవలసినవాడెట్లో తప్పించుకొనెను. ఘిర్షా సహితము వేంకటాద్రిని తనమేనమామ సలకముతిమ్మజీ గొంతుపిసికి చంపించినట్లు వ్రాసియున్నాడు. కర్నూలు జిల్లా మారకాపురమున చెన్న కేశవస్వామిదేవాలయపు గరుడమంటపముపై శిథిలమైన రాతివ్రాత యున్నది. దానిని శోధించి చదివిన సలకముతిమ్మడు రాజద్రోహియను ఘోరపుమాట యందు కననగును.

తిమ్మని దురాళి

ఇట్లు వేంకటాద్రిని పరిమార్చినపిమ్మట సలకము తిమ్మరాజు సింహాసనము నాక్రమించుకొని చండశాసనుడై లోకకంటకుడన ప్రబలెను. రాజధానియం దున్న రాజవంశ్యులు చేయునది లేక "అవశ్య మనుభోక్తవ్యం కృతం కర్మ శుభాశుభమ్" అనుధర్మమున కొంతకాలము సహించుచు వచ్చిరి. కాని తుదకు భరించలేక వానిపై ఫితూరి పన్నుగడలకు మొదలిడిరి. తిమ్మరాజీ రహస్యమును తెలిసినవాడై యేదోనెపమును గల్పించి మోస



అరియనాథమొదలియార్ స్తంభము

"అరియనాథమొదలియారు ఈనాయకునికి మంత్రిపుంగవుడై యీకార్య దీక్షలయందు కుడిభుజమో యన మెలగి మన్ననలందినవాడు." (౭౧ పుట.)

వైపు రాయబారులు పోతున్నారు

"వెనుకండ * * కోటల వశపఱచుకొని బలముల ప్రోగుజేసికొనునుండిరి.'

(౯౦ పుట.)

గించి వారిని తనయెదుటకు రప్పించి కొందరికండ్లను పొడిపించెను. మిగిలినవా రాగ్రహభయములతో తప్పించి కొని మరలి తిమ్మరాజు క్రౌర్యప్రద్ధతుల నాప సమకట్టిరి. కృష్ణరాయల రాణు లిరువురు నుత్తరమున నున్న బిజాపురపు సుల్తా్ అదిల్షాసహాయమును వేడి లోకకంటకుడైన యీ తిమ్మరాజు బారినుండి తప్పించుటకు లంచముగ విజయనగరపు సింహాసనమునైనను నాసుల్తానున కొప్పజెప్ప సాహసించుట విషాదకరము. ఈ పన్నుగడల సలకముతిమ్మ డెరిగి తానే ముందుగ నారులక్షల రొక్కమును, వెలగల పారితోషికములను అదిల్షాకు పంపి తనపక్షము సహాయమునకై వెడలిరా కబురు పంపెను. ఆసుల్తానుని కర్చువెచ్చములకై దినము నొక మూడులక్షలరొక్కము నిచ్చునదిగను, కార్యసిద్ధి గన్న పిదప తాను సుల్తానుకు సామంతుడై వర్తించునట్లును నొడంబడినవాడాయె. సుల్తా్ అభినవశల్యుడో యన నటించి, తనసేనానియగు అసద్ఖానుని మంత్రాలోచన గైకొని విజయనగరపు మహాద్వారము నిరాటంకముగ చేర, తిమ్మరాజు తనపరివారములతో వాని నెదుర్కొని స్వాగతమొసగి సింహాసనాధిష్ఠితునిగ జేసి తనకు మిగిలిన యాప్తవర్గములతో నేడుదినము లుత్సవముల సాగించెను.

రామరాజసన్నాహము

ఈనడుమ రాజధానిని విడిచిచన్న అళియరామరాయ తిరుమలరాయలును వారి యనుచరులును వెనుగొండ, ఆదవాని, గుత్తి, గండికోట, కర్నూలు, కోటల వశపర చుకొని బలముల ప్రోగుజేసుకొనుచుండిరి. రాజధాని యందు తిమ్మడు జరిగించిన ఘోరవైపరీత్యముల విని యందరును కలసి లోలోపల వాని మట్టగించ నెంచి తిమ్మ రాజున కొకజాబును వ్రాసి తాముచేసినది మహాపరాధ మనియు, అందుకై పశ్చాత్తప్తులైనట్లును మహమ్మదీయులు సామ్రాజ్యమునకు శత్రువు లైనందున రాజధాని లోపలికి తెచ్చి విడియించుకొనుట యనర్థదాయక మనియు, వారిని వెనుకకు మరలజేసినట్లయిన తాము విధేయులై వచ్చి తన్ను చేరుకొనునట్లును వినయమున విన్నవించుకొనిరి. ప్రతిపక్షులైనవారు తనకు వశులైరని నమ్మియో, లేక వారు సమీపించినతోడనే మోసమున వారిని విద లించ దలచియో, తిమ్మరాజు వారి విన్నపముల నంగీక రించి సుల్తాన్ అదిల్షాను పరివారములతో బిజాపురము నకు మరల బనిచెను. ఇట్లు సుల్తానుడు మరలు తరుణ మున తిమ్మడు రాజ్యపు బొక్కసమునుండి ఏబదిలక్షల రొక్కమును, పండ్రెండు మదపుటేనుగులను, కొన్ని

తురగరాజములను, ఇక నేవేవియో కానుకలుగ నొస గెను.

ఆత్మహత్య

అదిల్షా సైన్యముతో విజయనగరమునుండి తిరిగి తిరుగునంతలో రామరాజును, వాని యనుచరులును తా మదివరకు గూర్చుకొన్న బలములతో రాజధాని రభసమున ప్రవేశించి వేంకటాద్రిని పరిమార్చిన ఘోర కృత్యమునకై తిమ్మరాజును తెగటార్చి కసితీర్చుకొనుట కుద్యుక్తు లైరి. ఈ సమయమున నుభయపక్షములవారికి యుద్ధమే జరిగినట్లు రామరాజీయము, నరసభూపాలీయము, స్వరమేళకళానిధి యనుగ్రంథములు సూచించుచున్నవి. కాని, ఫెరిష్టాయైనను, అపు డుండిచూచిన పోర్చుగీసుదేశస్థుడు కొరియా యైనను ప్రాసియుంచిన ప్రాతలం దిరుపక్షములవారికి పోరు జరిగినట్లు లగుపడదు. తిమ్మనియాప్తులకు అళియరామరాజు లంచమిచ్చి వారిని తన పక్షమున త్రిప్పికొని యుండనోపు. మారకాపురపుశాసనమున రామరాజే సలకముతిమ్మరాజును చంపి, రాజధానిని వశపరచుకొన్నట్లు ప్రాయబడియున్నది. అయినను నాకాలమున తిమ్మనిచావును గూర్చి పరిపరివిధముల లోకు లాడికొనిరి. అళియరామ

రాజే యీరాజద్రోహిని చేతులార చంపినట్లు నను చరిత్ర, నరసభూపాలీయ గ్రంథములు తెలుపును. హండే అనంతపురపు కథల చదివితిమేని తిమ్మడు పోరి చచ్చినట్లు విశదమగుచున్నది. ఫెరిష్టా వ్రాసియున్నక్రమమున సత్యము హెచ్చుగనుండునేమో? ఆవ్రాత యిట్లున్నది: తిమ్మరాజు తన్ను ప్రతిపక్షులు మోసగించిననంగతి తెలిసినవాడై నగరున దాచికొని తలుపు బిగించుకొనెను. భయసంత్రాసముల కున్మాద మాసన్నమాయె. నగరునందు గుట్టములయు, యేనుగులయు కండ్లను పొడిపించి తోకలను కోయించెను. అనూచానముగ రాజాంతఃపురపు బొక్కసమున ప్రోగైయుండిన ముత్యములు, పచ్చలు, కెంపులు, వజ్రములు, ఇతరమాణిక్యములును బరువైన తిరుగండ్ల నడుమ పోసి, పిండిచేసి నేలయంతయు చల్లించెను. తుదకు తనగదియందు స్తంభమునకు ఖడ్గమొకదానిని సంధించి దానిమొన తనవక్షమున తాకి వెనుక వీపున పెడలునంతటి రభసమున పొడుచుకొని శత్రువులు నగరున ప్రవేశించుటకు ముందే యసువులబాసి చన్నవాడయ్యెను. కొరియా వ్రాతయు యీవివరమునకు సరిపోవుచున్నది.

చచ్చినను విజయనగరమున రాజై చావవలె ననుట తిమ్మనిసంకల్ప మై యుండెననియు కన్పరచియున్నాడు.

రామరాజుకార్యసిద్ధి

ఈ శుభవార్త విన్నతోడనే కృష్ణరాయలరాణి లిపువురు రాజధానిని రామరాయ తిరుమలరాయాదుల స్వాధీన పరచవలసినదిగ యనుజ్ఞనొసగ సామ్రాజ్యమునకు మోక్షము నాపాదించిన మహోపకారియని రామరాజునకు స్వాగత మొసగిరి. ఇట్లు దేశద్రోహియగు సలకము తిమ్మని పరిమార్చి కర్ణాటరాజ్యము నుద్ధరించినందుకు స్వర్గమున విద్యాధరులే వీణెలెత్తి శ్రుతిగూర్చి వాయించుచు స్తుతియించినట్లు రెండవ వేంకటపతి (Venkata II) వ్రాయించిన మంగళంపాడు శాసనము ప్రకటించుచున్నది.

తొమ్మిదవ యధ్యాయము

సదాశివుడు

క. బాలుఁ డొక్కతాస్తు ర్ఁ డబలుం
డాలంబు తెఱంగు నెఱుఁగఁ డిరుల జయింపఁ
జాలునె నిశాటపికటా
ధీలాకారములఁ జూచి భీర్ణులకున్నే!

—భాస్కరరామాయణము. బాలకాండము ౧౮౨.

రామరాయని స్వార్థరాహిత్యము

రామరాజు పూనిన దేశోద్ధరణకీర్తికు సలకముతిమ్మని సంహార మంకురార్పణమాత్ర మనజెల్లును. ఈసమయ మున నారాజన్యుడు విజయనగరసింహాసనమును తానే యధిష్ఠింపకోరియుండిన,తన బాహుపరాక్రమకీర్తి లటుం డ, నంతఃపురమున కృష్ణరాయనిసతులును, తక్కిన బంధు వర్గమును నడ్డులేక యీపనికి సమ్మతించియుందురు. ఈ ధీరోదాత్తునిసంకల్పము తుళువవంశమునకు సామ్రాజ్య మును మిగిలించవలెననుటయే కాని స్వార్థము కలవైనను తోచినది కాదు. అది కారణముగనే యీరాజన్యుడు

తిమ్మనిబారికితప్పి గుత్తికోటయందు తలదాచికొనియున్న సదాశివుని తెచ్చి సింహాసనము నెక్కించుటకై భక్తిము చేతబూని బయలువెడలుట. సలకముతిమ్మరాజు వేంకటాద్రినిచంపి సింహాసనమును తా నాక్రమించుకొని తన విరోధినగ్గముకండ్లు పెరికించినసమయమున తప్పించుకొని పోయినట్టి రామరాజు పరివారమునం దున్నవారిలో సదాశివుడును, వీనిజ్యేష్ఠుడును తుళువవంశపువారై మిగిలి యుండినవారు. సదాశివునితండ్రిపేరు రంగరాజు. ఇతనికి రంగాజీతీంద్రుడనియు పేరు. కృష్ణరాయలకు సవతితల్లి కొమరుకు; అచ్యుతునికి తమ్ముడు. వీనినే సలకముతిమ్మడు వేంకటాద్రితోపాటు పరిమార్చుట. తిమ్మడు విజయనగరమున సింహాసనము నాక్రమించుకొన్నను దానిని సరకు గొనక రామరాయప్రభృతులు సదాశివునికన్న పెద్దవానికి తిరుపతి వేంకటేశ్వరునిసన్నిధియందు బాహాటముగ సామ్రాజ్యపట్టాభిషేకమును గావించిరి. కొంతకాలము నకు వాని కున్మాదము పొడసూప నదేతిరుపతియందు తమ్ముడు సదాశివునికి పదిమూడవయేట పట్టము గట్టబడెను. ఆకారణమున తిమ్మని రాజ్యమునుండి వెడలించుకర్చువెచ్చములకై తిరుపతి వేంకటేశ్వరుని బొక్కసమునుండి నూతనచక్రవర్తి యగు సదాశివునిచేర విశేష

ద్రవ్యము కానుకగ నొసగబడినది. తిరుపతిక్షేత్ర బ్రాహ్మణవర్గము నూగుగంతయెద్దులు మోయునంత బంగారునాణెముల నా సదాశివచక్రవర్తికి సమర్పించి నదియు నపుడే. ఈసాధనసామగ్రితోనే రామరాజు తిమ్మనిపై దాడివెడలుట. తిరుగుమార్గమున సదాశివుని గుత్తికోటలో దిగవిడచి వచ్చినదియు నపుడే. అక్కడ నుండియే రెండవసారి విజయనగరమున పట్టము కట్టుట కొరకు సలకముతిమ్మని తెగటార్చినపిదప సదాశివుని గుత్తి నుండి తేబూనుటకై రామరాయడు ప్రయాణమగుట.

సదాశివుని పట్టాభిషేకము

ఈ రాయని పట్టాభిషేకమహోత్సవము రెండవసారి రామరా జెదుటనిల్చి విజయనగరమునసే మహావైభవముతో జరిపించెను. ఆశుభసమయమున సింహాసనము వెనుక నిల్చి సదాశివుని కిరీటముపై శ్వేతచ్ఛత్రమును చేబూనినవా డారాజు. ఈయుత్సవమును కనులార గాంచి, తమకృష్ణకీటీంద్రునివంశమువాడు మరల సింహాసనము నలంకరించుట కారణముగ ప్రజలు నేలరాల్చిన యానంద బాష్పములతో సదాశివునితోపాటు భూదేవికిసహిత మభిషేకమయ్యెనా యనుతీరున నాకాలపుకవులు వర్ణించి యున్నవారు. అప్పటికి సదాశివుడు బాలుడు. కొరియా

ప్రాపిన చానినిబట్టి చూడ వానికి వయస్సు అప్పటికి పదునారేండులు. రామరాజుతమ్ము లిరువురు తిరుమల వేంకటాద్రులును, వేంకటేశ్వరరాజును, నంద్యాల తిమ్మ దేవుడును సదాశివుని యమాత్యులై రాజ్యపాలనమునకు దొడరిరి. అదిమొదలు సదాశివుడు వీరప్రతాపకరారి సాళువవీరసదాశివరాయ దేవమహారాయ అను బిరుదా వళితో విజయనగరసామ్రాజ్యమునకు చక్రవర్తియై

్రమం దెల్లెడలు పరిగణింపబడుచువచ్చెను. ఈశుభ వార్తను సామ్రాజ్యమునందు దిక్కు-దిక్కులనుచాటి నట్లు శాసనములు ప్రకటించుచున్నవి. ఇదియంతయు జరుగుట గుఱ్ఱ-వ సంవత్సరపుటుత్తరార్ధమునందు.

రాజ్యాంగరచన

సదాశివ చక్రవర్తి బాల్యావస్థయం దున్న కారణమున రామరాజే ప్రతినిధి (Regent) యయి రాజ్యభారమును వహించెనని వేరుగ చెప్ప నవసర ముండదు. రమారమి ఎనిమిది సంవత్సరములకాలము ఏలుబడినంతయు రామ రాజు జరుపుచువచ్చినది సదాశివునిపేరనే. కార్యభారముల విభజించి ఆయాప్రాంతములకు తగినవారిని నియమించుట యందు రామరాయని నేరుపు శ్లాఘ్యమైనది. ఉదయ

గిరికోట యుత్తరమున దక్కన్ మహమ్మదీయులకు సన్నిహితమై యున్నందుచే నాప్రాంతములకు తిరుమలరాయ డధినాథుడుగ నుండ నియమింపబడెను. మరి యొకసోదరుడు వేంకటాద్రి సామ్రాజ్యపు బొక్కసమునకు కర్తయై కొన్నాలు తన ప్రధానపట్టణముగ నెలకొని యేలుచుండెను. సదాశివుడు పట్టమునకు వచ్చిన యచిరకాలమునే రామరాజు బిజాపురపు సుల్తానుపై దండెత్తసమయ మేర్పడినది.

విప్లవనిరోధము

ఈ తరుణమున ననుచరవర్గములోని రాజన్యులు కొందరు రామరాజు సమయస్ఫూర్తి దిట్టతనముల చండశాసనమని భ్రమించి యోర్వలేనివారై తన యధికారపదవిని పదలుకొనవలసినదనియు, నాస్థానమున మరియొకని నెన్నుకోవలెననియు బాహాటముగ నా రాయని ప్రతిఘటింప తలపెట్టిరి. ఇందుకు రామరాజు సమ్మతి నటించి, వా రందరును మరల ఎన్నికనెప మున నగరు ప్రవేశించినపుడు ఆ పక్షవర్గముచే తలుపులు మూయించి విప్లవకారులైన కొందరిని తెగటార్చియు, మరికొందరి కాలుచేతులు నరికించియు, ఇక కొందరిని కండ్లు పొడిపించియు తిరుగుబాటు పేరుమాయునట్లు

చేసి తన దిట్టతనమును ప్రకటించెను. విప్లవబీజము నడుగంటజేయుట కీ ప్రతీకారము చాలదని కాబోలు సదాశివునినే చెరయం దునిచినదియు నపుడే. ఇదియుం తయు జరుగుట ౧౫౫౦-౫౭ సంవత్సరముల నడుమ. అదిమొదలు ఏలుబడి పనులన్నియు మునుపటివలె సదాశివునిపేర మాత్రమేగాక యుభయులుచేరి నిర్వహించు చుండినట్లు అటుపిమ్మటి శాసనములు ప్రకటించుచున్నవి. సదాశివుని నిర్బంధమున నునిచినను సార్వభౌమపదవి యతనిదే యని ప్రజలకు ప్రకాశింపజేయుటకో యన నేటేట వారికి సదాశివునిదర్శన మబ్బజేయుచుండెను. ఇట్లుసార్వభౌమునే చెరయందుంచినందున దుడుకు తమ్ములగు తిరుమలవేంకటాద్రులకే వెగటయిఖోచి అన్న రామరాజుపై తిరుగబడి వర్తింప మొనసిరి.

తమ్ములు ధిక్కరించుట

ఉత్తరమున బిజాపుర-అహమద్‌నగర సుల్తానులకు స్పర్ధగలిగి బిజాపురపు సుల్తాను రామరాజుసహాయమును వేడ, రామరాజు తనసైన్యములతో రాజధాని వదలి వెళ్ళవలసిన తరుణ మేర్పడెను. ఆసమయమున నాదవాని రాజ్యభాగ మిద్దరుసహోదరుల పాలనయం దుండ, అన్న విజయనగరమున లేనిది కనుగొని యుద్వృత్తులై యాశ్ర

యాధిపత్యమును ధిక్కరించి వర్తింపమొదలిడిరి. రామరాజు నగరమునకు మరలివచ్చినపు డీ యుదంతము నెరిగి తమ్ముల ననునయించుచు జాబు వ్రాసిపంపెను. దానిని వారు సరకుసేయక ప్రతిఘటనకు మొనసినవారైరి. వేరువిధముగ వాని నణచుట రామరాజున కలవడదాయె. విధిలేక గోలకొండసుల్తానునకు రాయబారుల నంపి సహాయముకోర ఇబ్రహీం కుతుబ్షా కాబూల్ఖాన్ అను సేనానితో నారువేల పదాతిబలము నంపెను. ఆసైన్య మాదవానికోటను ముట్టడించి ఆరునెలలు జరుగువేళకు కోటలోని తిరుమల వేంకటాద్రుల ప్రతిబలముల కాహార పదార్థములు తగ్గజొచ్చె. అపుడు తమ్ములిద్దరు రామరాజు శరణువేడి విజయనగరమునకు విధేయవిన్నపముల నంపుకొనిరి. అన్న వారిని మన్నించి చేరదీసెను.

వారియనునయము

కాబూల్ఖాను డుచితమగు పారితోషికములతో గోలకొండకు మరలి ఇబ్రహింకుతుబ్షా మన్ననల నంది ఐనుల్ముల్క్ అను బిరుదమును బడసెను. తమ్ముల యీదుడుకు రామరాజు తలపించుట యన నాశ్చర్యమే. తన రాజ్యతంత్ర రచనయందు తనపక్షము బలయుతమై యుండవలెననుట మొదటినుండి యీభూపాలుని సంక

ల్పము. బాహుపరాక్రమమున తనకు భీమార్జునులనుబోలు తమ్ముల వివేకము మాని యెడబాటు చేసుకొన్న యెడల ముందు సామ్రాజ్యోద్ధరణమునకై మిగిలించియుంచుకో వలసిన వారి శక్తిసంపన్నతను గోల్పోనటయెగాక తన బుద్ధిబాహుబలముల వారి నెదిరించుచుండుట యందే చాలభాగము వెచ్చింపవలెనను దూరాలోచనయు నీస మయస్ఫూర్తి కెక్కమిచ్చి యుండనోపు. అంతకన్న ప్రమా దమైనకారణము తనతమ్ముల నెదిరించుటకై మహమ్మ దీయుల సాహాయ్యమును వేడి వారిదాక్షిణ్యమునకులోనై యుండవలయుటయు నగునేమొ. తన దూరదృష్టియందు తానే సింహాసనము నెక్కి సామ్రాజ్యదండమును చేత బూని నిర్వహించవలసినదినము సమీపించుచున్న దనుట తన యింగితజ్ఞతచే ముందుగ గుర్తించియున్నట్టును భావి పరిస్థితులు సూచించును. ఈసమయమున వారిని తమించి చేరదీసినకారణముననే వేంకటాద్రి తిరువైయూరు ప్రధాన పట్టణముగ చోళరాజ్య ప్రాంతములందును, తిరుమలుడు సామ్రాజ్య మెల్లెడలను, ప్రభుత్వభారమును వహించి అన్నకు విశ్రాంతి గూర్పగల్గిరి. ఇట్లు తన యాప్తబంధు వుల వారివారికి తగిన యధికారముల నొసగి దిట్టపర చుట యపుడే.

ఏలుబడి విధానం

రాజ్యపుట్టుబడాయ భోగములను నిర్ణయించి రాబట్టు కొనుటయందు ప్రజలకు బాధలేక, బరువుకాక, నొప్పి నీయని పద్ధతులు,

క. పరుసవేదనము మెయి నరిగొనఁ
జొరఁదిగ నిది పాదుగనుగోయుచొప్పు విను పా
ల్గురియించుకొనఁ బలంచిన
నరయవలదె గోవుఁ బ్రజయు నట్టిటి యధిపా!

౨. కోరి తోటవాఁడు కుసుమస్తబంబులు
గోయునటుల రాజు గొనఁగవలయు
నప్పనములు నజీకి యంగారములు నేయు
భంగియైన భూమి పాడు గాదె.

—భారతము. శాంతిపర్వము, ద్వి. ఆ.

అను ధర్మము ననుసరించి కృష్ణాచ్యుతుల కాలమునసే సవరించి దిట్టపరచినవాడు రామరాజు. ఆయనప్రతాప శక్తుల నెరిగియే ఆయారాష్ట్రముల నాయకులు తమ తమకప్పముల రాజధానికి క్రమముగ చెల్లించుచుండిరి. అది కారణముగ తాను ౧౫౬౨-౬3 సంవత్సరమున స్వయముగ సింహాసనమెక్కుట తటస్థించినపుడు సామ్రాజ్యపు బొక్కసమందు ద్రవ్యము పుష్కలముగ నుండెను.

పవిత్ర క్షేత్రములపెంపు

సదాశివుడు పట్టమునకు వచ్చినదిమొదలు రాజ్యములోని దేవాదాయముల సవరించి నెలకొల్పుటయె కాక జీర్ణములైపడియున్న గుళ్లు గోపురముల నుద్ధరించిన కీర్తి రామరాయనిది. నల్ల చెరువులోని భైరవుని దేవాలయము ౧౫౭౮-వ సంవత్సరమున జీర్ణోద్ధారమగుట మచ్చునకొక దృష్టాంతము మారకాపురమున చెన్న కేశవస్వామికి గ్రామ మొకదానిని దేవాదాయముగ నివేదించుటయు నపుడే. తాటిపత్రి తిరువేంగడనాథునికి పెమ్మసామినాయని యూరసుడు చిన్నతిమ్మానాయడు ఎనుమలచింతలగ్రామ మును దేవాదాయముగ నొసగినది యిట్టిదానములకు మరియొకమచ్చుగ నైకొనవచ్చును. చక్రవర్తులును, సామంతులును నీభాగమందు ప్రకాశింపజేయుచు వచ్చిన శ్రద్ధాభక్తులు ఆయాప్రాంతముల ప్రజలు మేల్బంతిగా నైకొని చేసినదానధర్మము లెన్నియో. వీని కాధార మైన తామ్రశిలాశాసనము లనేకములు దేశమం దక్కడక్కడ నిప్పటికిని కనబడుచున్నవి. దక్షిణమున విశ్వనాథుడు దేవాలయముల వృద్ధిగావించిన వివర మింతకుముందు సూచింపబడినది.

మంగలులమన్ననలు

సదాశివుడు సింహాసనము నధిష్ఠించినకాలమున మంగలివారికి కలిసివచ్చిన యోగము మఱేకులమువారును కానరైరి. ఆకాలమున ఈకులమువారిలో మంగల తిమ్మోజ కొండోజ అను పేరుగలవాడు తనకసబుసం దెత్తినచెయ్యి. రామరాజు గడ్డమును గొరుగుటయందు కౌశల్యమునందినవాడట. కొండోజ వీనిసంక్షిప్తనామాంతరము. వీనిపనితనమందు రామరాయనికి గలమెప్పు సదాశివసార్వభౌముని సమాగమమే వానికి లభించుటకు మూలమై కులముకులమే యారాయని యభిమానము గడించుటకు పొసగెనందురు. ఇదికారణముగ సంతవర కాకులమువారు రాజ్యమెల్లెడల చెల్లించుచువచ్చిన పన్నులన్నియు నొక్కసారిగ రాజశాసనముచే ౧౫౫౭-వ సంవత్సరమున నివర్తింపబడెను. మైసూరు చిత్రదుర్గమండలమందు రామరాయ డిట్టిశాసనము నొక్కదానిని ౧౫౭౬-వ సంవత్సరమున రాత్రివ్రాతగ చెక్కించి యుండుట నేటికిని కనగును. ఇట్టి రాజశాసనముల ప్రతిభచే సామ్రాజ్యమున దిక్కుదిక్కుల నుండు సామంతనాయకులనేకులు మంగలుల మానితుల చేయుచుండిరి.

రాజ్యంగ్రుబిరువు

దేశకంటకుడైన సలకము తిమ్మని తెగటార్చిన యుదంతము దశదిశలు వ్రాకి రామరాయని తేజఃప్రతాపము లెల్లెడల వర్ధించెను. అంతకుముందే ఒరిస్సారాజు విజయనగరమునకు లోనైయున్న వాడు.అదివరకు విజయనగరమన్న సంతంత మాత్రముగ కనుగొనుచు కూపకూర్మములై స్వతంత్రించివర్తిల్లుచుండిన చిన్నచిన్న భూపతుల నణేకుల రామరాయని కీర్తిప్రతాపము లావరించి వారిని సామ్రాజ్యపరిధియందు వలయించినవి. ఇక పడమటితట్టు గోవామొదలు మంగళూరివరకు వ్యాపించిన ప్రాంతములును, కర్ణాటక మనుపేరు గాంచిన యిప్పటి మైసూరురాష్ట్రపరిసరములును అదేతీరున సామ్రాజ్యమునకు వలయించిపెట్టినకీర్తి రామరాయనిది. కెళది వంశపు సదాశివనాయకుడనువీరుని యిప్పటి శివమొగ్గ (Shimoga) ప్రాంతములకంపి యచట చంద్రగుత్తియను నూర నెలకొనియేలుచున్న నిషాదవర్గమును జయింపజేసినది రామరాజే. ఈకర్ణాటరాజ్యభాగమున కపుడు రాజధానియై పరగిన పట్టణమునకు "అగర" యనిపేరు. ఈ అగూరి సీరామరాజు పాలించుచున్నట్టు శాసన మొకటి యిప్ప

టికిని కనగను. సామ్రాజ్యప్రతిభ సింహళమువరకును వ్యాపింపజేసినవారు విశ్వనాథుడును, వానియూరసుడు కృష్ణప్పయు ననుట యింతకుముందే సూచింపబడినది. వారి కార్యసిద్ధికి రామరాజు మూలమనుట మరల చెప్పట యనవసరము.

పదియవ యధ్యాయము

విదేశ సంపర్కము

తే. సింధురమహాశ్వముఖ్యము ల్చేర్చు దొల
దీవి నిణిజుల హళ్ళుసర్దృహాములు పురిఁ
గొలువుఁ దేజంబు వెల మేలుగలుగఁ బ్రాఁతి
వారిఁగాఁ జేయు నరి నవి చేరకుండ.

—ఆముక్తమాల్యద.

ఇక పోర్చుగీసువారియెడల రామరాజు సల్పుచువచ్చిన వ్యవహారవర్తనలక్రమము దెలుపకున్న నీయుదంతము కుంటువడును. వారి దేశమున ప్రవేశించి వ్యాపించిన కథ పూర్వార్ధమున కొంత వివరించుట యీ సమయమున యుక్తమై యుండునేమొ.

పోర్చుగీసువారిప్రవేశము

డాక్ ఫ్రాన్సిస్కో అల్మెడా (Don Francisco Almeda) అనువాడు ఈదేశమునకు వచ్చిన గవర్నరులలో మొట్టమొదటివాడు. పశ్చిమసముద్రమున గోవా (Goa) పట్టణము విజయనగరమున కధీనమై యుండి బిజాపురపు

సుల్తాను యూసఫ్ అదిల్షాచే నాక్రమింపబడెను. ఆకాల ముస మరల దానిని సాధించుకొనుటకై విజయనగరము నుండి పంపబడిన యోధునిపేరు తిమ్మోజ. వీడు విజయ నగరపు యుద్ధనావల కధిపతి. ఈనావలబొ రొక్కటి యా కాలమున పశ్చిమసముద్రమం దుంపబడియుండెను. వీని బలముగొని గోవాపట్టణమును మరల సామ్రాజ్యముకు సాధించవలె ననుట వానియప్పటి సంకల్పము. అపుడే అనగా ౧౫౦౭-వ సంవత్సరమున తిమ్మోజ పోర్చుగల్ గవర్నరు ఆల్‌మెడాకు పరిచయమగుట. ఇట్లుండ ౧౫౧౦-వ సంవత్సరమున బిజాపురపుసుల్తా అదిల్షా మృతుడయ్యెను. వానిపిమ్మట బిజాపురపు గద్దెనెక్కిన బొరసుడగు అదిల్షాకు బాల్యము. అప్పటికి ఇండియా యందు పోర్చుగీసువారి నాస్త్రముల కన్నిటికిని రాజ ప్రతినిధిగ నున్న వాడు ఆల్‌ఫ్రాజో డి ఆల్‌బుకర్క్ (Alfunzo De Albu-qurque). తిమ్మోజ వీని నాశ్రయించి గోవాను ముట్టడింప పురికొల్పిన కారణమున నానగరము పోర్చుగీసువారికి లభించుట సంభవించినది. అదిమొదలే విజయనగరమునకు పోర్చుగీసువారి సఖ్యము ఆరంభ మగుట.

గుఱ్ఱముల బేరము

గోవా పోర్చుగీసువారి స్వాధీనముకాకముందే వారు విజయనగరమునకు రాయబార మంపియుండిరి. కళ్ళికోట రాజు పోర్చుగీసువారితో నంతకుముందు చేసికొన్న యొడంబడికకు భంగముకావించుకొని యుండెనట. ఆ శత్రుత్వకారణమున కళ్ళికోటను ముట్టడింప సమకట్టి యందుకై విజయనగరపు సహాయమును వేడుట కయియే ఈ రాయబారము వెడలుట. ఆసమయమునందే అరేబియా ఓర్మస్ (Ormuss) దేశపు గుఱ్ఱములను చేకూర్చి యిచ్చు చుండవలెనని పోర్చుగీసువారు కృష్ణరాయలతో నొడంబడిరి. మహమ్మదీయులపై విజయనగరమందు యుద్ధము నకు సన్నాహము జరుగుచుండినపుడే ఆగుఱ్ఱములలో నేపెగాని బీజాపురపుసుల్తానుల కంపకూడ దనుట మరి యొక పరతు. ఈ యొడబాటుభయులసఖ్యము బలపడు టకు సహకారియై వెలసెను.

పారితోషికము

కృష్ణరాయడు మహమ్మదీయులతో పోరిన రాయచూరుయుద్ధమందు పోర్చుగీసువారి సైన్యములు రాయని పక్షమున చేరి జయ మాపాదింపజేయుటకీ సఖ్యమే మూల

మనుట వేఱుగ జెప్ప నవసరముండదు. ఈయుపకార మున కయిదే కృష్ణరాయడిపుడు సాల్‌సెట్ అను పేటతో బరిగు ద్వీపప్రదేశముల సంపూర్ణముగ పోర్చుగీసువారికి పారితోషికముగ నొసగుట. ఈయంశ ముభయుల మైత్రిని ఇంకను బలపరచినది.

పోర్చుగీసుల దుఃఖము

1528-వ సంవత్సరమున కృష్ణరాయ లుతరించిన పిమ్మట ఈ సఖ్యమునకు చ్యుతి యాసన్నమాయెను. 1529-వ సంవత్సరమున పోర్చుగీసువాడు పైయొడబాటును లక్ష్యమందుంచక స్వార్థమును పాటింప సమకట్టెను. అప్పటి గవర్నరు మార్టిన్ డి సూజ (Martin De Souza) అనువాడు సలుబదియైదు యుద్ధనావల సైన్యమును, ఇరువదియేడు సైన్యాధిపతులను కూర్చి సముద్రతీరమున కంపెను. అక్కడినుండి దండువెడలి తిరుపతిక్షేత్రమును పైబడియచట వేంకటేశుని ధనరాసుల కొల్లగొట్టవలెనుట వానిసంకల్పము. విజయనగరమున సీవన్నగడ వార్త తెలియవచ్చెగాబోలు, శత్రువుల నెదిరించి క్షేత్రమును కాపాడుటకై తగినబలముల నాయత్తము చేయ పోర్చుగీసుగవర్నరు దానినెరిగి యాసంకల్పము మానుకొని

తుదకు తిరువాన్కూరు ప్రాంతములకు వెళ్ళి యచట దేవాలయముల కొన్నిటిపైబడి దోచుకొనెను.

మరల సంధి

ఇట్లుండగా ౧౫౭౬-వ సంవత్సరమున నుభయపక్షములవారును మరల జతపట్టుకొనిరి. మహమ్మదీయేతరులగు రామరాజు గారందరి కొందరు రాజన్యుల తోడుగొని గోవాకు రాయబారమును పంపి సంధిసమయములు నిర్ణయించుకొనెను. పోర్చుగీసువారు ఎడతెగక విజయనగరపక్షమునకే నిలిచి సమయము చొనగినపుడు బీజాపూరు సుల్తానుపై యుద్ధమునకు సన్నద్ధులై యుండుటను, సైన్యమునకు కావలసిన గుఱ్ఱములను పోర్చుగీసువారు విజయనగరమునకు మాత్రమే సేకరించి యిచ్చుటను, విజయనగరమునుండి వ్యాపారమునకు మెగుమతి యగు సరకంతయు పోర్చుగీసువారి దేవులకే సాగించవలెనుటయు యీ సంధిసమయములలోనివి. దీనినే మరల ౧౫౭౮-వ సంవత్సరమున నుభయపక్షములవారును స్థిరపరచుకొనిరి. ఈ పన్నుగడయంతయు రామరాజు దూరదృష్టిని ప్రకటించుచున్నది. దక్కని మహమ్మదీయులతో పోరు తప్పదనుట మున్ముందుగ నెరిగినవాడై యుండె గాబోలు.

పోర్చుగీసుల వ్యాపకము

ఏసుక్రీస్తుయొక్క పన్నిద్దరు అనుచరులలో నొకడైన థామస్ (St Thomas) మద్రాసు మైలాపురమున కనతి దూరమున ౧౫౨౨-వ సంవత్సరమందు పొడకట్టినట్లు కల్పించుకొని యూనెపమున పోర్చుగీసువారు ఆపరిసరపు సముద్రతీరమున సెంతోమ్ (San Thome) అను నూరు నొకదానిని తమవారివసతికై సుందరముగ కట్టుకొన్న వారైరి. ఆపట్టణపుపట్టు రాజ్యపుపోలిమేరలోనిది. ఆపురి మును నిర్మించుట కపుడు వారు ప్రకాశించిన కారణము తమకు పవిత్రక్షేత్ర మనుటతోకూడ తూర్పుసముద్రతీరి వాసులగు స్వదేశస్థులతో సంపర్కము తిన్నగ సాగించుటయునిరి. లోపలిసంకల్ప మంతకుమించినదై తమదేశ మునకును ఇండియాకును ఓడవర్తకములకై రేవుకు తగిన చోటు వెతకికొనుటయెకాక కాలక్రమమున సందుదొరికినే నేని యుద్ధపునావలను తెచ్చుకొనుటయు, వారిలోపలిసన్నాహమై యుండి యుండనోపు. ఇప్పటి మైలాపురము నానుకొనియుండు పురభాగమే యూ 'సెం తోం.'

వారిదురుకు నరికట్టుట

పోర్చుగీసు క్రైస్తవమతాచార్యులు సెం తోమునకే కాక దక్షిణమున తంజావూరుజిల్లా నాగపట్టణమందును

చిరకాలముగ నెలకొనియుండి యనేకములైన హిందూ దేవాలయములు పడగొట్టి వాని స్థానమున తమ గుళ్లను కట్టుచువచ్చిరి. జెసూయిట్సు (Jesuits) అను మరియొక వర్గ క్రైస్తవులును అట్లే మొనసి యీ ప్రాంతములు మెల్ల మెల్లగ వ్యాపింపజొచ్చినదియు నపుడే. అక్కడి బ్రాహ్మణవర్గ మీ మతాంతరుల యక్రమసరళినిగూర్చి మొరల నంపుకొనిరిగాని పోర్చుగీసువారియెడల విజయనగరమున నెలకొనియుండిన సఖ్యకారణముతోను, అపుడు రామనకు గుఱ్ఱముల సేకరించుచున్నందునేమొ, రామరాజు మొదట నాబ్రాహ్మణుల మొరల పాటింపడాయె. మరి కొంతకాలమునకు కాదగిన యుద్ధోపకరణములతో అయిదులక్షలు సైన్యమును ప్రోగుచేసుకొని యీయూరిపై నడచి వెడలెను. అప్పటికి సెంతోం సుందర మగు సముద్రపు రేవై బంగాళము, బర్మాదేశము లతో వీడవర్తకముల నల్పుచుండినది. అక్కడి ప్రజలును భాగ్యవంతులై యుండిరి. రామరాజుసైన్యము లాయూరిపై పడుటకుముందే పురజనులలో ప్రముఖులగువారు కూడి వచ్చి రామరాజునకు లక్షనరహాల నిచ్చునదిగ యొప్పుకొని ప్రమాదము నాపుకొనిరి. ఇదియంతయు జరుగుట ౧౫౫౮-వ సంవత్సరమున. అటుపిమ్మట సహితము మును పటి సంధిసమయములకు భంగములేక యెప్పటివలె నిను పడుములవారికి సఖ్యము వెలయుచునచ్చెను.

నవనాకండవ యధ్యాయము

అళియరామరాజు సింహాసనమెక్కుట

సీ. నడచెవియలునేసె నగరిపురాణిక్య
ముకుటముల్ ప్రానిన మనుజపతులఁ
బనుపాజ్ఞ సూయాణముగ నొసరించె మం
చిగ నేలనాలును సెఱఁగులకును
బ్రీతార్థిజనుల సచేతశ్శ్యాగ ధ్వ
జములుగా నన్నిదేశములఁ బఱపె
దిక్కు లన్నింటను దెలుపారుప్రాత గా
వించె నుజ్జ్వలయశోవిభ్రమంబు

* * * * * *

ఉ. ఖ్యాతచరిత్రుఁ డీ చిఱుత గద్దియకుం దగఁడే నరేశ్వరా!

—భారతము, విరాటపర్వము. పం. 3౨౦, 3౨౧.

చెరలోనున్న సదాశివుడు మృతుడయ్యెనని కల్పిత వార్త యొకటి రాజ్యమున వ్యాపించెను. సామ్రాజ్యరథపు పగ్గములు తుదకు రామభూపాలుడే చేకొనుట సంభవించినది. క్రమముగ వానికి పట్టాభిషేకమే జరిగినట్లు చరిత్రకారులు వ్రాసియున్నారు. తనపేరనే నాణెములు

ముద్రించి చెలావణీయం డుంచెను. ౧౫౬౫-వ సంవత్స రము నాటి గండికోట బంగారు నాణెమున నొక్క వైపున ప్రభావళిలో విష్ణునిగ్రహమును, మరియొకవైపున 'రామరాయ' యనుపేరును ఇప్పటికి నక్కడక్కడ చూడనగు. ఇంతేకాక, సార్వభౌమబిరుదు లన్నియు రామరాజు గైకొన్నట్లు కృష్ణరాజపేటలోని శాసన మొకటి వెలయించుచున్నది. "రాజాధిరాజ పరమేశ్వర వీరప్రతాప మహారాయ రామదేవలయ్యంగారు" అను బిరుదావళియె యీశాసనమందు చెక్కబడియుండుట. అప్పటికే రత్నకూట మను పేరితో తనకు ప్రత్యేకముగ రాజాంతఃపురము నిర్మింపబడియున్నట్లు తనమంత్రి యగు రామమూమాత్య తోడరమల్లురచియించిన "స్వరమేళకళా నిధి" యందు చెప్పియున్నవాడు. ఆ నగరు వైభవమందు ఇంద్రుని వైజయంతిని మించుచున్నట్లును చుట్టు సుచరా రామములతోను సాలభంజికలతోను, హంసలతోగూడిన సరోవరములతోను అలంకృతమైనట్లు అందు వర్ణింపబడి యున్నది. రాజ్యభారమును తమ్ములచేనునిచి పండితగోష్ఠి యందు శాస్త్రవిచారముల జేయుచు వాఙ్మయ లలితకళల నారాజు రమించుచుండెనని డాక్టరు కృష్ణస్వామి అయ్యం గారు శోధించి, ఆధారముల కని వ్రాసియున్నవారు. వసు

చరిత్రకర్త యగు భట్టుమూర్తి యీ రాజన్యుని నాశ్రయించి మన్ననలందినట్లు

శా. శ్రీరామక్షితిపు న్మదీశ్వరు జయశ్రీలోలు నానాకళా
పారీణుఁ బహుసంస్కృతాంధ్రకృతులం బల్మాఱు మెప్పించి తా
త్కారుణ్యంబున రత్నహారమహయానేభాగ్రహారాది స
త్కారం బందితి రామభూమిపకవీ, గాన్యుండ నీవన్నిచో.

—నవనవచరిత్రము, 28 వ పేజీ, 17 వ పద్యము.

అను పద్యము చెప్పను. రామరాజభూషణుఁడను బిరుదు వడయుట కదియే కారణము. నీవలన రామరాయని రసజ్ఞత యొక్క లోతును, వివిధ కొలువనగును. రామరాజు స్వయముగ వీణను ప్రగతి గూర్చి వాయించు పాడువాడని వేంకటపతిదేవుని (Venkata II) ౧౫౮౯-వ సంవత్సరపు శాసన మొకటి ప్రకటించుచున్నది. శాస్త్ర వ్యాసంగముకొరకే కులగురువగు తాతాచార్యుని వెంట బెట్టుకొని చంద్రగిరికి వెళ్లియుండినట్లు "ప్రపన్నామృత" మనుగ్రంథమున కనవగును. అదిమొదలు సామ్రాజ్య నిర్వహణచింత వదలి రామభూపాలుడు నెమ్మదిగ సుఖియై కాలము గడపుచుండెనని యూహింపవగును.

కళంకము

సదాశివునిపట్టాభిషేకకాలమున రామరాజు సింహాసనమునకు వెనుక నిల్చి శ్వేతచ్ఛత్రమును పట్టినంటిని.

అట్టివాడు తానే సదాశివుని చరిత్రలోనుంచి ఆ సింహాసనమును తా నెక్కుట సుస్థిరమని ధ్రోహాత్మతకు వికలత నాపాదించునట్టిది. తా నిట్లు సింహాసనాధిష్ఠితుడై సార్వభౌముడని ప్రకటించుకొన్నప్పటి రామరాజు వయస్సు ఏబదిసంవత్సరములకు మించి యుండవలెను. సంగీతసాహిత్యములందును, వేదాంతవిచారమందును రమించుట కలవడిన చిత్తసంస్కారము కలిగినవాడు. అచ్యుతుని కాలమందును, పిమ్మట సదాశివుడు పట్టమునకు వచ్చిన పదిసంవత్సరముల వరకును మరుగుననుండి సామ్రాజ్యకార్యములు నిర్వహించిన యధికుడును. ఇంతటి త్యాగశీలునికి చరమదశయందు చక్రవర్తి యను వేరితో నసూయలు బొయవలెనను దంభము పైకొని యుండునా? కేవలము రాజ్యవైభవమునకే మోహితుడై యీ కార్యమునకు పాల్పడవలెనన్న చిరకాలము రాజ్యవైభవమంతయు తనదై యుండెనే. ఈ పురుషవృషభుని జీవిత చిత్రమునకు నేకళంకము కనులకు నొప్పచేయునట్టిది. ఈ విషమసమస్యను సమర్థించుటెట్లు? కృష్ణరాయుడు సింహాసనమెక్కుటకు ముందునుండి ఏబదిసంవత్సరములకాలము సామ్రాజ్యాభ్యుదయమునకై ప్రయత్నించుచునే యున్నవాడు. వీరబల్లాళుని చరమసంకల్పము కార్యసిద్ధి కావించుటకు

కంకణము కట్టుకొనివ ర్ధించినదిట్ట. కనులకు రెప్పలవలె దేశ
మును కాచి కాపాడుటకై యీరాజు సాధించిన కార్య
జాలము వెనుకటియధ్యాయమున చిత్రింపఁబడినది. సదాశివు
నికి రాజ్యభారము వహించునంతటి ప్రాణ చాలదని తా
నెరిగియుండెను. తుళువవంశమున నింతటిగొప్పక ర్తవ్యమును
నెరవేర్పగలిగినవాడు దృష్టిపథమునందు మరెవ్వడును కాన
రాడాయెనేమొ. తన వెనుక తనతమ్ములు తిరుమలవేంక
టాద్రులలో నొక డీరాజ్యభారమును వహించుటకు చాలి
యుండలేదా? అట్టిపరిస్థితి పొసగినప్పటికి తానే సింహాస
నము నెక్కి తన పుత్రప్రభను కొంతవరకు దాని కాప
హించియుండిన తన తమ్ములలో నొకడు దానినెక్కుటకు
సులభమై యుండెనని తలచెనేమొ. పరిపూర్ణ మంత్రయు
తాను సింహాసనాధిష్ఠితుడై యుండినట్లే తిరుమలుని
కొప్పజెప్పట యిందుకైయుండనగునా? "సామ్రాజ్య సింహా
సనమున నుండువాడు సదాశివుడు కాడు, అళియరామ
రాజు" అను ప్రతీతిని వ్యాపింపఁజేసిన నుత్తరమున మహా
మ్మదీయ శత్రువర్గము కొంత యూగియుండ నేర్చునని తల
చెనా? ఈసమస్యల సమర్థింప మొనసితిమేని దుముకుగ
నగపడు రామరాజు రాజ్యతంత్రము లోకహితార్థమే
యనుట స్ఫురించునేమొ. చరిత్రకశానిపుణు డగు రెవ
రెండ్ హీరాస్ (Rev. Heras) దీనిని త్యాగ మని
యూహించి యీరాజును కొనియాడియున్నవాడు.

పండ్రెండవ యధ్యాయము

దండనీతి

క. అనుచితవర్తనంబును జెడినెప్పుడు
జనమును లేకుండఁ బరఁగి చరియొత్తెడునే
యనుబోలె నొత్తవలయును
మనుజేంద్రుఁడు మార్తురం గ్రమంబున నధిపా!

క. పెక్కండ్రితోడి నీరస
మొక్కతిటీన కొనక తలఁగియున్న పగతుతో
నుక్కుడి బంధుభావముఁ
జిక్కటిపగఁజయొడి వలయుఁ దా నెఱపంగన్.

—భారతము. శాంతి. తృ. ఆశ్వ, ౩౫ పద్యములు.

మహామ్మదీయులు తుంగభద్ర దిగి దక్షిణాపథము నాక్రమించకుండ చేయవలెననుట రామరాజు సంకల్పించుకొన్న కార్యసీమలలో మొదటిది. కృష్ణరాయ లంతరించినది మొదలు రామరాజు ఇరువదియయిదు సంవత్సరములు నానైరినర్గముతో మెలగుటయందు సామదాన భేదదండోపాయములు, నాయానసంధర్భములందు ప్రయోగించిన విదగ్ధత దండనీతికి లక్ష్యమని నొప్పను. ఈకొలది

లము ఖండాంతరరాజ్యతంత్రధురీణులు నైపుణ్యమునకు నెనుదీయదేమొ. ఈరాజన్యుడు పూర్వవయస్సునందే దండనీతిని శాస్త్రముగ నభ్యసించినట్లును నెనుకటి శాసనములు ప్రకటించుచున్నవి. శాస్త్రము నభ్యసించుటయొకటి, అట్లభ్యసించిన శాస్త్రజ్ఞానము నుచితరీతిని సమయమున కుపయోగించుతీరున వాడుకొనగల్గుట మరియొకటి. రామరా జిరుతెరుగులకౌశలమును నెరపినదిట్ట. ఈ నైపుణ్యమును తెలిసి మెచ్చవలెనన్న నామహమ్మదీయ నైరి వర్గముయొక్క ముందునెనుకల యుదంతమును సూక్ష్మముగ నెల్పుట యవసరము.

భామినీసుల్తానులు

పదునారవశతాబ్దమున, అనగ ననూన్నూరుసంవత్సరములకుముందు, ఇప్పటి నిజాంరాష్ట్రవిస్తీర్ణము నంతను అహమద్‌నగరము, బిజాపూరు, బీడరు, గోలకొండ యనుపేరుల నెవ్వేరుసంస్థానములై పరగుదానిని నెవ్వేరు మహమ్మదీయ సుల్తానులుస్వతంత్రించిపాలించుచుండిరి. సమయముదొరికిన పుడెల్ల వారిలో నెవరైనను విజయనగరముపై బడుటయు సంభవించుచుండెను. ఈసుల్తానుల రాజ్యములను విజయనగరరాజ్యమునుండి వేరుపరచునది నడుమ తుంగభద్రా

బాహమని సుల్తానుల వంశవృక్షములు

గుల్బర్గా శాఖ

అహమ్మద్ షా
(1490 - 1508)
|
మహమ్మద్ షా
(1508 - 1553)
|
[illegible]
(1553 - 1565)

బీజాపుర శాఖ

[illegible]
(1489 - 1510)
|
[illegible]
(1510 - 1534)
|
[illegible]
(1535 - 1537)
|
[illegible]
(1537 - 1580)

బీజపుర


అమీన్ బరీద్
(1504–1549)
ఆలీ బరీద్
(1549–1562)
ఇబ్రహీంబరీద్
(1562–1569)
కాసింబరీద్
(1569–1572)

గోలకొండ


సుల్తాన్ కులీ కుతుబ్ షా
(1572–1543)
జంషెద్ కుతుబ్ షా
(1543–1550)
ఇబ్రహీం
(1512–1581)

నది యనుట జ్ఞాపకముంచుకోదగినది. తమలో తా మొక రొకరిపై బడి సుల్తానులు చిక్కినవరకు కొల్లకొనుటయు పొసగుచుండెడిది. కృష్ణదేవరాయలు తనయేలుబడి యందు విజయనగరము జోలికి రానీయక వారి నరికట్టి యుండెను.

ఆరాయని యనంతర మీ కార్యభార మంతయును బడుట యీరామరాజుపైననే. సదాశివుడు సింహాసన మెక్కిన యనంతర మీ వైరివర్గముయొక్క రాపిడి నడ్డుపెట్టుటకై రాముడు విజయనగరము కోటకు మరి యొకబురుజు నెక్కించినదే కాక, సామ్రాజ్యపు పొలి మేరలనుండు కొండలవరుసయం దక్కడక్కడ క్రొత్తగ దుర్గముల కట్టించియుంచెను. కృష్ణరాయలనాటి శిథిల మైనవానిని మరికొన్నిటిని సవరించి ఒకక న్నెపుడును తుంగభద్రపై నిడియుండెను.

బీజాపురపు దుడుకు—సామదానములు

సలకము తిమ్మడు దుర్నయమున వేంకటాద్రిని తెగ టార్చి రాజ్యమునకు కలిగించిన విప్లవము ఉత్తరమున నున్న సుల్తానులనోట నీరూరజేసినది. బీజాపురపు సుల్తా నుడగు ఇబ్రహీంఅదిల్షా 'ఇదిరాసమయ' మని ఆదవా

నిపై దండువెడలి ముట్టడించునదిగ తన సేనాని యసద్ధా నుని కాజ్ఞనొసగి తనబలము నంతయు నిచ్చి పంపెను. రామరా జీసన్న ముందుగ నెరిగినవాడై తగిన సైన్య ముతో తమ్ముడు వేంకటాద్రిని వానిపై పంప నాఖానుడు కోటమాట యటుంచి వేంకటాద్రిని నెదుర్కొన తొడ రినవా డయ్యె. ఆ తీవ్రమైన పోరున తన యోటమి నూహించి వెన్నుచూప వేంకటాద్రి, వానిని, వాని సైన్య ములను వెన్నంటి తరుమ నుభయసేనలు ఎనిమిది మైళ్ళ విలంబమున నారాత్రి నిల్చినవి. మరుసటిదినము మసుకు చీకటియున్నట్లే ఖానుడు నాల్గువేల యశ్వబలముతో నిద్రించుచున్న వేంకటాద్రిసైన్యములపై బడ నవి కకావి కలుగ చెదరి పరతెంచెను. ఆతరుణమున వేంకటాద్రి యొక్క యేనుగులును, బొక్కసమును, రాణివాసమును శత్రువులచే చిక్కువడియె. వేంకటాద్రిమాత్ర మెట్లో తప్పి చెదరినబలముల మరల కూర్చుకొని శత్రుని బల ముల నెదిరింప మొనసెనుగాని ఖానుని గెల్చు సంభ్ర మము వానిబలమున కుత్సాహము నాపాదించు నను భయమున గాబోలు నాయత్నము నటుంచి జరిగిన యుదంతమును దెల్పుచు సహాయమును వేడి యన్నకు వార్తనంపెను. రామరాజు జాగుచేయక చాలినంత ద్రవ్య

బలముల నప్పుడే పంపి యుద్ధమును సాంగముగ సాగింపు మని పురికొల్పుచు వ్రాసినవాడు. ఇబ్రహీం అదిల్షా యు క్లేదిరించి వచ్చుటకు కారణ మా ప్రాంతములందలి భూస్వా ముల ప్రోత్సాహమై యుండవలెననియు, తన భృత్య వర్గములోని యధికారులే కొందరు శత్రువునకు లోబడిన కారణమున నీయోటమి సంభవించి యుండ నగుననియు నూహించి, జాగరూకతతో సామదానోపాయముల నైనను సంధి కొడంబడి యాసమయమున కుటుంబమును మిగిలించుకొని నగరు చేరునటులు హెచ్చరించెను.

వేంకటాద్రి యీ హెచ్చరికను సరకుగొని అసద్ఖాను నికే దానోపాయమున సంధిరాయబారము నంప వాడందు కియకొని తనప్రభువగు సుల్తాను ననుమతి వడసి వేంకటాద్రికుటుంబము నిచ్చి పుత్తెంచె. వెంటనే వేంక టాద్రియు తనబలపరివారములతో రాజధాని చేరు కొన్నవాడాయె.

బిజాపురపు సుల్తానుని చపలత

ఇంతటితో బిజాపూరుసుల్తానుని చపలత వదలిన ట్లగుపడదు. దానికి తగినట్లు అహమ్మద్‌నగరపు సుల్తా నుపై చేతరువై దాడివెడలనెంచి ఇబ్రాహీం అదిల్షాతో

నేకమై, తాను బీడరుపై బడునట్టును, అదిల్షా విజయనగర మును తాక మొనసినపుడు దానికి అహమ్మద్‌నగరపు సుల్తా బురాన్‌నైజాంషా తోడై మెలగునట్టును సమ యము గావించుకొని దాడివెడలి యున్నదున్నట్టు బీడరు సంస్థానమునకు చేరిన గాంధారమనుకోట నుభయసేనలు ముట్టడించినవి. ఆసుల్తానుడు భయకంపితుడై రాజ్యరక్ష ణకు తగినసైన్యముల నియమించి సహాయమువేడ బిజా పూరు వాని నాశ్రయించినపుడు వాడు వానిని చెరయం దుంచెను. అపుడు ఇబ్రహీం అదిల్షా రెండవసారి విజయ నగరముపైబడి కొంతరాజ్యము నాక్రమించెనని ఫెరిష్టా వ్రాసియున్నాడు గాని యిది యతిశయోక్తిగ నుండనోపు. విజయనగరమున కాసమయమున రాజ్యనష్టమైన ట్లుధా రము లేవియు కానరావు.

మిత్రభేదము

ఇంతవరకు సైరించి యూరకున్న రామరాజు విజృం భించి మొనసెను. రెండవసారి బిజాపురపువాడు విజయ నగరముపై బడుటకు అహమ్మద్‌నగరపు బురాషాయే కారకుడని యెరిగి వారిరువురికి మిత్రభేదమును కావింప వన్నుగడను పన్ని సాధించుటకై తాను, తమ్ముడు తిరు

మలుడును, హండే హనుమప్పనాయడును వెవ్వేరు సైన్య ములతో, వేరువేరుదోవల నడచి అహమ్మద్‌నగరమునకు చేరిన కళ్యాణికోటపై బడి దానిని ముట్టడించిరి. అచట జరిగినయుద్ధము ఘోరమై యందు మహమ్మదీయు లోటు వడిరి. విజయనగరముపై అదిల్షాను పురిగొల్పిన అహ మ్మద్‌నగరపుసుల్తాను బురాక్‌షా హండే హనుమప్ప నాయనిచేత జిక్కి చెరగొనబడెను. విజయనగరసైన్య ములు పరచుచున్న శత్రుభులవెంట నంటి అహమ్మద్‌నగ రమును ప్రవేశించి సీమారామములు చెరచి రామరాజు నాజ్ఞచే తమకసి దీరునట్లు అప్రదేశమున నాముదపు చెట్లను విత్తించిరి. చేతజిక్కిన బురాక్ అదిల్షా సఖ్యమును వదలుకొని వర్తించున ట్లొడంబడినందున వాడు చెర తప్పించుకొనియె. మిత్రభేదము కావింపవలెనని రామ రాజు చేసికొన్న సంకల్ప మింతటితో సిద్ధికాంచెను.

ఇది రామరాజు అహమ్మదునగరపు సుల్తాన్ చేసిన దుడుకునకు కావించిన ప్రాయశ్చిత్తము. ఇక బీజాపూరు వానికైన శాస్తిని గూర్చి విచారింతము.

సంధి

అదిమొదలు అహమ్మదునగరపు బురాక్ బీజాపుర అదిల్షాయొక్క సహవాసము చాలించుకొని రామ

కనువర్తియై మెలగుచు వచ్చెను. ఎమ్మట నెంతో కాలము జరుగలేదు. ఇకిర 3-వ సంవత్సరము బుర్హాన్ తన యాస్థానమం దుండిన "షాతహిర్" (Shat-ahir) అను వానిని గోలకొండసుల్తాన్ జంషిత్ కుతుబ్షాయొద్దికి రాయ బారిగ పుష్తించి తా మిద్దరు రామరాజుతో కలసికొని బిజాపురపుసుల్తాన్ ఇబ్రహీంపై దండెత్తవలసినదిగ సందేశము నంపెను. ఇదియు రామరాజు ఎన్నుగడయే. ఈ దుడుకుమొనయికకు నెవము బుర్హాన్ అదిల్షాతో సఖ్యముతో నుండినకాలమున తనకు చేరిన మైకు ల్లాలును వా డాక్రమించుకొనియుండినవానిని మరలరాబట్టు కొనవలెననుట. ఇట్లు ముగ్గురు నొడంబడి రామరాజు దక్షిణముననుండియు, గోలకొండసుల్తాన్ తూర్పునుండి యు బిజాపురమును తాక సమకట్టిరి. బుర్హాన్ తన సైన్యము లతో వానిరాజ్యముపైబడి కొల్లలాడి యదిల్షా సైన్య ముల మమ్మారోడించెను. గోలకొండ సుల్తానుడు తూర్పు దిశనుండి మొనసి కాట్నీయనుకోటను తాకుటయె కాక గుల్బర్గావరకు వ్యాపించి, సాగరునొద్ద ఎట్గిర్ (Etgir) కోటను పట్టుకొన్నవాడాయె. వేంకటాద్రి తన యన్న రామరాజుపక్షమున దక్షిణముననుండి బిజాపురరాజ్య మును ప్రవేశించి రాయచూరుకోటను ముట్టడించి ఇబ్ర సైన్యముల నోడగొట్టి యచటినుండి తరిమెను.

ఇట్లోటునడిన బిజాపురపుసుల్తాను ఇబ్రహీం అసఫ్ఖాన్ చేయునదిలేక యపుడు బెల్గాములో నెలకొనియున్న రాజ్యతంత్రజ్ఞుడగు అసఫ్ఖాను ఈను వీరునొద్దకి మంత్రాలోచనకై వెళ్లి సంప్రతించినపుడు ఈ పరాభవమునకు మూలము గోలకొండసుల్తానుడగు జంషద్ పాయని యను మానించి మొదటివానిని సరిపెట్టుకొన్నట్లయిన మిగిలిన భాగము కుదుర్చుట సులభమని తీర్మానించుకొనిరి. వాని నుండి ముం దాక్రమించుకొని యుండిన మైదుకిల్లాలు మరల వాని కొసగబడెను. దానోపాయమున రామరాజు సఖ్యమునే చేకూర్చుకొనవలెనను యసఫ్ఖానుని కెండవ మంత్రాలోచన. ఈయుపాయగల కార్యసరణి సఫలమగునేని తన (బిజాపురము)నుండి గోలకొండసుల్తాను గడించుకొన్న రాజ్యభాగమంతయు మరల రాబట్టుకొనుట సులభమై యుండుననుట యసఫ్ఖానుని దృష్టి. ఈ పన్ను గడ క్రమముగ సాధింపబడియె. అసఫ్ఖానుడు బలయుతుడై బిజాపురపుపట్టున దండువెడలి గోలకొండపై బడితాను ముందు సంకల్పించుకొన్నట్లు సుల్తాను నోడించెను. శత్రువర్గమున మిత్రభేద మాపాదించుటకై రామరాజ్ఞ్యత్తినయెత్తు ఎట్లు ఫలవంత మయ్యెనో దీనిచే దెలియగును. ఆరాయ డింతటితో పోనీయక మరల

మ్మదునగరపు బుర్హాన్ షా నెక్కు-వెట్టి బిజాపూరు రాజ్య మునకు చేరిన గుల్బర్గాపై బడ పురిగొల్ప నొక సుల్తానుడు మరియొకసుల్తాను నోడించి పరచునట్లు చేసెను.

ఈతరుణమున నసద్ఖానుడు మృతుడగుట సంభవించి నది. ఈసంగతి నెరిగినవాడై బుర్హాన్ షా బిజాపురముపై మరియొకసారి దండెత్తుట కది సమయమని యూహించి సాహాయ్యమును వేడి రామరాజునకు తనరాయబార మంప నారాజు-ఇక చెప్పవలెనా-సంతుష్టుడై వారికి విభవసమగ్రములగు పాగితోసికముల నొసగి గారవించి పారివేడికోలున కియ్యకొనెను. ఈసంగతి బిజాపూరు సుల్తాను డెరిగెనో లేదో. తనయాస్థానమందుండిన విజయ నగరపు ప్రతినిధులపై నాగ్రహించి వారిని పరిభవింప మొనసినపుడు వారు చెప్పక బిజాపురము వదలి తమ రాజధాని చేరి బిజాపురమున తడవుచేసియుండిన ఇబ్ర హీం తమ్ము పరిమార్చియుండు ననువార్త విన్నవించిరి. ఈయది రామరాజునకు బిజాపూరుపై రగులుచుండిన క్రోధాగ్నిని మరింత ప్రజ్వలింపజేసినది.

విగ్రహము

రామరాజు మిత్రమండలిచే ఇంతకుముందు పట్టబడి కల్యాణికోటను మరల బీడరు సుల్తానునకే

యిస్పించియుండెను. ఈసడుమ బీడరుసుల్తా బరీద్ షా రామరాజు నాశ్రయమును విడనాడి బిజాపురమున కను వర్తియై మెలగుచున్నందున నా కల్యాణికోటపై దండు వెడలి మరల దానిని పట్టుకోవలసినదని రామరాజు అహమ్మద్‌నగరపు బుర్హాషాకు జాబువ్రాసి పంపినవాడాయె. ఈసన్నాహమున బీడరు బరీద్ షాయొక్క రక్షణకై బిజాపురపుసుల్తాను వెడలివచ్చునని యు, నాతరుణమున వానిపై కసితీర్చుకొన నవకాశము కల్గుననుటయు నా రాయని యాశయము.

తా మనుకొన్నతీరున బుర్హాషా తనబలములతో నన్నద్ధుడై రా, రామరాజు తనవైపున తగినబలము లతో వేంకటాద్రి నంపెను. వేంకటాద్రి సైన్యములు బుర్హాషాబలములను కలిసికొనుటకై మార్గమున బిజాపురరాజ్యమును దాటి మొనసినపుడు సుల్తాను డగ్గమై తరలివచ్చుచున్న సైన్యము నెరికట్ట సాహసించెను. వేంకటాద్రిబలముల నెదుర్కొనినప్పుడుజరిగినపోరునందు ఇవ్వేరి సదాశివనాయకుడు, వేంకటాద్రితో నున్నవాడు శత్రుసైన్యముల నోడించి వానియుద్ధోపకరణములను, నాహార సంభారములను కొల్లగొట్టి వశపరచుకొన్నవాడాయె. ఇంతలో రామరాయడే వేంకటాద్రిని కలసికొని బుర్హా-

పాసైన్యముతో కళ్యాణకోటపై కేగ బిజాపూరసుల్తాను బరీద్ పాసహాయార్థము బలములతో మరలనచ్చి తాకెను. తీవ్రమైనపోరు జరిగినది. తుదకు విజయనగరపు మిత్రమండలి యోటువడి శత్రుప్రభుతో సంధియత్నములు గావింప నుద్యుక్తులైనసమయమున, తెప్పరించుకొని మళ్లి వారకముండే యుభయులసైన్యము లున్నదున్నట్లు ఇబ్రహీం అదిల్షాబలములపై బడినవి. అప్పుడు వెచ్చగ నుడుకునీళ్లమజ్జనమునం దుండిన సుల్తాను డీయుపద్రవముననుండి తప్పితే చాలునని 'బీకపరెండా' అనుగ్రామములతట్టుపరచెను. వానిసైన్యము చిందరవందరలై గుడారములు, ఫిరంగులు, మందుగుండు సంబారములు నున్నచోటునవిడిచి యురికినవి. ఆసామగ్రియంతయు జిగీషువుల చేబడెను. తుదకు కళ్యాణకోట పట్టుబడినది. ఈ జయము రామరాయని ప్రతాపకాంతికి మరియొక కిరణమై వెలసెను. ఇదియంతయు జరుగుట ౧౫౭౨-వ సంవత్సరమున.

శరణాగతరక్షణము

ఈనడుమ రెండేండ్లుగ గోలకొండసుల్తాను జంషద్ కుతుబ్షా కోగార్తుడై యుండి చిత్తవైకల్య మొదవ, క్రౌర్యవృత్తియే విశ్రాంతిగ నొద్దనున్నవారిని నిష్కారణ

ముగ హింసించి ప్రాణముల దీయ మొదలిడెను. ఇది ప్రజల సంత్రాసమున కెడమాయె. అంతఃపురమున నున్న తమ్ము లిద్దరు సైోదర్ ఖాన్, ఇబ్రహీం అనువారు భయ మంది బీడరున తలదాచుకొనవెళ్లిరి. ఇంతలో జ్యేష్ఠుడగు సైోదరుఖానుడు మృతినొందెను. పిమ్మట కొంతకాలము నకు బరీద్ షా అహమ్మద్‌నగరగోలకొండసుల్తానులతో పోరవలసివచ్చినపుడు తన్ను శరణుజొచ్చి యతిథియై వచ్చియున్న ఇబ్రహీం రాజకుమారుని యేనుగులను, ఇతరపరికరములను నాక్రమించుకొని వినియోగించు కొనజొచ్చె. ఈసన్న యెరిగి ఇబ్రహీం అల్పపరివార ముతో విజయనగరమున కేగి రామరాజును శరణువేడ నారాజు మంచిదేయని మిక్కిలి గౌరవాదరములతో నా రాజయువకునికి స్వాగత మొసగి యతనిని రాజధానియందు నిల్పుకొన్న దేగాక యపు డారాయనియొద్ద భృతికై సేవిం చుచున్న అబిసీనియాదేశపు వీరుడగు అంబర్ ఖాన నువా నికి నదివరకు వశపరచియున్న క్షేత్రవృత్తులను ఇబ్ర హీముకు నిప్పించెను. ఇట్లుండ కొంతకాలమునకు అంబర్ ఖాన్, ఇబ్రహీం లిరువురు రాజవీథియందు నొకరి నొకరు సంధించుట పొసగెను. తనభృతికి నడ్డము వచ్చిన స్వార్థ పరుడని యాఖానుడు ఇబ్రహీము నుపాలంభింప, రాజులు

తమ సొత్తు నిచ్చువచ్చినవారి వశముచేయుట కథికారులని మందలించి ముందు నడువజొచ్చెను. ఖానుడీవృత్తనమును తనయెడల నొడాసీన్యముగ భావించి వీరుడైనట్టియిన వెంటనే ముఖాముఖి నిల్చి యుద్ధమున కుపక్రమించునదిగ ఇబ్రహీమును ధిక్కరించి పచ్చిగ దిట్ట నారంభించెను. ఇబ్రహీం తానెక్కియుండిన గుఱ్ఱమునుండి వెంటనే దిగి, కరవాలముతో నెదుర్కొన నుభయులకు పోరు పొసగినది. ఇబ్రహీం రాజకుమారుడు తనఖడ్గముచే నా ఖానుని తెగవేసెను. వాడు నేలబడినతోడనే యొద్దనున్న వాని సహోదరుడు ఇబ్రహీముపై మొనసిరా వాడు నదే తీరున సంహరింపబడినవాడాయె. ఈ యుదంతము గోల కొండచరిత్రకారు డొకడు వ్రాసియుంచియున్నదాని నుండి సేకరింపబడినది. ఫెరిష్టాసహితము నీయంశము తన వ్రాతయందు సూచించియున్న వాడు.

రోగార్తుడై యున్న గోలకొండసుల్తానుడు ౧౫౫౦-వ సంవత్సరమున నంతరించెను. వానివితంతుభార్య దొరసు డుగనున్న సుభాకులి (Subhan Kuli) అను పదియేండ్ల చిన్నబాలుని గద్దియనెక్కించి వానిపక్షమున సైపుఖాను ఏనుల్‌ముల్క్ అనువాడు ప్రతినిధియై రాజ్యమును పాలించునదిగ దిట్టపరచినది. వీడు వెనుకటిసుల్తాన్ ప్రతికియుండ

గనే రాజ్యభ్రష్టుడైయున్న కారణమున మిగిలియున్న రాజవంశీయులు వానిపారుపత్తెము కూడదని పట్టుపట్టినవారైరి. రాజ్యమునకు మంత్రిగనున్న ముస్తఫాఖాన్ విజయనగర మందు రామరాజునాశ్రయమందున్న (చిన్న సుల్తాన్ తమ్ముడగు) ఇబ్రహీమునకు సింహాసన మెక్కి రమ్మని వార్త నంపెను. తనయాప్తులయొక్కయు, తనహితుడగు రామరాజుయొక్కయు నాజ్ఞగొని వేంకటాద్రి కొంతసైన్యములతో వెంబడించిరాగా ఇబ్రహీం బయలుదేరి మార్గమున పాసగల్లుచేరునప్పుకు ముస్తఫాఖాన్ వాని నెదుర్కొని గౌరవాదరములతో రాజధాని గోలకొండకు పిలుచుకొని పోయి సింహాసనస్థునిగ జేసెను. వేంకటాద్రి సైన్యములపుడే విజయనగరమునకు మరలినవి. ఇబ్రహీం ముస్తఫాఖానునికి 'మీర్ జుమ్లా' యను బిరుదు నొసగి, పదవికి తగిన యుడుగరలను, పారితోషికములను ఇచ్చి మన్నించెను. అదివరకు సుభాకులి నేనయం దుండుచువచ్చిన సలబత్ఖాన్ అను సేనాని తన యధీనమందున్న మూడు వేల గుఱ్ఱపుపౌజుతో ఇబ్రహీముకొలువున చేరినవాడయ్యె. ముస్తఫాఖాన్ జనరంజకుడై పలుకుబడికలవాడైనందున నీయధికారపరివర్తనము సులలితమై నెరవేరెను.

బిజాపురపు సుల్తానుడు ఇబ్రహీం సంవత్సరమున నోటువడి పరాభవించినవాడు విజయనగరముపై చలము పెంచుచు మరలపైబడ పదరుచుండెను. బుర్హాన్ కళ్యాణీ కోటను జయించి వాని నోడగొట్టిన పిమ్మట సంవత్సరమునకే రాయకోటను మరల సాధించుసెడమున బిజాపురపు సుల్తానుడు యుద్ధమునకు సన్నాహములు చేయసాగెను. ఈసంగతి బుర్హాన్ షా యెరిగి రామరాజున కెలుక రాయచూరు ప్రాంతముల నిద్దరును కలసికొని ముందు జరుగనలసిన కార్యక్రమములు నిర్ణయించుకొనిరి. షోలాపురపు ప్రాంతముల రాయచూరు ముద్గల్ పట్టణములు గెల్చి వానిని రామరాజు వశపరచుకొనుటకును, ఇందుకు బుర్హాన్ షా తోడుపడవలయునట్లును నిచట జరిగిన యెడంబడిక. విజయనగరమునుండి వేంకటాద్రి తనసైన్యముతో బుర్హాన్‌ను గలసికొని షోలాపూరును ముట్టడించెను. ఏకారణముననో వేంకటాద్రి విజయనగరమునకు మరలినవాడాయె. బుర్హాన్ షా యొకడే షోలాపురమును సాధించుకొనుటకు కాకపోయెను. ఇంతలో బుర్హాన్ షా మృతుడగుటయు, వానిస్థానమున వాని యూర సుడు హుసేన్ నైజాంషా పట్టమునకు వచ్చుటయు సంభవించినది. అపుడు హుసేన్ నైజాంషా ఇబ్రహీం ఆదిల్షాతో సంధి గావించుకొన్నవాడాయె.

రామరాజు జీవన్నాహసులందు అహమ్మద్‌నగరపు సుల్తాను బురానును చేపట్టి యుద్ధరించినట్లు సరసభూపాలీయమున చెప్పబడియున్నది. బిజాపురనగరమునకు రామరాజు యసుపని రామరాజీయమున వేర్కొనబడియున్నవాడు. అల్లున్ననను కొంతకాలమునకే రామరాజు అదే బిజాపురసుల్తానుతో సఖ్యమలవరిచి గోలకొండసుల్తానుపై దండెత్తెను. ఈచిత్రము వివరించదగినది.

మరల మిత్రభేదము

ఇది జరుగుట ౧౫౫౫-వ సంవత్సరము. అహమ్మద్ నగరపు సుల్తాను హసన్ నైజాం షాయును, గోలకొండసుల్తాన్ ఇబ్రహీం కుతుబ్‌షాయును, గుల్బర్గయొద్ద కూడి బిజాపురమునకుచేరిన మూరికోటను ముట్టడించి అహమ్మదు నగరముతో జేర్చుకొనునదిగ తీర్మానించుకొనిరి. కొంతకాలమునకే యుభయసైన్యములు బ్రోద్గై గుల్బర్గను తాకి నిలిచినవి. గుల్బర్గకోట కొండగాకున్నను నగడ్డ లోతుగను కోటగోడ ఎత్తుగను నుండబట్టి యభేద్యమై యుండెను. బయటనుండి శత్రువర్గము నెలదినము లెదిరియక పోరినను కోటలోని బిజాపురపుబలము సంశయలేదు. తుదకు వైరు లెట్లో రెండుపట్ల దుర్గ

మును భేదించి లోపల జొచ్చుటకు మొనసరికాని లోపలి సైన్య మెదుర్చు బయటిశత్రువు లోటువడిరి. అట్లయినను పోరు మానలేదు. మరియొకదినము కోటబయటనే రెండు బలములు పోరినవి. తుదకు కోటలోనిబలము నైరివర్గము నెదుర్కొని పోరిపోరి శ్రాంతమై తూగియూడ జొచ్చెను. కంఠగతప్రాణులై చేయునదిలేక వారు సుల్తా అదిల్షాకున్న దున్నట్టు పరిస్థితుల విన్నవించిరి. తనయొకని సైన్యము ఇరువురు శత్రువులబలములు నెదుర్కొని నిలువలేకపోవుట గని చిరకాలము తన కపకార మొనర్చుచువచ్చిన రామ రాజునే సాహాయ్యమును వేడ సాహసించినవాడై యమూ ల్యమైన పారితోషికములతో విజయనగరమున నారాజు నొద్దికి తనరాయబారుల నంపెను. వెంటనే రామరా జందులు కియ్యకొని యుద్ధసన్నద్ధుడై విశాలబలములతో దాడివెడలి మార్గమున గోలకొండ సుల్తా కుతుబ్షా కొక్క యుత్తరమును వ్రాసినవాడాయెను. ఆయుత్తర మిది:

"బిజాపుర అహమ్మదునగరములవా రనేక సంవత్సరములుగ స్పర్ధతో నున్నారనుటయు, ఇరు వైపులబలములు సమానములై యుండుచువచ్చిన కార ణమున నొకరిపై నొక రెన్నిసార్లు యుద్ధసన్నాహము

కావించినను పర్యవసాన మేర్పడకుండుటయు, శ్రీవారెరు గదగినది. తమపూర్వ లింతకాలము నీవివాదముల ప్రవేశించకుండ నుండి యిపుడు శ్రీవారు అహమద్‌నగర పు హసన్ నైజాంషా సుల్తానుని పక్షము వహించి స్పర్ధ కేవిధమగుకారణము లేనిదే తమబలముల బిజాపురపు సుల్తాను అదిల్షాపై త్రిప్పను తీర్మానించితిరి. ఆసుల్తానుడు ఇది కారణముగ మాసహాయసంపత్తిని కోరియున్న వాడు. మాసంస్థానమునకును, శ్రీవారికిని చిరకాలముగ సఖ్యము వెలయుచువచ్చినది. ఇప్పటిదుర్ణయమును వదలు కొని తమరు తమరాజధానికి మరలి యిరుపక్షములవారి మైత్రి తాము గడించుకొన మొనయుటకై యున్న పరిస్థితు లను తమకు నివేదింప యుక్తమని తలచితిని. అట్లు మీరు మరలితిరేని వా రుభయులొకరితోనొకరు సంధి గావించు కొని యీయెడ తెగనిపోరు మానుకొందురు."

ఈ యిబ్రహీం కుతుబ్షా రామరాజునకు క్రొత్తవాడు గాడు. గోలకొండసుల్తాను గతించిన జంషద్ పాకు తమ్ముడు. అన్న రోగార్తుడై చిత్తవైకల్యముచే ననుచరవర్గ మునే నిష్కారణముగ బాధింప మొనసినపుడు తాను భయమంది పరచి విజయనగరమున శరణువేడినది రామ రాజునే. బిజాపురపుసుల్తాను తనసహాయమును వేడి వ్రాసిన

జాబును, రామరాజు వ్రాసినదియు నొకటేసమయమున ఇబ్రహీంచేతి కందపోసగినది. అప్పటికే రామరాజు ననుజ్ఞగొని తిరుమలుడు గుఱ్ఱపురౌతులతో పానగల్ పరిసరమున ప్రవేశించి నాశనమునకు తొడరియుండెను. ఇదియంతయు నెరిగినవాడయ్యును ఇబ్రహీం కుతుబ్షా రామరాజునకు వెరచి హసన్ నైజాంపాతో చేసికొన్న యొడంబడికను నిరసించి రాత్రిత్రోరాత్రి గుల్బర్గాలోని తన శిబిరమును వదలి ఏరికి చెప్పక తెలింగానాకు వెళ్లెను. వెళ్లువారి హసన్ నైజాంపా లేచి చూడ, ఇబ్రహీం పలాయితుడయియుంటగని, యిక నచట నిలుచుట తగవుకాదని తలచి అహమ్మద్‌నగరము చేరుకొన్న వాడాయి. ఇట్లు రామరాజు బిజాపురపుసుల్తానున కుపకరించుట కిది కడ సారికాదు. అయినుల్‌ముల్క్ అను పేరుగల బిజాపుర మున ఇబ్రహీమునకు అనుచరుడై వర్తించుచున్నవాడు, తిరుగబడినపుడు వాని దేశమునుండి వెడలించి శాంతి నాపాదించుటకై కొంతబలమును వేంకటాద్రితో పంపినది రామరాజే. ౧౫౫౭-వ సంవత్సరమున ఇబ్రహీం మృతుడయ్యెను. కొడుకగు అలీ అదిల్షాకు పట్టముగట్టిరి. ఈయువకుడు తండ్రి కోల్పోయిన రాజ్యభాగమునంతయు మరల రాబట్టుకొనదలచి రామరాజుసఖ్యమును సేకరించు

కొనియుండెను. ఇట్లుండగ ఆలీ అదిల్షా చిన్నవాడగుట యెరిగి అహమ్మద్ నగరపుసుల్తానును హసన్ నైజాంషా యున్నదున్నట్లు విశేషబలములతో బీజాపురముపైబడ, వాని నెదిరించలేక పరచి నూరుగుఱ్ఱపురౌతు బంగరపు కులై వెంటరా ఆలీ విజయనగరమే శరణ్యముగ తరలినవాడాయె.

ఆశ్రయమున రామరాజునకు పుత్రుడొకడు మరణించుటయు, అతనిను, రాణియు శోకాస్పదులై యుండుటయు తటస్థించినది. ఆలీ అదిల్షా వారి ననునయించుచు తన్నే చన్నకుమారునకు మారుగ నైకొనుమని వేడ, రాణి యందుకు సమ్మతించి మూడుదినము లాయువకునితోడలి వాస్తవ్యమును బరు పారితోషికములు నొసగెను. రామరాజు విపులబలముతో అహమద్ నగరముపై దాడివెడలి దానివినాశమును గావింప నాసుల్తాను రామరాజుబలముల నొక్కడే యెదిరించలేక పైథాను (Pithan) కు పరతెంచె. పిమ్మట కొంతకాలమునకే హసన్ నిజాంషా కల్యాణి కోటను ఆలీ అదిల్షా కిచ్చి సంధిగావించుకొనెను.

ఇట్లు రామరాజును, అదిల్షాయును తనుసైన్యములతో నహమ్మద్ నగరప్రాంతముల విడిచి మరలిరోలేదో, హసన్ నైజాంషా తన వెనుకటిచలము రగుల గోలకొండ

సుల్తానునితో నేకమై అంతకుముం దపుడే తాను సంధి కై అదిల్షాకుదానముగ విడిచిపుచ్చియున్న కల్యాణి కోటను వానినుండి మరల సాధించుకొనుటకై తన బలముతో వెడలెను. ఆలీ అదిల్షా యీసంగతి తెలిసి మరల రామ రాజుసహాయమును వేడ, విజయనగరమునకు రాయబా రుల నంపెను. వెంటనే రామరాజు తన బలములతో బిజాపురపు సుల్తానును కలసికొన్నవాడాయె. ఉభయు లును కుతుబ్షాకు జాబ్రవాసి అదివరకు చేసికొన్న యొ డంబడిక ననుసరించి వాడు తమవైపునకు రావలసినదిగ సందేశము నంపిరి. ఆరాజయువకుడు హసన్ నైజాంషాకు వికటించి వర్తించుట కిష్టములేకున్నను రామరాజుమాట మీరి వర్తించినట్లయిన నేమిప్రమాదము సంభవించునో యని భయమంది చెప్పక వెడలి వారిరువురిని గుల్బర్గా యొద్ద చేరికొనెను. ఇంతలో బీడరుసుల్తాను బరీదుషా సహిత మీతట్టుకే వచ్చి చేరినవాడాయె. విజయనగరపు సైన్యములు దోవలో నడ్డమైన పల్లెలు పట్టణములు కొల్ల లాడి పాడుపరచినవి. హసన్ నైజాంషా యీవైరుల విజయధాటి నొంటిగ నెదిరించ లేనివాడై రాజధాని యహమ్మద్ నగరము రక్షణకై చాలినంతమాత్రము సైన్యము నిడి తాను తలదాచుకొనుటకై జున్నార్‌కో

టకు తప్పివెళ్లెను. ఇబ్రహీంకుతుబ్షా తానువిధిలేక పరప టము చేరవలసి వచ్చెనని యు, ఎటులైనను చేసి శత్రువర్గ మును పోరువదలునట్లుచేసెదనని యు, నభయసమాధానము లనువాసి హసన్ నైజాంషాకు పంపినవాడాయె. అదేతీరున కుతుబ్షా తనమంత్రి ముస్తఫాఖానుని రామరాజునొద్దకంపి యుద్ధమును చాలించుకొని మరలినట్టయిన తనప్రభువు కొండపల్లెమండలమును, దానికోటను రామరాజున కొన గుటకు సంసిద్ధుడై యున్నాడనుట తెలుప నారాయ డం దుల కీయకొని ఆలీ అదిల్షా బరీద్ షాలతో మరలెను. వారు వారివారిరాజధానుల జేరికొనిరి.

అహమ్మద్ నగరపరిభవము

కల్యాణికోట నెటులైనను మరల సాధించుకొనవలె ననునాశ అహమ్మద్‌నగరపుసుల్తానునకు వదలలేదు. ఈకార్యసిద్ధికై హసన్ నైజాంషా క్రొత్తపన్నుగడను వెద కజొచ్చెను. ఇందుకై తనకొమరితను కుతుబ్షా కిచ్చి వివాహము చేయవలసినదిగను, వివాహమహోత్సవమును కల్యాణి కోటపరిసరమునందే జరుపవలసినదిగను నిర్ణయిం చుకొని యుభయులు తమతమ పరివారములతో నాకోట యొద్దనే విడిసిరి. పెండ్లియుత్సవములు నెలదినములు మిగులసంభ్రమముతో జరిపి తుదకు కల్యాణికోటను

ముట్టడించిరి. ఈసంగతి తెలిసినవాడై బిజాపురపుసుల్తాను అప్పుడే విజయనగరమున కేగి రామరాజుసహాయమును వేడ నాతడు తనసైన్యములతో బయలుదేరి త్రోవన సుల్తాను బరీద్ షాను(బీడరుసుల్తాను)తోడు గైకొని యుద్ధ రంగమును చేరెను. ఇంతలో పెండ్లివియ్యపువారగు హసన్ నైజాంషా, ఆలీకుతుబ్షాల ఏడునూర్ల ఫిరంగులును, ఐదువందల ఏనుగులును సమరరంగమునకు సాగివచ్చుచు, కల్యాణికోటకు నాలుగుపరుగులదూరములో నున్నపుడు బోరున వర్షము కురిసినందున నాబరువైనయుద్ధోపకరణము లాచేగడబురదలో చిక్కి ముందుకు తరలిరావాయె. ఇది యటుండ రామరాయనితమ్ముడు వేంకటాద్రియు, జగదేవ రాయడును, అయినుల్ ముల్కు అనుపీరుడును, ముగ్గురును నొకటిగచేరి ఏడునైదువేలగుఱ్ఱపుదళము,ముప్పదివేల పదాతులు తోడరా గోలకొండ దక్షిణప్రాంతముల జొరబడి యాక్రమించ మొనసినా రనువార్త సుల్తానుకుతుబ్షాకు తెలియవచ్చినది. ఈయపద్రవము నెరిగి వాడు తనమామ యగు హసన్‌నిజాంషాతో మంత్రాలోచనచేసి, కల్యాణి కోట ముట్టడివదలి తనరాజధానికి మరలెను. ఇంతటితో నచటియుద్ధసన్నాహ మంతరించవలసివచ్చినది. హసన్ నైజాంషా తనయనుచరులగు కాసింబేగు, మూలానా

యినాయఁతుల్లా అనువారిని రామరాయని యొద్దకు సంధి రాయబారమునకై పంపెను. అపుడు కుదిరినసంధి సమ యము లివి :

(౧) కల్యాణికోటను తెగుపార ఆలీ అదిల్షాకు వదలి వేయుట. (౨) తనకు (హసక్ నైజాంషాకు) సహాయుఁడై వచ్చినమురీమా ఇమామల్ ముల్క్ బలమునకు సేనానియై పరపడిమునారికి తీవ్రమైన యుపద్రవముల నాపాదించిన జహంగీర్ ఖానుని చంపుట. (౩) హసక్ నైజాంషా తానే రామరాజునన్నిధికి వెళ్లి యీరాజన్యుని యొక్క యున్నతిని తాను పరిగణించుటకు సంకేతముగ నాయన చేతినుండి తమలపాకు పుచ్చుకొని మరలుట.

తనరాష్ట్రము శత్రులదాడినుండి మిగిలించుకొనుటకై హసక్ నిజాంషాయిట్టి పరిభవసమయములకైనను ఒడంబడ నలసి వచ్చినది. తనశిబిరముననున్న జహంగీర్ ఖానుని తానై తనకింకరులచేత చంపించెను. అటుపిమ్మట రామ రాయని శిబిరమునకు వెళ్లి నారాయడు లేచివచ్చి కర మిచ్చి లోపలికి పిల్చుకొనిపోయినతోడనే సుల్తాను డా పరాభవమున కోర్వలేక లోపలికంటు పైగొన వైందవుని చేయి తాకుటతో తనకు మైలసోకెనో యన్నట్లు చెంబు తో నీరుతెమ్మని చేతులు కడిగికొనెను. ఇది మూచి

రాయడు పొంగినచ్చు కోపము నణచికొని వీడు తన కభ్యాగతుడై యుండి తప్పించుకొనెగాని, కాదేని వాని కండచేతులు తెగగొట్టించి వానిమెడకు తగిలించియుందు ననని పౌరుషమాడి తానును చేతులు కడుగుకొన్నవాడాయె.

కడచిన రెండు సన్నాహములందు విజయనగరపు సేనలు తమ విజయధాటిచే అహమ్మద్‌నగరమున కాపాదించిన యుపద్రవము లనేకములనిమాత్రము ఫరిష్టా సూచించియున్నవాడు. చిరకాలము మెరుగుచు నచ్చిన కంటుతో నీదుండగములు సల్పిసట్టున్నది. ఈసన్నాహములందు హైందవులు మనీదుల కూలద్రోచిరనియు, కొన్నిటిని గుఱ్ఱపులాయములుగ నుపయోగించిరనియు, కొరానును లక్ష్యపెట్టలేదనియు, స్త్రీలమానము తీసి పరిభవించిరనియు, మహమ్మదీయుల పవిత్రస్థానముల జొరబడి యందు తమ విగ్రహముల ప్రతిష్ఠించి పూజలు సల్పినట్టును సూచించియున్నాడు గాని యీతుదిభాగమును గమనించినపుడు నీవివరణమంతయు నతిశయోక్తిగ నుండునని తోచుచున్నది.

బిజాపురమున కుపకృతి

సుమారిదేసమయమున రామరాజు బిజాపురపు సుల్తానునకు మరియొకయుపకృతి గావించుట పొసగినది.

అదిల్‌షాయొక్క తండ్రి జీవించి యధికారమున నున్న పుడు తనతమ్ము డగు అబ్దుల్లాయను రాజన్యుని మొదల నాదరము చూపుచున్న కారణమున వాడు రాజ్యమును వదలి గోవాకు పోయి యచట నెలకొనియుండెను. వాని యాప్తులు కొందరు వానిలేనిచో బీజాపూరు సింహా సనము నెక్కుమని పురిగొల్పి పోర్చుగీసువారి సహాయ ముతో కొంత సైన్యము తీసికొని బీజాపురముపై దండువెడ లెను. అప్పుడు ఆలీ అదిల్షా మరియొకసారి రామరాజు సహాయము కోర నందుపై విజయనగరమునుండి పదు నైదువేలసైనికులు వచ్చి యబ్దుల్లాను తరుమగొట్ట నతడు అహమ్మద్ నగరమునకు శరణమునకై పరుగెత్తెను. అక్కడిసుల్తా బురాపా వాని ననునయించుటకు మా రుగ చెరలో నుంచినవా డాయె. పిమ్మట కొంతకాలము నకు ముక్కుడై తనపూర్వనివాసమగు గోవాకు మరలి యచట వైష్ణవుడై యంతరించెను.

అహమ్మద్‌నగరపు సుల్తాను హసన్ నైజాంషా ఆతని అల్లుడు గోలకొండ సుల్తా ఇబ్రహింకుతుబ్షా లిద్దరికి రామరాజు వెనుకటి సన్మానమందు గావించిన పరా భవము హృదయశల్యమై వేధించుచుండె కాబోలు. ఆ తరుణమునే గోలకొండ సంస్థానపు దక్షిణ ప్రాంతములం

దున్న కోటల కొన్నిటిని రాయలబలము లాక్రమించు కొని యున్నందువలను నాసుల్తానుడు రామరాయలపై నలుక వొడమి విముఖుడై యుండెను. మామ హసన్ నిజాంషా రామరాయనికి నీరవైరియనుట చెప్పనవసర ముండదు.

ఈయధ్యాయమున వివరించిన తీరున తన మొదటి సంకల్పమును సాధించుటకునై రామరాజు సుల్తానుల వర్గమున మిత్రభేదమును కలిగించుచు తాను తటస్థుడైనట్లే యుండి ఒక్కొక్కప్పుడు ఒక్కొక్కసుల్తానుపక్షము జేరి యెదిరిని మార్కొనిపరాక్రమించి నిల్వ గల్గుట లోలోపలవారందరికిని యూరాయనిపై నుద్వేగమును పుట్టించినది. ఆతనిమెదయందు తన విజయసరణి పొగరును పుట్టించియుండిననను పుట్టించియుండనోపు. ఈ మూలము సుల్తానులందరు నొకటిగ కూడి సంప్రతించి తమబలములనంతయు పోగుచేసుకొని యెటులైనను రామరాయని మట్టుబెట్ట సంకల్పించిరి. ఆసంకల్పమే తాళికోటసమరరంగమును రామరాజునకువీర స్వర్గసోపానముగ మార్చినది.

సదుమూడవ యధ్యాయము

వైరివర్గపు మేలుకొల్పు

తే. అఖిలసమ్మతి గావించుసతియు, బహువి
చారములు దోసు నం దొక్కసరణి నడపు
నసియు నాఁగానునాఁ జేయునదియు నివ్వి
ధంబు లుత్తమమధ్యమాధమము లండ్రు

—భాస్కరరామాయణము. యు. ౫౯.

ఇంతవరకు దూరపుచూపు లేక స్వార్థపరులై యొకరి పైనొకరు పడి పోరాడుచున్న మహామ్మదీయసుల్తానుల వర్గమునకు రామరాజుచే గల్గినపరాభవమే కలికమై కనులు విప్పజొచ్చెను. అందరు కలసి మొనసినగాని రామరాజు నెదిర్చి మిపుమరనంద సాధ్యము కాదను తత్త్వము వారికి గోచరమాయె. హసన్ నిజాంషా రామరాజుచేత బడుచువచ్చిన నవమానపుకడగండ్లు వానికి హృదయకంటకములై నడుమ నాటుకొన్న చలమును పెంచియుండనోపు. రామరాజుసైన్యములు వాని రాజ్యమున ప్రవేశించి కొట్టి కొల్లలాడిన సమయము లెన్నియో.

తక్కినముగ్గురు సుల్తానులతో సంప్రతించి, యొక్కటిగా మొనసి రామరాజును తాకి వాని పొగరు నణచుటకు మొదట మొనసినవాడు అహమ్మద్ నగరపు సుల్తానుడని కొటో ప్రాసియున్నాడు. ఫెరిష్టా ప్రాతల ప్రకారము బిజాపూరుసుల్తాను డగు ఆలీ అదిల్షాయే దీనికి మూలమని తేలుచున్నది. తండ్రి చచ్చి, తాను సింహాసనస్థుడై యున్నకాలమున నిదే అదిల్షాపైబడి వాని పదభ్రష్టునిచేసి రాజ్యమునుండి వెడలనడచిన యపకారి ఈహసన్ నిజాంషాయే. ఆవిషాదసమయమునను ఆలీ చేయునది లేక రామరాజునొద్దికి వచ్చి శరణువేడుట. రామరాజు వానిని గౌరవాదరములతో రాజధానియందు నిల్పుకొని పుత్రవాత్సల్యముగ మన్నించి చేరదీసినదపుడే. అంతేకాక, హసన్ నిజాంషాను ప్రతిఘటించి ఆలీని మరల సింహాసన మెక్కించుటకు బలములతో వెంటబోయినవాడు వేంకటాద్రి. ఆలీ పినతండ్రియగు అబ్దుల్లా రాజన్యుడు అసద్ ఖానుని తోడుగా గొని వాని పదభ్రష్టునిచేయ మొనసిన పుడు తన్నాదుకొని సింహాసనము మిగిలించి యిచ్చిన యుపకారము రామరా జొనర్చినదే. కల్యాణి కోటను రెండుసార్లు ఆలీ అదిల్షా కిప్పించినవాడును నారాయడే. ఆయనకును ఆయన రాణికిని ఆలీ యందున్న పుత్ర

వాత్సల్యము గాఢమైనది. అట్లుండియు రామరాజును వంచుటకు ఆలీ సమ్మతించినా డనుటయే యాశ్చర్యము. అందరికన్న ముందు తానే యందుకు మొనసినాడన్న సమ్మతకే కష్టము. చరిత్రయందు మరియొక చోద్యము కాననచ్చుచున్నది. ఇంతటి యుపకారజాలమును మరచుట కియ్యది కారణమైయుండునా? ఒకానొక ప్పుడు ఆలీ అదిల్షా రాయబారి యొకడు విజయనగరపు దర్బారునకు వెళ్లియున్న కాలమున రామరాజు వినోదములుసల్పిన దొమ్మరివారికి ఆహారమునకై కొన్ని పందుల నిప్పించినట్లును, అది యాసాహేబు చూచి పందులుతినునట్టి హిందుస్థులురోతవారని యూచిత్యమెరుగక నారాజు నెదుట తూలనాడెననియు, అందుకు రాజు వాని నపహసించుచు, పందులతినుటయే రోతయైనయెడల వానివిస్థములోని గింజలనేరుకొని తినుకోళ్లిను మ్రింగువా రెంతటిరోత వారోయని యుపాలంభించి వానియెదుట పరీక్షించి చూపి నందుకు వాడు కుపితుడై అదిల్షా యొద్ద కేగి మహమ్మదీయమతమునే రామరాజు తూలనాడె నని మొరబెట్టినట్లును, ఆమూలమున గల్గిన చలముచే నీయుద్వృత్తము నకు ఆలీ మొనసినట్లును గాథ యొకటి యున్నది. అది నిజమైయుండునా? ఎటులైననేమి, రామరాజు రాజ్య

మందు అగువదిరేపుపట్టణములు, ఐశ్వర్యవంతములైన జన పదములు కలిగి విశాలములైన బలముల నేకరించియున్నా డనియు తెలిసి నలుగురు సుల్తానులు కూడి యొకటియై మార్కొన్నగాని కార్యము విఫలమగునని హసన్ నిజా మునకో, అదిల్షాకో మొదట త్రోచియుండవలె ననువరకు నిజము. ఆలీఅదిల్‌షా తన సేనానియగు ఇఫ్తార్ ఖానుని సుల్తానునొద్దికి రాయబారము పంపి యడుగ వాడినన్నా హమునకు కలసిరాను సమ్మతించుటయెకాక హసన్ నిజాం షాకును, ఆలీఅదిల్షాకును పోలాపురపువిచారమున చాల కాలమునుండి వచ్చినస్పర్ధలు సవరించి వారిసఖ్యమును బలపరచుటకును మొనసి తనమంత్రియగు ముస్తఫాఖా నుని హసన్ నిజాంషాయొద్దికి రాయబారము నంప వా డుభయులకు సఖ్య మలవరచుటత్రోగూడ బాం ధవ్యము లొనగూర్చుట భద్రమని తలచి యాసుల్తానున కాసందేశము నివేదించెను. ఫెరిష్టావ్రాతప్రకారము ఆసందేశ మిదియే:

"భామనీసుల్తానులకాలమున అందరు కూడి యొక రాజుయొక్క కేంద్రప్రభుత్వమున కనువర్తులై యుంటిరి. అప్పుడు రామరాజు బలములతో సమానములైన బల

ముల నిల్చి నిర్వహించుట మీకు సాధ్యమై యుండెడిది. ఇపుడన్నచో యట్లుగాక నలుగురును వెవ్వేరుగ స్వతం త్రించి వర్తించుచున్నారు. అందరికి సామాన్యశత్రుడగు వాని నెదిరించవలె నన్న, నలుగురుచేరి యొద్దికతో పని చేయుట యవసరము. కర్ణాటకమున నధిపతుల నందరిని రామరాజు వశవర్తులనుగ జేసికొనియున్నవాడు. మహా మ్మదీయరాజ్యములందు ఈరాజుయొక్క ప్రభను సమ యించి మసీదులును, పవిత్రస్థానములును నాస్తికులగు హైందవులు చొచ్చి యగౌరవపరచకుండునట్లు చేయుట మనకు ధర్మము. కాదేని సర్వేశ్వరుడు రక్షణకై మన వశము చేసియుండు ప్రజావర్గ మిడుమలపాలు గావలసి వచ్చును."

ముస్తఫాను రాయబారము సంపూర్ణముగ ఫలవం తమై అహమ్మదునగర బిజాపూరు నవాబులసఖ్యమునకు కుదురయ్యెను. వివాహసంబంధము లపుడె నిర్ణయింప బడినవి. హసన్ నిజాంషాకుమార్తెను ఆలీ అదిల్షాకు నిచ్చునట్లుగను, షోలాపురము అల్లునికి నరణముగ నొసగు నట్లును, ఆలీ అదిల్షా చెల్లెలు ఫాలూబీబి హచ్యాసుల్తానాను హసన్ నిజాంషా కుమారున కిచ్చి వివాహము జరుపునది.

గను నిశ్చయమైన దపుడే. ఈవివాహబంధములు రామరాయని మట్టగించుటకు గొప్పబంధములై పరిగణింప బడెను.

ముస్తఫాను డచటినుండి బిజాపురమునకు వచ్చి లగ్నపత్రికల వ్రాసి రామరాజును మార్కొనుటయందు కట్టుగదలకుండునదిగ సుల్తానుతో ఘోరప్రమాణము చేయించినవాడాయె. వెంటనే పెండ్లిండ్లును, ఉత్సవములును, అహమ్మద్‌నగరమునను, బిజాపురమునను, మహావైభవసంభ్రమములతో వెలయించిరి. ఈముగ్గురి సుల్తానులతో బీడరుబరీదుషాసహితము కలసికొనెను.

సప్తనాల్గవ యధ్యాయము

సమరసన్నాహము

క. రెండుబలంబులవారలు
నొండొరులపలకం బెఁ జాల నుక్కుమిగిలి యెుం
డొండి కడంగుచు నుజ్జ్వల
చండస్థితి నొప్పిరపుడు జగతీనాథా!

— భారతము, భీష్మపర్వము.

ఈ యుదంతమంతయు రామరా జెరిగి తనపటుమున తగినసన్నాహము చేయ సమకట్టి కృష్ణానది దక్షిణతీరము మొదలు సింహళద్వీపమువరకు తన సామంతవర్గముల నుండి బలముల ప్రోగుచేయ మొదలిడెను. అపుడు మధుర నేలుచుండినవాడు విశ్వనాథుని కొడుకు కృష్ణప్పనాయకుడు. కార్యాంతరములచే తాను వెడలివచ్చుటకు కాక తనమంత్రి అరియనాథమొదలియాగును తగిన సైన్యముతో పంపెను. ఆపరివారమందు కర్ణాటకదేశాధిపతి యగు బసవరా జనువీరుడును కలసివచ్చినట్లు పాండ్యశాసనములు పుదుక్కోటలో నీవల వెలువడినవి.

ఈనడుమ ఆలీ అదిల్షా రామరాజునొద్దకు తనరాయ బారి నంపి బిజాపురమునుండి అంతకుముందు తానాక్రమించుకొనియున్న యట్‌ఫిర్, బాగల్‌కోట, రాయచూరు ముద్గల్‌దుర్గముల తన కొప్పచెప్పనదిగ వ్యాజ్య కారణమునకై సందేశమునంప నారాజారాయబారిని పరిభవించి నగరునుండి వెడలనడచెను. సుల్తానులనొద్దికలను భద్రపరచి మొనయించుట కిది యాతరుణమున సన్నిహితకారణ మాయె.

పిమ్మట నలుగురు సుల్తానుల సమాగమము బిజాపురమునొద్ద నయినది. ఆసమయమున అతిథ్యమంతయు అదిల్షాదే. ఈఘట్టమందు మహారాష్ట్రులు ప్రవాసియించిన చరిత్రాంశము భిన్నించుచున్నది. ఆలీ అదిల్షా రామరాజుపై చేయివేయతలచుట కూడదని విఘటించినట్టును, నాపై తక్కినముప్పురును తమసేనలతో తనరాజ్యమును దాటి విజయనగరమున చేరుటకైనను దోవనీయుమని వేడకాదని నిరసించెననియు యిందలిసారాంశము. ఇం దే మాత్రము సత్యమున్నదోగాని తుదకు ఆలీ అదిల్షా మహమ్మదీయమిత్రమండలితో చేరి రామరాజు నెదిరించుటకు సంసిద్ధుడైనది నిజము.

అందరు సుల్తానులు కలసి తమతమబలములతో కూడుకొన్నవారు ౧౫౬౫ సం. డిసెంబరు ౨౬-వ తేదీన అక్కడినుండి దక్షిణోన్ముఖులై వెడలిరి. ఈమిత్రమండలి సైన్యమున పదివేలగుఱ్ఱపుదళము, మూడువేలకాల్బలము నున్నట్లు అప్పటిపోర్చుగీసువారు వ్రాసియుంచినవ్రాతలు తెల్పుచున్నవి. అశ్వసైనికు లాఱువేలకు మహారాష్ట్రులు తురకలతో చేరియున్నట్లును కననగును. ఆకాలమున నీసన్నద్ధకు మహమ్మదీయమతవైషమ్యము కారణము కాదనుట కిది దృష్టాంత మనజెల్లును. వైరివర్గపుబలములందలి వీరవరులనుగూర్చి విమర్శింతము. గోలకొండ ముస్తఫాఖానుడు మొనగాడని పేరుగాంచినవాడు. తన సుల్తానునకు సచివుడన్నను సేనానియన్నను వీడె. ఆకాలపు తురుష్కవీరలోకమున నగ్రగణ్యుడని లెక్కింపబడినవాడు. ఇతనిపేరు కమాలుద్దీన్. హుసేన్ ముస్తఫయను నది బిరుదుమాత్రమే. తనదేశమును కాపాడనెంచిన యుపకారజాలమునకై సుల్తానుడు మెచ్చి గౌరవించి యిచ్చిన బిరుదావళి గోలకొండమచ్చిద్వారముపై చిత్రింప బడియుండుట నేటికిని కననగును. హుసేనాఖినాయతుల్లా అహమ్మద్‌నగరమునకును, కిష్వర్ ఖాన్ బీజాపురమునకును సేనాధిపతు లనబరగినవారు. రిఫాయత్ ఖాన్ అను

మరియొకవీరుడు గోలకొండసుల్తానుని భృత్యుడు. దక్షిణ భాగమున కొంతప్రాంతమును తనప్రభువునకు గడించి యిచ్చినట్లు వీనికి ఖ్యాతి. ఈసంయుక్తబలమంను మహారాష్ట్ర లాసువేలమంది అశ్వసైనికు లుండినట్లు ముందు చెప్పబడి యున్నది. యశ్వంతరావు,భోజమల్లునాయకుడు, దేవనాయకుడు, విశ్వాసరావు, కోళేరా వనుట యిందలినాయకుల పేర్లు. రామరాజుబలమున డెబ్బదివేలగుఱ్ఱపుదళము, తొంబదివేలపదాతులు నుండి పోరినట్లు ఫెరిష్టావ్రాసియున్నాడు. పేరుతెలియని గోలకొండచరిత్రకారు డొకానొకడు వ్రాసియుంచిన వ్రాతను జూడ గుఱ్ఱపురౌతులు లక్ష, కాల్బలము మూడులక్షలునున్నట్లు వ్యక్తమగుచున్నది. 'కౌటో' 'ఫేరియా' యనుపోర్చుగీసు ఐతిహాసికులు, అశ్వదళము లక్షయనియు కాల్బలము ఆరులక్షలనియు లెక్కగొని గుర్తించియున్నారు. స్వయముగ రామరాజును, తమ్ములు తిరుమలవేంకటాద్రులు నీసేనలకు నాయకులై నిల్చి పోరినవీరులు. రామరాజున కపుడు వయసు డెబ్బది యని ఫెరిష్టా వ్రాసియున్నాడు. బురాని మసిర్ (Buran-i-Ma'asir) అను మహమ్మదీయుడు వ్రాసియిచ్చిన కైఫీయతునందు ఎనుబదిసంవత్సరము లని గుర్తింపబడి యున్నది. పోర్చుగీసువారు వ్రాసియుంచిన వ్రాతలు గంటి

మేని యూరాజు వయ స్సపుడు తొంబదియూరేడులని యేర్పడును. వీరు పలుమారులు విజయనగరమున రాక పోకలు చేయుచు సమక్షమున పలువిషయములగూర్చి యూరాజుతో సంప్రతించుచు నున్నవా రైనందున వీరి యూహాసత్యమునకునన్నిహితతరమైనట్టొప్పుకొనతగినది.

శుద్ధాంతమున వీడ్కొల్పు

ఈసమరకర్కశుడు యుద్ధమున కుపక్రమించి వెడలు టకు పూర్వము రాణివాసమున నప్పటికి సజీవయై యున్న తల్లిని సతీవర్గమును ననునయించినయుదంతము చెందోర్కర్ అను మహారాష్ట్రచరిత్రకారుడు తాను వ్రాసియుంచిన 'విజయనగరనాశ' మనుగ్రంథమున నిట్లు వివరించియున్నవాడు. రామరాజు పట్టపురాణిపేరు సత్య భామ. వెలగలభూషణముల నొసగి యామెను పరితోష పెట్టెను. రైవచింతామణి రెండవ భార్యపేరు. ఆమెకు నట్లే పారితోషికముల నొసగి రంజింపజేసినపిమ్మట మానమోహిని యను మూడవభార్య శుద్ధాంతము నకు వెళ్లి యామె నదేతీరున ననునయించి వీడ్కోలు నందినవాడాయె. ఉద్యానవనములనుండి వివిధములగు ఫలరాసుల తెప్పించి వారందరి కొసగెను. కడపట తన తల్లి చంద్రశాల యంతఃపురముజేరి దర్శింప నాసాధ్వి,

కొమరకును పుణ్యాహవాచనములు నాశీర్వదించి సాగర మణులత్రోవ దృష్టితీసి పారవైచెను. మహమ్మదీయసుల్తానుల శత్రువర్గము తన్నెదిరింప సమకట్టుటయు, వారినణగ ద్రొబ్బుమని బ్రాహ్మణులకు కర్ణుచుండిన యుద్రవనములనుగూర్చి యు విశదపరచి వారి నిగ్రహమునకై తా నుద్యమించు బోవునట్లును తనవిజయమునకు దీవనలనేడ నాసాధ్వీమ తల్లి, యనుమానించి యెదిరిం సంధి నోడగూర్చుకొన్న యుక్తమైయుండునేమోయని సూచించినది. ఈ స్థిమాట రాజున కాసన్నాహసమయమున రుచింపదయ్యె. అం కని తుద కామె తనసమ్మతి నోసగి యాశీర్వదించి పుత్రుంచెను. అటుపిమ్మట విశ్రాంతికై పరుండినపుడు తూగుపట్టిన సమ యమున తనచెవిపోగులు నెవరో వెరికి సింహాసనమునుండి బయటి కీడ్చినట్లు దుస్స్వప్నముల కనెనట. వెంటనే రాజు పురోహితులను, జ్యోతిషికులను రప్పించి యడుగ వారు భయములేదనియు, శత్రులు నిర్జింపబడుదురనియు చెప్పిరి. వారికేళశలములను, ఉడుగరలను, పదవేలనిష్కములను వారికి దక్షిణగా నోసగి యారాజు మన్నించెను.

ఆ య త్త శ

తురకలబలము కృష్ణానదిని దాటి దిగి రాసీయకుండు నటుల నదియొక్క కుడిగట్టుపొడువున సేనల నిల్పి కాయ

వలసినదిగ నాజ్ఞాపించి యిరువదివేలగుఱ్ఱపుదళమును ఐదు నూర్ల యేనుగులును, లక్షపదాతులును ఇచ్చి రామరాజు తిరుమలు నంపెను. వానివెంబడి యంతేబలవర్గముతో నన్నమాటగొని వేంకటాద్రియు వెడలినవాడాయె. రాజధానియందు మిగిలిన బలములతో కడసారి రామరాజే స్వయముగ బయలుదేరెను. గుఱ్ఱములు, ఏనుగులు, ఒంటెలు, పశువులు, కల్లంగడపులు, వేటసరికరములు, బొక్కసము, ధాన్యరాసులు, ఇతరసంభారములన్నియు నొకటే సారి రామరాజు తనశిబిరమునకు సాగించినట్లు రామరాష్ట్రచరిత్రకారుడే వ్రాసియుంచియున్నవాడు. విజయనగరముగ గుఱ్ఱము నుంచుకొన్న యొకొక్కపౌరుడును తనవారితో నేనను కలసికొన నాజ్ఞాపింపబడెను.

తురకలసైన్యము తాళికోటదాటి కృష్ణానదియుత్తరమున విజయనగరరాజ్యపుపొలిమేరల జొరబడి పాడు చేయ నారంభించినది. తిరుమలవేంకటాద్రులు నదికిదక్షిణపుగట్టుపొడువున మార్గముల నిర్మించి వానిపై శతఘ్నుల నునిచి యాయత్తము చేయుచుండిరి. ఉత్తరముననుండి తురకలసైన్యము దిగివచ్చుచుండ కృష్ణానదిదాటుట కుండినయొకటే రేవును హిందూబలము లాక్రమించియుండుట వారికి కన్పట్టెను. చారులనంపి మరియొక్కడనైనను నదిని

దాటుట కనువైన చోటును వెదకించిరి. కాని యట్టిది దొరకదాయె.

ఉపాయాంతర మేమియని నిర్ణయించుటకు సుల్తాను లందరు సంప్రతించి మంత్రాలోచన చేసుకొన్న వారైరి. దాటుట కొకరేవు వెతకుటకో యన తమసైన్యము లుత్తరపుగట్టువెంబడి నడుచుచుండవలసినదిగను, అట్లు జరుగుచున్న పుడు హిందూసైన్యములు ఎదురుగట్టు దోవన తమ్ము తాకుటకై తమశిబిరము కదలివచ్చుననియు, నాతరుణమున నున్నదున్నట్టు తమబలములు వెనుకకు మరలి రేవు నాక్రమించుకొనవలెననియు నీమంత్రాలో చనమందు తీర్మానమగుట. ఈపన్నుగడ ననుసరించి తురకలసైన్యము తాకోతాకు మూడుదినములు నది యుత్త రపుగట్టున పరచినవి. హిందవసైన్యము వానిని దృష్టియం దుంచి నదికి దిగబడుసమయమున మార్కొనుటకై తమ తమ పట్టుల వదలి దక్షిణతీరముపొడుగున చాల దూరము సాగివచ్చుచుండునంతలో వా రాక్రమించుకొని యుండిన రేవునకు కాపు లేకపోయెను. శత్రుబలము లీతీ రున విజయనగరసైన్యముల నేమరించి ముందు నడుచు చున్న వారు గిరుక్కున తిరిగి హిందూసైన్యములు తెప్ప రించుకొని మరలుటకుముందే నది రేవును ముట్టడించి దాటి

దక్షిణమునకు జొరబడినవి. ఇట్లు నదిని దాటినవారిలో అహమ్మద్‌నగరపుసుల్తా హుసేన్‌నిజాంషా మొదటి వాడు. పిమ్మట నిరుసేనలు మార్కొన్నచోటు నదికి కొన్నిమైళ్ళ దూరమందుండిన రక్షస్, తంగడిగి యను రెండుగ్రామముల నడుమ బయలు. ఈసమరమున కిది కురుక్షేత్రమో యన చరిత్రయందు 'రక్షస్‌తగ్డి'—రక్షస్ తంగడి యని పేర్కొనబడుట యీకాలమునసే. ఇంతలో రామరాజు తనబలములతో రణరంగపరిసరములకు వచ్చిన వాడై రాచవీటియోధవర్గమును ముందుగ నంపి పరిస్థితులు కనుగొని రమ్మనెను. రాచవీడనునది నెల్లూరు జిల్లాలోని యొకగ్రామము. ధైర్యమునకును, భయములేని తనమునకును నాయూరిబంటులు ఉక్కుతునియలన పేరు గన్నట్టివారు. ఈయల్పబలము ముందునడచి సమీక్షించు చుండగనే తురుష్కసైన్యము కొంత యెదురై యుభయ పక్షములకు పోరుజరిగెను. పరస్పరశరప్రయోగమునందు నిరువైపుల విశేషించి యోధులు తెగిరి. తుదకు తురకల సైన్యమే యోటువడి వెనుకకు మరల సాగెను.

తాకు

రామరాజు తనశిబిరమున భుజించుచున్నట్టే శత్రు బలములు "ఇదిగో వచ్చే" ననువార్త విని లేచి చూచి

నపుడు నాసైన్యములు పైకెక్కి వచ్చుచుండుటగని, తన కాశ్చర్యమైనను సమయస్ఫూర్తిని వదలనివాడై భ్రమ వదలి యవకుఁడోయన యశ్వరాజమునెక్కి తనబలముల సమరాయత్తములజేసి నిల్చెను. తనకుడివైపున తిరు మలుఁడును, ఎడమవైపున వేంకటాద్రియు తమతమబల ములతో చేరి కొలువ రామరాజు నడుమ నిల్చి సుశిక్షిత ములు, ఆయుధాలంకృతములునైన రెండులేలపేనుగులును, వేయిశతఘ్నులును వడిసగ శత్రుసైన్యముల యెదుట నిల బెట్టి పోరునకు పురిగొల్ప నారంభించె. హైందవసైనికులు వస్త్రముల మాని, పట్టుకు తప్పించుకొనుటకై ఒంట నూనె చరుముకొని మొనసి నిల్చిన ట్లప్పటిచరిత్రకారుఁడు వ్రాసియున్నాఁడు. తక్కినదేశల సైనికులు మనోహర ములును, విభవయుక్తములును నగు నుడుపుల ధరించు చుండిరనియు, యుద్ధసమయమున నూనె చరుముకొని వట్టియొడలితో మొనయుచుండిరనియు పీస్ (Paes) అను పోర్చుగీసుఇతిహాసకారుని వ్రాతవల్ల తెలియుచున్నది.

దీనికి తగినట్లు సుల్తానులు తమతమవ్యూహములపన్ని బిజాపురపువాడు వేంకటాద్రిని, గోలకొండ బీడరువారు తిరుమలుని ఎదిర్చి నిల్చిరి. హసన్‌నిజాంషా రామరాజు

నకు ముఖాముఖి నెలకొన్న వాడాయె. మూడుగుంపులవా రును చెరి నాలుగు వంతున పండ్రెండు కేతనముల పన్నిద్దరు ఇమాములపేర నక్కడక్కడ నాటించిరి. అహమ్మద్‌నగ రపుసుల్తానుని యనుచరుడగు ఇఖాసాఖానుడు గుజ్జరుల నెక్కిన ఖురాసాన్ యోధుల యెట్టయెదుట నడుమ మొనయించి నిల్పెను. ఆమ్నారు శతఘ్నులు అహమద్ నగరపు సుల్తానునెదుట మూడువరుసలుగ బారులు తీర్చి యినుపసంకెళ్లతో వానిచక్రముల నొకదానికొకటి సంధించి నెలకొల్పిరి. కోళ్లపందెములందు పుంజులకాళ్లకు కత్తులకట్టివిడిచినట్లు ఏనుగులకోరలకు కరకైన బాకుల నమర్చి వరుసగ నిలబెట్టిరి. ఈ విన్యాసమునకంతయు కర్త చెలాబిఖాఁ. వీని జన్మస్థానము ఆసియామైనరు. అప్పటికే యీతడు ఐరోపాఖండమందు తురుష్కబలముల యం దధికారము వహించి యనుభవమును గడించినవాడు.

పదునేనవ యధ్యాయము

రక్షస్తధ్ధి యుద్ధము

తే. .....భూపాలకోటి మొగ్గరము లెల్ల
గలగగ దిరుగుడువడి నోరగిలగగ లెల్ల
గిల్లగ పల్లడపడి రణక్రీడ సల్పె.

—భీష్మపర్వము, ప్రథమాశ్వాసము, అఱ.

యుద్ధమున కుపక్రమించుటకుముందు తిరుమలవేంక టాద్రులు సమరక్రమమును తమకు వదలి వెనుక నిల్చి నదిగ రామరాజును బతిమాలుకొనిరి. "ఇంతవయస్స య్యును ఇదివరకు శత్రువులకు వెన్నుచూపి యవమాన పడక బ్రతికితిని. ఈచరమదశయందు వెనుకకు మరలి పిరికి పంద యనిపించుకొనుటకు సమ్మతించను." అని వారికి ప్రత్యుత్తరము నిచ్చెను. అది విని సోదరు లిరువురును, మూడువేల గుర్రపురౌతులును ప్రాణములు తెగువరకయి నను సరే పోరెదమని ప్రమాణములు చేసి నిల్చిరి.

ఇంతలో రామరాజు సింహాసనపుపాలకీనెక్క మొన యబోవునపు డాప్తు లగు వీరులు పల్లకి నెక్కుటకు

మారుగ గుఱ్ఱముసెక్కి శత్రువుల నెదుర్కొనుట శ్రేయస్కరమని బతిమాలుకొనిరి. కాని ఆయన వినడయ్యె. శత్రుబలము శిశువర్గముతో బోలినదనియు, మొదటి యడరునకే పటాపంచలై పరచునదనియు, పసిపిల్లలమెదుట జాగరూకత యనవసరమనియు నారాజు తూలనాడి మొనసెను.

శత్రుబలముల మొట్టమొదట తాకినవాడు వేంకట్రాది. ఇతడు పరాక్రమశాలియనియు, తనయన్నకు లక్ష్మణునివంటివాడనియు, సమరమున నభినవార్జునుడనియు పొగడుశాసనము లిప్పటికిని అక్కడక్కడ కనబడుచున్నవి. ఈవీరునియాధిపత్యమున రెండులక్షలపదాతులును, ఇరువదిదైదువేల యశ్వదళమును, అయిదువందల యేనుగులును బలమై నెగడినవి. వీనిగొని తురుష్కపరివంథుల నెదిర్చి వారిసైన్యమును తారుమారుచేసి సమయించెను. పరాక్రమించి సుల్తానులందరి నొక్కుమ్మడిగ వేంకట్రాది యోడించెనని రామరాజీయము తెల్పుచున్నది. ఇది యతిశయోక్తియన్నను ఆలీ అదిల్షా వేంకటాద్రి చెబ్బకు తనసెలవువిడిచి పరచె ననుసంగతి బుర్హానిమసిర్ అను మహమ్మదీయేతిహాసమందే కానవచ్చెడిని.

అపుడే తిరుమలుడును, అతనికుమారుడు రఘునాథుడును తమబలములతో హోరాహోరి పోరి గోలకొండ బీడరుసుల్తానుల నిరోధించి నూర్లకొలది తురుష్కసైన్యముల పరిమార్చిరి. గోలకొండసుల్తాను మున్నచోటు వదలి పెనుకకు మరలెనని యదే "బురాని మసిర్" పెలయించును. తిరుమలుని కొడుకు రఘునాథుడు తండ్రి యంతటివీరుడు. అంతకుముందు జరిగినపోరులో శత్రువుల నుత్తరమునకు తరిమి విక్రమించినవాడు. పోరునం దిరువురికి దెబ్బతగిలి మరలవలసి వచ్చినది. తిరుమలునికి కన్ను పోయినందున పెనుదీసినవా డాయెను. రఘునాథుడు తనకు తగిలిన గాయములతో నసువుల బాసెను.

పదునారవ యధ్యాయము

వీరస్వర్గము

కం. ఆరయ వివృతస్వర్గ
ద్వారము రాజులకు నాహవం బందు మహో
దారులు దొల్లియు నరిగిరి
నీ రీమార్గమున నడవ మెయికొను టొప్పున్.

కం. ఇంటం దెవులునఁ జచ్చుట
కంటెను బాపంబు లొండు గలవె నృపులకున్
బంటుకలను పొలిగల నిది
గంట నిధానంబుఁ గంటి గాదే మనకున్.

—భీష్మపర్వము, ప్రథమాశ్వాసము, ౮౮, ౯౯.

ఇది వినిన రామరాజునకు క్రోధాగ్ని ప్రజ్వరిల్లె. ఇంత యగునని తా నెంచియుండలేదు. శత్రువర్గమును శిశువు లని చులకనగ నాడినవాఁడు తనసేనను వారిపై పురిగొల్పు టకు పల్లకి దిగి గుఱ్ఱము నెక్కి, "గరుడా, గరుడా" యని కేకలు వేయుచువారిపైబడి తా కెను, ఆవృద్ధవీరుని తేజఃప్రతా పములకు నెదుట నిల్వఁజాలక గోలకొండబిజాపురము బీడరు సుల్తానులును, వారి సైన్యములును కకావికలై దిక్కు-

దిక్కులకు పరచిరి. రాచవీటియోధులపుడు ప్రదర్శించిన శౌర్యపరాక్రమము లమోఘములు. ఆపిమ్మట హిందవ సైన్యములు,నడుమపదివేలగుఱ్ఱపుదళముతో వచ్చుచున్న అహమద్‌నగరపు సుల్తాను నిజాంషానుమార్కొనినపుడు, వాని రెండువేలసైనికులు హతులై మిగిలినవారు వీపు చూపి అరమైలు పరువెత్తిరి. ఇది రాచవీటివారి దెబ్బ. తమ ప్రభువు శత్రువులతో స్వయముగ పోరుచుండుట గని యాబంటులు తమతమ గుఱ్ఱముల నెక్కి ఖడ్గముల చేకొని వైరులనేకుల పరిమార్చిరి.

ఇంతైనను వైరిబల మాగినదికాదు. రామరాజునెదిర్చి యరికట్టుటకు బిజాపూరుసుల్తాను ఆలీ అదిల్షా చెదరిన తనసైన్యముల ప్రోగుచేసికొని మరల మొనసి నిల్చెను. వీరిద్దరిపోరు తుదగాంచునంతలో అహమ్మద్ నగరపు సుల్తాను ఆలీని కలసికొని పోరుసాగించిన వాడాయె. ఇబ్రాహీంఖాను ఆధిపత్యమున రెండువేలమంది ఇరాగి ఖురాసాణీలుకాం డ్రెదిరించి పోరుచున్నట్టి హిందూ సైనికులు ముందుకు కదలిరి. ఆవిలుకాండ్ర వెనుక దాగియున్న ఫిరంగులవరుస యున్నదున్నట్లు గురిపెట్టి కొట్ట, రామరాజుబలము సమసి చెదరి పరతెంచెను. ఈవ్యూహమును పన్నిన ఇబ్రాహీంఖాను

డానాటియుద్ధమున జయముగొని విక్రమించినవాడు. హసన్ నిజాంషా యీవిజయమున కలరి తనయనుచరుల జేరబిలిచి శత్రుసైన్యము నెదుట తనశిబిరమును నిర్మింప వలెనని యాజ్ఞనొసగెను. శత్రువుల నోడించువరకు నెక్కినగుఱ్ఱమునుండి దిగ ననుశపథము చేసికొన్న వాడాయె. ఈసాహస మపాయపూరితము. ఇది కని రామ రాజు రోషావేశము వైకొన, తనకు నొకసింహాసనమును నిజాముననెదుట వెంటనే రచించి నిల్పునదిగ పరివార ముచ కాజ్ఞ పెట్ట వారు నట్లే చేసిరి. మంచిముత్తైపు జాలర్లు చుట్టును ప్రేలగట్టి బంగారునగిషీతో నలంకరింప బడిన వెల్వెట్ వితానపుమంటపముక్రింద నవరత్నా లంకృతమైన గద్దియ నమర్చిరి. ఆరాజన్యుడు గుఱ్ఱముదిగి దాని నధినసించి తన చేతికందునటులు బంగారువరహాల రాసులను, స్వర్ణభూషణములను తెచ్చిపెట్టునదిగ నాజ్ఞా పించినవాడాయె. ఈసమరమందు వైరుల తాకి విక్రమించిన యోధులకపుడపుడే పారితోషికములనొసగుటకైయీరచ నావిన్యాసము. ఈవైభవమును పరచుచున్నసైన్యములు కనులార జూచినపుడు తిరిగినచ్చిసాహసమున పోరుసాగింప మొనసి శత్రుసైన్యముల నోడించినవి. బిజాపురము గోల కొండసుల్తాను లిక తమకు జయములే దను నిరాశతో

వెన్నుచూప మొదలిడిరి. వెనుకకు మరలిరని ఫెరిష్టాయే వ్రాసియున్నాడు. ముందు పేర్కొన్న మహమ్మదీయేతిహాసమునసయిత మోటమి తప్పదని సూచింపబడినది. పోర్చుగీసుదేశస్థుడగు పైరిమాసూజా యనువాడు రామరాజుతురకల నట్లే యోడించెనని వ్రాసియున్నాడు. బసాత్ - అస్ - సలాత్ (Basatin-us-Salatin) అను మహమ్మదీయులు వ్రాసియుంచిన గ్రంథమందు సహితము హత్తులైన తురకలశవములు రాసులై పొడగట్టెనని యు, తురుష్కులసైన్యమునకు శరదృతు వాసన్న మైనట్టును, నాస్తికులు (హిందువులు) తమశౌర్యాధిక్యముల నపుడు ప్రదర్శించిరనియు గలదు.

అహమ్మద్ నగరపుసుల్తానుడు తన శృంగారమంటప మునే తనబలములకు కేంద్రస్థానముగజేసికొనినవాడాయె. హైందవశత్రువులు ముందున్న ఫిరంగివరుసల సమీపింతురేని వారిని గాల్చుట కాఫిరంగులను రాగి నాణెములచే నించి రూమీఖాను సిద్ధముచేసి యుంచెను. ఈనాణెములు ఫిరంగులనుండి పరపించినపుడు వానిమూతులయొద్ద నున్నవారు ఐదువేలమంది మడిసిరి. విజయనగరపు సైన్యములు చెదరినవి. ఇంతలో కిష్వార్ ఖాలేరీ అను

బిజాపురపుదళవాయి ఐదువేలగుఱ్ఱపురౌతులతో మిగిలిన బలమునడుమ జొరబడినపు డవి నలుదిక్కుల పరచెను.

సుల్తానుల భేదతంత్రము

ఈసమరమునకు పర్యవసానముగ నాకకావికలందు విశేషమొకటి పొసగినది. విజయనగరపక్షమున నిల్చి పోరుచువచ్చినట్టి యిద్దరుమహామ్మదీయనాయకు లున్నదున్నట్లు తామునడుపుచున్న సైన్యములతో పరపక్షము నకు తిరిగిపోయిరి. ఈవంచననుగూర్చి మహామ్మదీయై తిహాసికు డెవడును సూచించియుండలేదు. ఇది సంభవించిన సంవత్సరమునకు విజయనగరపువీథిని పోవుచుండి వినినసంగతి సీసర్ ఫ్రెడరిక్ అనుపోర్చుగీసుపాంథుడు వ్రాసియున్నాడు. ఆవ్రాత యిది:

"ఈనలుగురుసుల్తానులు మోసముచే దప్ప విజయనగరపుచక్రవర్తిని గెలువరైరి. ఈరాజు హైందవుడు. తన సేనానివర్గమందు మహామ్మదీయవీరులిద్దరుండిరి.లోలోపల వీరొక్కొక్కరును తొంబైవేలసైన్యమును నడుపుచుండినవారు. తమరాజుపైననే యవితిరుగబడునట్లు ఫితూరిచేయుటకు మొదలుపెట్టినట్లున్నది. విజయనగరపురాజు శత్రుసైన్యమును సరకుగొన్నవాడు కాడు. బాహాటముగ యుద్ధ

రంగమున నుభయసేనలు కలియబడినది నాల్గుగంటల వేవే. వీరిద్దరు క్షోభనుపుట్టించి కళవళ మందినటుల నటించి యందరు చూచునట్లు పరువెత్తసాగిరి." ఆక్వే టిల్ డూ పెరన్ (Anquetil Du Perron) అను మరియొక పోర్చుగీసుచరిత్రకారుడు సహితము యుద్ధమధ్యమున నిద్దరుసేనాధిపతులు తిరిగి పోయినందుచే రాజున్కు ఓటమి యాసన్నమాయెనని చెప్పియున్నాడు.

మహమ్మదీయవీరులు విజయనగరపు హైందవసేనలో నధికారపదవి నెట్లువహించిరనుట యాశ్చర్యము. రామ రా జింతటి యింగితజ్ఞుడయ్యు వీరిని కొలువునందు నిల్పు టకు కారణ మేమైయుండెనా యనుట శోధించ తగినది. ఈయిద్ద రెవరో, వార్ల పేర్లెవ్వియో జాడలు లేవు. రామ రాజు అయినుల్ముల్క్ అను మహమ్మదీయానుచరు నొక్కని 'అన్నా'(భాయీ)యని పిల్చుచుండినట్లు ఫెరిష్టా వ్రాతలవల్ల తెలియుచున్నది. ఆయిద్దరిలో వీ డొకడయి యుండవచ్చునా యని చరిత్రకళానిపుణు డగు రెవరెండు హీరాస్ అనుమానించుచున్నాడు. వీనితండ్రి నానామా లూకా యనువాడు బిజాపురసంస్థానమున నధికార పదవి నందియున్నపుడు బేవినహాళ్లిగ్రామమును బ్రాహ్మణుల కినాముగ నిప్పించినట్లు శాసనమొకటి బయల్పడియున్నది.

వీడే ౧౫౩౩-వ సంవత్సరమున బిజాపురపు సుల్తానుడైన ఇబ్రహీం అదిల్షాచే రాజద్రోహమునకు దేశమునుండి తొలగగొట్టబడినవాడు. వాని కొడుకు అయినుల్ ముల్క్ తనతండ్రికైన ఘోరపరాభవమును సహించలేక బిజాపురమువదలి రామరాజుకొలువున జేరియుండెను. ఆకారణమున రామరాజునకు ద్రోహమొనర్చినవారిలో నొకడు మరియొక రాజద్రోహిపుత్రుడై యుండవచ్చుననుట సంభావ్యము కానగు.

ఈద్రోహవర్తనముచే రామరాజు సైన్యములు కట్టు తప్పి చిందరవందరలు కాజొచ్చెను. అపుడే యావీరునికి గాయమొకటి తగులుట పొసగి శ్రాంతుడై పల్లకినెక్కి శిబిరమునకు మరలుచుండిన సమయమున అహమ్మద్ నగరపు బలముల యేనుగొకటి రభసముతో సమీపించినది. వాహకులు వెరచి పల్లకిని దిగవిడిచి పరచిరి. పల్లకి దిగినడచిపోవ యత్నించినపుడు రాజు శత్రువులచే జిక్కెను. వారు నాతని వెంటనేచెలూబిహూమిఖానునొద్దికి కొనిపోయిరి. ఆతురుషుడుచిక్కినరాజునుఖడ్గముతో తెగవేయమొనసెను. ఆతరుణమున విజయనగరపు సేనాధిపతి దళపతిరాయ్ అనువాడుచూచి చంపవద్దని వారించి దివ్యబరీదునొద్దకు కొనిపొమ్మను నదిగ సూచించెను. ఇంతలో

హసన్ నిజాంషాకు ఈసంగతి తెలిసి యాతని యెదుటకు రాజు కొనిపోబడినపుడు శిరశ్ఛేదనమునకు నాజ్ఞనొసగిన వాడాయె. పోర్చుగీసుచరిత్రకారుడు కౌటో వ్రాసిన చొప్పున హసన్ నిజాంషా తన చేతులార ఖడ్గముతో రామరాజు శిరస్సును తెగవేసి "నా కసి తీరినది. దేవుడు న న్నేమి చేసినను చేయనిమ్ము" అని విరమించె నట. ఈవిషాదాంతము నొక్కొక్కచరిత్రకారుడొక్కొక్కవిధముగ వివరించియున్నాడు. "ఈఖలునితల శరీరము నుండి వేరుచేయబడి సుల్తానుగుఱ్ఱపుకాళ్లక్రిందికి దొర్లించబడిన" దని ఆలీ ఇబ్రహీంజుబైరీ వ్రాత చూపుచున్నది. తలను గడ్డితో నింపియుంచినట్లు మరియొకచోట కనఁబడును. విజయనగరబలముల కీతనిచావునుచాటుటకునై పొడుగగు బల్లెమున కాతలను గ్రుచ్చి చూపునట్లు అహమ్మద్‌నగరపుసుల్తాను డాజ్ఞాపించెనని ఫెరిష్టా వ్రాసియున్నాడు. రాజు పట్టుబడినతోడనే ప్రాణ మెక్కడ తీయనున్నారో యని భయమంది ఆలీఅదిల్షా నిజాంహసన్ షాయొద్దికి పరుగెత్తుకొనివచ్చి వారించునంతలో రాజుతలను తెగవ్రేసి యుండిరనియు, ఇదిగని యాసుల్తానుడు మిక్కిలిదుఃఖించెననియు, కౌటోవ్రాత వెలయించుచున్నది. హైందవేతిహాసికులు వ్రాసియున్నప్రకార మారాజు చెరనుంచబడు

నవమానము మిగిలించి యుపకారము కట్టుకొనతలచి ఆలీ తానే ఖడ్గముతో పోరాడుసమయమున తలతెగ వేసినందున రామరాజు అస్తమించెనని యటుపిమ్మట పుట్టినశాసనములు ప్రకటించుచున్నవి. రాజుశిరస్సును కాశికి పంపినట్లు మహారాష్ట్రచరిత్రకారుడు ఛందోర్కర్ వ్రాసిపెట్టియున్నాడు. ఆతలకు నూనెతో కలిపిన సిందూరమును పట్టించి భద్రపరచి యేటేట ఇన్నూట యేబదినాలుగుసంవత్సరములు మహమ్మదీయభక్తవర్గమునకు చూపబడుచువచ్చెనని మరియొకయితిహాసికుని వ్రాత తెలుపును. హసన్ నిజాంషాయాజ్ఞచొప్పున రాజు తలను తెగనరికినవెంటనే బల్లెమునకు గ్రుచ్చి రాజు చచ్చెనని చాటించినపుడు హైందవసైన్యములు చిందర వందరలై విజయనగరముతట్టు పరచినవని ఫెరిష్టా వ్రాసియున్నాడు. అట్లు పారిపోవువారిని నిజాంషా వెంబడించి ఖడ్గమున నరికెనని యు, పడినపీనుగులు బయలంతయు పర్వియుండెనని యు బురాని మసిర్ చెప్పుచున్నది. ఈహత్యచే ప్రవహించినరక్త మేటినీటినే యెట్టిజేసెనని ఫెరిష్టా వ్రాత తెలుపును. ఆయుద్ధమందును, పిమ్మటను హతులైన హైందవనాస్తికుల యొట్టుసంఖ్య లక్షకుమించెనని బసా

బ్రిగ్-అస్ - సలాతిన్ (Basatin-us-Salatin) ప్రకటించు చున్నది.

ఫెడరిక్ అను ఇటలీదేశపుబాటసారి వేంకటాద్రి తన యన్న రామరాజుతో నసుఖులబాసినట్లు వ్రాసియున్నవాడు. పోర్చుగీసుచరిత్రకారుల వ్రాతయు దీనికి సరిపోవుచున్నది. తప్పించుకొని దూరపుదుర్గమునకు వెళ్ళెనని ఫెరిష్టావ్రాతలవల్ల కనగును. రామరాజీయగ్రంథమును చెప్పటల్లే. యుద్ధమైన రెండుసంవత్సరములకుపిమ్మట చెక్కించిన కృష్ణాపురపుతామ్రశాసనము చూడ వేంకటాద్రి బ్రతికియున్నట్లు తోచుచున్నది. చంద్రగిరికి పోయియుండవచ్చు నని మరియొక యూహ.

యుద్ధానంతరము తురుష్కులు హిందవులను విజయనగరమువరకును తరుముకొని పోలేదు. రణరంగమందే పదిదినములు నిలిచియుండిరి.

హిందవులసర్వస్వమును శత్రువులచేబడియె. అమూల్యములైన భూషణములు, గుడారములు, ఒంటెలు,ఏనుగులు,గుఱ్ఱములు,భేరీలు, కేతనములు,ఆయుధములు, ఇతర యుద్ధోపకరణములుదాసదాసీజనవర్గములన్నియుశత్రువుల వశమైయున్నదున్నట్టువారు భాగ్యవంతులైరి. దిగవిడచిన

యేనుగులనుమాత్రము సుల్తానులు పంచుకొని మిగిలిన కొల్లయంతయు సైనికులకే వదలిరి. ఛందోర్‌కర్ వ్రాసిన చొప్పన రామరాయడు రణభూమికి కొనితెచ్చిన సరకు సంబారములవెల ౧,౨౩,౫౭,౮౧౧ వణములని లెక్క పెట్టబడినది. ఆణిముత్తెములు, మరకతమాణిక్యములతో నొప్పి రామరాజు మెడ నలంకరించిన హారమొకటి అహమ్మద్‌నగరమునకు కొంపోబడెను. ఈసమరము జరుగుట ౧౫౬౫ సంవత్సరము జనవరి ౨౫ వ తేది.

పదునేడవ యధ్యాయము

అస్తమయము

ఉ. అంచనివారలెల్లను జయంబునఁ బొంగునుఁ బేరెలుంగు లం
దంచఁ జెలంగఁగాఁ జెలుచు నార్వఁగ నొత్తిలి నవ్వ నాకసం
బందినయట్టి ప్రోఁత విని యక్కడ వోవఁగ నుల్క రప్పు త
మ్మం చడనఁ బడిఁ వెడలుసూఁకలు ప్రాయుటగాఁదలంచుచున్.

—భారతము, సౌప్తికపర్వము, ప్ర. ౫.

శత్రువుల కొల్ల

ఈఘోరమగు ఓటమియొక్కవిషాదవార్త రాజధాని విజయనగరమున వినవచ్చినతోడనే యందలిజనులు భయకంపములకు పాలైరి. ఇక జేతలగు సుల్తానులు నగరము ప్రవేశింతురేని తమకు చావో దాస్యమో తప్పదని జడిసి యార్తులై తలదాచి తప్పించికొనుటకు యత్నములు చేయుటతప్ప మఱియేమియు వారికితోచదాయె. రాజాంతఃపురమున నెలకొనియున్న రాజకుటుంబమును, యుద్ధరంగమునుండి మరలిన తిరుమలరాయడును, మిగిలిన మంత్రివర్గమును, సైన్యములును, తదితర

నతిశీఘ్రకాలమున నాపట్టణము విడిచి ధనరాసులు, గజా శ్వములు, సింహాసనము మొదలయినవానితోపెనుగొండ దుర్గపుదిక్కుమొగమై సాగి నడువజొచ్చిరి. అపుడు తెచ్చిన సింహాసనమే యిప్పుడు మైసూరునం దుండునది. అంత వగకు చెరలోనున్న సదాశివుడును నా పరివారముతో వెడలినవాడే. అవసరము దానగరమును వదలిన రాజ న్యులును, విత్తవంతులును విడిచివెళ్లిన ధనరాసులు లెక్క లేనివి. ఇండ్లకు కాపులేనికారణముచే చుట్టుప్రక్కల నడ నుల పొట్టపోసికొను నిషాదవర్గమిదిసమయ మని పురము జొరబడి చేతికిదొరకినదాని నెల్ల కొల్లగొనినది. పది దిన ములు సమరాంగణమందు గెల్పుమత్తుచే నిల్చి విశ్రమించి యున్న సుల్తానుచతుష్టయము మేల్కాంచి విజయ నగరముపై విజయధాటి వెడలసమకట్టెను. సేనలు, దండ నాయకులు, చెరగొనబడిన శాత్రవభటులు ముందునడువ భేరీపటహకాహళశబ్దములతో పెనుక నేనుగుల నెక్కి సుల్తానులు గెల్పుమెరవణి పరగ రాజధాని చొచ్చిరి. రామరాజుతలను పొడుగైన బల్లెమునకు గ్రుచ్చి యెత్తి చూపుచు నడచినదియు నపుడే కాబోలును. ఈయూరే గింపు విజయనగరముచేరెను. సుల్తానులు తమతమ పరి వారములతో నిర్జనములై యున్న రాజాంతఃపురముల

బసచేసిరి. శుద్ధాంతభాగములు వారిరాణివాసములకు వినియోగింపబడెను. ఇట్లాయూర జేతలగు సుల్తానులు నిల్చినకాల మారునెలలు. వారిసైన్యములు వెంటనే యా నగరరాజమును, దానిపరిసరములను కొల్లగొట్టుట కారంభించినవి. దాచినధనమునకై వారు త్రవ్విచూచిన గృహాంగణము లెన్నియో. చిక్కినవజ్రములును, వెలగల యితర రత్నములునుపరివారములువారివారిసుల్తానులకు కానుకగ నొసగుచుండిరి. కోడిగుడ్డంతటి వజ్రపుతునుకి యొకటి బిజాపురపుసుల్తాను ఆలీఆదిల్షాచేతి కందెను. దానిని వాడు తనపట్టపు గుఱ్ఱపుతలతురాయికి దిమ్మెగా నలంకరించెనని పోర్చుగీసు చరిత్రకారుడు కౌటో వ్రాసియున్నాడు.

ఆసమరమందు రామరాజుతల తెగవ్రేయుటతో కసి తీరక, తమవిజయోత్సాహము క్రొత్తదై యుండినట్లే తురకబలములు నగరమందలి గుళ్లుగోపురములను, సౌధములను పడగొట్టినట్లు గుర్తు లిప్పటికిని కానవచ్చుచుండుట నిజము. ఆపట్టణమున కొకవైపున నిల్చియున్న గొప్ప యొంటిరాతి నృసింహవిగ్రహము భిన్నమై యుండుట యాకాలపు దౌష్ట్యమునకు సాక్ష్యమని వేరుగ చెప్పనవసరము లేదు. దేవాలయములందు ప్రతిష్ఠింపబడి పూజ లందుచుండిన విగ్రహము లందు

కానక యాగుల్లు శూన్యముులై యుండుటకును అదియే కారణ మనుటకు సందేహముండదు. ముఖ్యమైన కట్ట డముల నన్నిటిని వానిచిత్రశిల్పముతో అడుగులు పెక లించి రాజధానికి సుల్తానులు నాశమాపాదించినట్లు ఫెరిష్టా వ్రాసియున్నాడు. ఆవ్రాతనుబట్టియే కాబోలు, సూయల్ చరిత్రకారుని యభిప్రాయమును నట్టిదయ్యే కన్పట్టుచున్నది.

సుల్తానుల పైరణ

ఇది సత్యమైయుండునా? ఇప్పుడు మిగిలియుండు శిల్ప భాగములనుమాత్రము శోధించితిమేని యీయిద్దరు చరిత్ర కారులు వ్రాసినంతటి యధికముగ రాజధాని నాశనము కాలేదనుట స్పష్టముగ విచారించి చూచువారిమనస్సులకు తట్టకపోదు.

సుల్తానులునలుగురును ఆరునెలలకాలము రాజధాని యందు నెలకొనియుండిరన్న నానగరరాజమును తమ యధీనమం దుంచుకొని యేలవలె ననుటకేయని భావింప తగియున్నది. అట్లగునేని సుల్తానులే యీనాశనమునకు తొడరి రనుట యసంగతము. మున్నూరేండ్ల కాలప్ర వాహము సద్దులేక, యవసరపడక నగరవైభవమున

కాపాదించిన చ్యుతిభాగము కొంచెమైయుండదు. ఇపుడు చూచువారికి కన్పట్టునాశావిస్తారమం దిదియు చేరియుండు నట్టిదే. ఫెరిష్టా చరిత్రకారుడు తన మతపాయుండతచే హైందవసామ్రాజ్యముపై తురుష్కులు విజయసిద్ధిని ఉన్నవానితో లేనివి చేర్చి బడాయికై యతిశయముగ చెప్పినాడేమొ. కాదేని ఇప్పటికిని చెక్కుచెదరక నిల్చియుండు గణేశవిగ్రహములు రెండు, గొప్ప నాతి నంది, అతిసుందరమగు పంపాపతిగోపురము - ఇవియన్ని యువెనుకటివలె కట్టుకదలకనిల్చియుండుట యసంభవము. విటల-అచ్యుత దేవాలయములు (యిటి కెత్తుకట్టిన గోపుర భాగములు తప్ప)భిన్నము కాకుండుటయు నీనాశనమునకు తోడరిన వాగు సుల్తానులు కారనుటను చెప్పకచెప్పను. వా రట్టి నాశనమున కడ్డుపెట్టియు నుండవచ్చునేమొ. ఇంతేకాదు, ఆసుల్తానులు ఆనగరమున నిల్చినయల్పకాల మందు దానికి తురకసొగసు నీయదలచి కొత్తకట్టడముల తమశిల్పకళావైఖరిని ప్రదర్శింప సమకట్టినగుర్తు లున్నవి. అవి యిప్పటికిని కననగును. రాచనగరు ప్రాకారపు తూర్పుభాగమునను౦డు క్రీడాజలాశయము, యేనుగుల లాయములు, శుద్ధాంతమున గృహాంగణమొకటి, ధన నాయకుని పరిధికొకమూల నిల్చియుండు బురుజు, హం

పికి పోవు రథ్యయందు పొడగట్టు ఎనిమిదిమూలలమంట పము - ఇవియన్నియు నీయూహకు నాధారములు. ఈ కట్టడములవిన్యాసమందు హిందూమహమ్మదీయశిల్ప పద్ధతులు మేళవింపబడియుండుట చూడ రక్తస్థ్గి యుద్ధానంతరము ఉభయజాతులకునుసామరస్యము నాపా దించుట ఈశ్వరసంకల్పమై యయ్యది శిల్పసంస్కారమున మొదట వ్యక్తమైన దనుట యుదారదృష్టికి గోచరించు నట్టిది. ఈ యూహకు మరియొకయాధారముగానవచ్చును. ఆనగరమం దంశకుముం దుండిన రాతికట్టడములలో దేని యందైనను గచ్చనుమాట లేదు. పైన పేర్కొన్న కట్ట డములందుమాత్రము గచ్చువేసి యుండుట విశేషము. బిజాపురమున నాకాలపు మహమ్మదీయసుల్తానులచే నిర్మింపబడిన "ఇబ్రహీంరౌజా" అను మందిరము యొక్క కప్పును దూలములు దంతులు లేక కేవలము గచ్చుతో మాత్రమె రచింపబడియుండుట యప్పటిగారబిగి తెల్పు నట్టిది. దక్క- నీసుల్తానులనాటి గచ్చునందలి బిగట బిగు వు లప్రతిమానము లని శిల్పకళాకుశలు డగు కజిన్సు (Dr. James H. Cousins) వ్రాసియున్నాడు. సుల్తానువర్గ ము విజయనగరమును పడగొట్టి నాశనము చేసినా రను టకు మారుగ రాజధానిని, గంభీరములైనట్టియు, విశాల

ములగునట్టియు క్రొత్తకట్టడము లనేకములుకట్టి యలంక రింప తివిరినారనుట బసాతిక్-అస్-సలాతిక్ (Basatin-us Salatin) అను మహమ్మదీయేతిహాసమునందు కననగును. రాజధాని కాసన్నమయిన నాశనపు గుర్తు లన్నిటికిని సుల్తాను లుత్తరవాదులై యుండరనుటకు ప్రబలదృష్టాం తము మరియొకటి యీవల వెలువడినది. సీసర్ ఫ్రెడరిక్ (Caesar Frederick) అనునతడు ఇటలీదేశపు పాంథుడు. రక్తస్థంగడి యుద్ధానంతరము ఆయూర నేడునెలలు బసచేసికొని నిల్చి యుండినవాడు. ఇతడు సుల్తా నులు విజయనగరమం దారునెలలు నిలిచియుండి నదియు, పిమ్మట వారు నలుగురును తమ తమ రాజ్యపు మొగమై బయలుదేరుటయు చూచినవాడు. తదనంతరము రామరాయల తమ్ముడగు తిరుమలదేవమహారాజు మరల రాజధానినిప్రవేశించినసంగతి తానుసమక్షముండిచూచిన ట్లతడు వ్రాసియుంచిన యప్పటివ్రాతలు తెల్పుచున్నవి. రాజాంతఃపురమును తానుప్రవేశించిచూచెననియు, యుద్ధ మునకు పూర్వ మది యెంతవైభవముగ నుండెనో అంత వైభవములో కొంచెమైనను తరుగలేదని వ్రాసియున్నా డు. నిజముగ సుల్తానులు నగరనాశనమునకు తొడరియు న్నట్టయిన, రాజాంతఃపుర మప్పటికి చెక్కుచెదరక

"వెంకటాద్రి దానకాలమున యువరాజై పెనుగొండయందు"

(౧౬ పుట.)

"గగనమహల్"

(పెనుగొండలోని విజయనగరకాలమునాటి రాజమందిరము.)

యథావిధిసమగ్రమై నిల్చుట పొసగియుండదు. దీనివలన ఫెరిష్టావ్రాత యతిశయోక్తియనుటకు వేరుసాక్ష్య మనవ సరము. ఆవ్రాత నూతగగొని ప్రకటించిన సూయల్ చరిత్రకారుని యనుమాన మట్లే నిరాధారము.

సుల్తానుల వీడ్కోలు

ఇంతటివిభవయుక్తమైన నగరున నారునెల లుండి తుదకు సుల్తానులువిడిచి వారిత్రోవను చనినారన్న, కారణ మేమయియుండునా యనుట చదువరులకు తోచుప్రశ్న. అళియరామరాజు వీరస్వర్గము నెక్కినపిమ్మట తిరుమలు డును, వేంకటాద్రియు తప్పి మిగిలి బ్రతికినతమ్ములు. తిరు మలరాజు తిరుపతియందును, వేంకటాద్రి చంద్రగిరియం దును ప్రచ్ఛన్నులై కాలమును వేచియుండిన ట్లున్నది. రాజధానిని మరల సామ్రాజ్యమునకు సాధించి దానివెను కటికీర్తిప్రతాపముల నెలకొల్పవలె ననుసంకల్పము వారి మనస్సునువదలిన ట్లగపడదు. ఇద్దరును సంప్రతించి తమ యన్న రామరాజు సుల్తానులనుండి జయించిన రాజ్య భాగములన్నియు మరల వారికే యొసగుట తమకుసమ్మత మనియు, రాజధాని విజయనగరమునుమాత్రముతమవశము చేసిన చాలుననియు, సుల్తానులకు రాయబార మంపినట్లు

కాననగును. అప్పటి కాసుల్తానుల విజయోత్సాహసంభ
మములును చల్లారియుండనోపు. అంతకాలము తమతమ
రాజ్యముల వదలి పెరయూరివాసము వారి కాసమయ
మున వేసటను పుట్టించెనేమొ. ఇంతేకాక పనిలేక యొక
చోట కూర్చొనియున్న నలువురిలో నొకరికొకరికి మన
స్థాపములు కల్గుచు వచ్చినట్టును గుసగుసలు సహితము
పొడమెనట. ఎట్లయిననేమి, నల్లురుసుల్తానులును ఒకరి
తోనొకరు సెలపుపుచ్చుకొని విజయనగరమును విడనాడి
రాయచూరుదిక్కు మొగమై తమతమపరివారములతో
వెడలిరి.

తిరుమలుని నగరప్రవేశము

ఈసమాచారము తెలిసినతోడనే తిరుపతినుండి తిరు
మలదేవమహారాజు భయనమై నగరమును ప్రవేశించెను.
అచట నెలకొన్నకొంతకాలమునకు తనయన్న రామరా
జువెనుక మొనసినట్టు మహమ్మదీయ సుల్తానుల మరల
దిగి రానీయక నడ్డుకట్ట సాహసించినవాడాయె. అంతకు
ముందు పొడమిన మనస్థాపములచే సుల్తానులలో నొకరి
కొకరికి మిత్రభేద మావహించెను. సుల్తానులు తమతో
తమ్ప్రతికక్షివారి నెదిరించుటయందు మునుపటివలె తిరు
మలుని సహాయము వేడుటకును తలపెట్టిరి. ఈ నడుమ

నారాజు రాజ్య యశోవైభవముల నదిమొదలు జీర్ణోద్ధా రము చేయు సంకల్పముతో దీక్షాబద్ధుడై కార్యముల నిర్వహించినట్లు చరిత్ర వెలయించుచున్నది. సదా శివుడు చెరయందున్నట్లే, రాజ్యాధికారము తిరుమలరాజు తానేవహించి యయిదేండ్లు పెనుగొండయే రాజధానిగ రాజ్యమేలి తనపెద్దకొమరుడగు రంగరాజుకు పట్టముగట్టి తొంబదిరెండవవయస్సున-౧౫౭౭వ సంవత్సరమందు-పర మపదించెను. ఈరంగరాజు వైష్ణవభక్తుడనుట తప్ప పరిపా లనమునందు ప్రతాపవిచక్షణతల నేమియు ప్రదర్శించిన వాడు కాడు. తాను సింహాసనమెక్కిన పండ్రెండు సంవ త్సరములకాలమున మహామ్మదీయశత్రువర్గముచే పలు మారు లోటువడెను. ఈరాజన్యుడు ౧౫౮౯-వ సంవత్స రమున స్వర్గస్థుడైనతోడనే సామ్రాజ్యసింహాసనము నెక్కినవాడు వేంకటపతిమహారాజు (Venkata II). క్షీణిం చినసామ్రాజ్యశక్తిని మరల చాలవరకు నెలకొల్పి ప్రతి ష్ఠించినవాడీతడు.*

సంక్షీణప్రభ

తుళువవంశమంతరించి ఆరవీటివంశమువారు సామ్రా జ్యాధిపత్యమునకు వచ్చుట యీసమయమున నే. ఆరవీటి

* ఈచక్రవర్తి జీవితము నింతకుముందే వ్రాసి ప్రచురించితిని.

ప్రభువులు సామ్రాజ్యపువైనుకటివైభవముల నెప్పటివలె నెలకొల్పుటకు చేసిన సాహసకార్యము ప్రతిమానము లైనను రామరాయలకాలమునాటి తేజస్సు మరల రాజ్యము నావహించదాయె. అపుడు సన్నగిలమొదలిడిన రాజ్యశక్తి నానాటికి తరుగ, తుట్టతుదకు పశ్చిమోత్తరమునుండి శివాజి దండయాత్ర వెడలి అరవదేశమగు చోళదేశమునకు మహారాష్ట్రసంపర్కము కల్గుట పొసగినది. హైదరాలి మైసూరుసింహాసనము నాక్రమించుటకును మూలమదియే. పాదుషాఔరంగజేబు ఢిల్లీనుండి దక్షిణమున దండయాత్ర వెడలించినదియు నటుపిమ్మటనే. ఆవలి చరిత్ర బ్రిటిష్ వారిప్రవేశముతో నారంభించునట్టిది.

పదునెనిమిదవ యధ్యాయము

గుణాదర్శము

ఆశౌర్యం బాసత్త్వం
బాశీలం బాపరాక్రమాభీలత్వం
బాశుద్ధవ్రత మెందు న
నాశములని భీష్ముఁడ భేద్ద నమ్మితిమిగదే.

—భీష్మపర్వము, ప్రథమా. 56.

అళియరామరాజుయొక్క జీవితకథను సమగ్రముగ నాలోకించినపుడు రాయలకాలమునాటి సంఘపరిస్థితులు, రాజ్యతంత్రాదర్శములు, దండనీతి, విద్యావైశద్యము, లలితకళాకౌశలము, ప్రజల యార్థికవ్యాపారముల పెంపు, సనాతనధర్మానుష్ఠానములు, రాజభక్తి, పరార్థచింతనము ఇవియన్నియు ముకురమున ప్రతిఫలించినట్లు కననగును. తన తొంబదియారవయేట రామరాజు ఖడ్గము చేత బూని వారించినను వినక శత్రువుల నడుమ జొరబడి ముఖాముఖి వారితో పోరదొడరె నన్నపుడు, ఆకాలపు జనసామాన్యముయొక్క శరీరపాటవమును, ధైర్యసాహ

సములును నిట్టివని యూహింపనగును. దేహము కేవలము సాధనమని భావించి సమయమునకు పనికివచ్చునట్లు దానికి శక్తిని నేకరించు రహస్యము వారు చక్కగ నెరిగియుండిరని యూహింపవలసియున్నది. తిరుమలరాజు సహితము తొంబదిరెండేండ్లు బ్రతికినాడనుట యీయూహకు మరియొక యాధారము. ఆకాలపు సమరసీతికి ధీరోదాత్తత లక్షణమనుట విశ్వనాథుని జీవితము పేనోళ్ల ప్రకటించును. ప్రజలలో నాకాలమున చదువను వ్రాయను తెలిసినవారి సంఖ్య యెక్కువకాకపోయియుండవచ్చును. అయినను వారిచిత్తముల సంస్కరించు శక్తి నొసగు బోధనోపాయములు వివిధములై ప్రబలి వారి తెలివితేటలు మెరుగందియుండవలెను. ఇట్టి బుద్ధిప్రభ సామాన్యముగ రాజ్య మెల్లెడల వ్యాపించియుండదేని 'ఆముక్తమాల్యద', 'వసుచరిత్రము', 'కళాపూర్ణోదయము'వంటి యుద్గ్రంథములు రచింపబడుటయసంభావ్యము. రాజ్యముచుట్టు సముద్రతీరముల పర్వియుండుచు వచ్చిన యరువది రేవుపట్టణము లప్పటి చేతిపనుల జీవికలకును (Cottage industries), వాణిజ్యమునకును, ఆర్థికసంపత్తి పెంపునకును సాక్ష్యములు. శిల్పచరిత్రములవంటి లలితకళలు సహితము చక్కగ పోషింపబడుచుండె ననుటకు హంపి, లేపాక్షి,

తాటిపత్రి, మధుర, తిరుచునాపల్లె వంటి స్థలము లిగిలి యుండు నాటి దేవాలయములలోని పనితనము చెప్పక చెప్ప సాక్ష్యమై పరగుచున్నది. పరార్థసంప్రదాయమే గురిగాగల రాజ్యతంత్రమున దైవభక్తియు, పరార్థచింతన మును సహజముగ నెలకొనియుండెననుట విశేషముకాదు. జనులయం దప్పటిమహమ్మదీయులకైస్తవమతసహనము వారి చిత్తవృత్తియందలి యుదారస్వభావమును ప్రకటించునట్టిది.

రక్కస్సగ్గియుద్ధానంతరము నల్లురు మహమ్మదీయ సుల్తానుల వర్తనమును దీర్ఘముగ విచారించి చూచితి మేని యిరుప్రక్కల వైరుల మనస్పర్ధకు కారణము పర స్పరమతవిద్వేషము కాదనుటయు స్పష్టమగును. అంతియ కాక ఉభయజాతులవారికి నాకాలమున సామరస్యమునెల కొల్పి యొకజాతీయతను నిర్మించవలెననుదీక్ష విజయనగ రపు ప్రభువులు గురియం టుంచి దానికై యలవరచిన యుక్తులు వారి యుదారదేశభక్తిని ప్రకటించునట్టివి. ఈ వైఖరి విజయనగరయుగపు విన్నాణమునకే తిలకప్రాయ మన జెల్లు.

రాజ్యతంత్రజ్ఞానమందేమి, ఆజ్ఞానమును సమయోచి తముగ ననుష్ఠించి కార్యసిద్ధి కావించుకొనుటయందేమి,

సంగ్రామక్రమమున సామాదిచతురుపాయములను సమ
యోచితముగ విన్యసించుటయందేమి, రామరాజు చన్న
రాజన్యనగ్నములో నద్వితీయు డనబరగెను. అదివరకు
భరతఖండము నేలిన రాజాధిరాజులలో నీత డొక డను
నంతటి పేరుగన్నవాడని హీరాస్పండితుడు వివ
ర్శించి నిర్ణయించినవాడు. నదాశివుని చెరయం దుంచి
తాను సింహాసన మెక్కుట యీభూపాలుని శీలమునకు
కళంకముగ కన్పట్టునేమో. కాని యప్పటిసమయసందర్భ
ముల సమగ్రముగ సమీక్షించితిమేని యీవిపర్యాసము
కేవలము సామ్రాజ్యసంగ్రహణార్థము కొరకే చేకొనబడె
ననుట వ్యక్తమగును. తుంగభద్రయొడ్డున నిల్చి తన
యొక్క బాహుదండముచే పైనుండి దిగివచ్చు తురకల
నడ్డుకట్టి,మరియొకదానిచే దక్షిణాపథమునందలి తీర్థక్షేత్ర
ముల కభయదాన మొసగిన యీరాజన్యుని వ్యక్తి దృశ్య
మొక్కటేసారి విభ్రమాశ్చర్యముల కల్గించునట్టిది. ఇట్టి
క్షాత్రసాహసముల నడుమ హిందూమహమ్మదీయ సామర
స్యమును ప్రజలమనసున పుట్టించి పోషించవలె ననుు
కార్యదీక్ష ఆమహామహుడు తనలో పెంచుకొన్న దేశ

రామబురుజు (పెనుకొండ)



"కొండలవరుసయం దక్కి పెక్కగ దుర్గముల కట్టించియుంచెను." (౧౩౧ పుట.)

భ క్తియొక్క సమగ్రతను చూపును. ఆంతటి సామ్రాజ్య సంసారమును నిర్వహించుటయందు విసుగక సందుజేసి కొని వీణ నెత్తి స్వయముగ శ్రుతిగూర్చి పాడి రమింప నేర్చి నవా డీ నెరజాణ. సంస్కృతాంధ్రవాఙ్మయమున నారా జువరించిన రక్తి భట్టుమూర్తివంటి కవిపుంగవుని తన యాస్థానమున కలంకారముగ ప్రతిష్ఠించి 'రామరాజ భూషణు'డని బిరుదు నొసగిన వితరణ ప్రకటించును. ఈ వివిధములైన కార్యజాలమందును, సన్మాహము లందును, వేము కలయ ంచును ఏ ా ర్థము ను మరునక, వేదాంతచింతనమే గురిగా నంతర్ముఖుడై గురుసన్నిధి యందు శాస్త్రవిచారములు సల్ప రాజధా నినే వదలి యపుడపుడు విశ్రమించుకొనుట కలవడిన విచారపరు డీ వీరవరుడు. తన జీవితపు సోపానపరంప రలో నొక్కొక్క మెట్టున నార్షధర్మమునే యనుష్ఠించి వర్ధించిన సదాచారపరాయణుడు. ఇతనికి తుదకు లభించిన మరణయోగము సహిత మతిసుందరమై,ఘనమై యీ క్రింది భారతవాక్యము లాచంద్ర తారార్కముగ లక్ష్యమై నిలుచునట్టిది:

వసుమయూఖవృత్తము

"పోర నొడ లస్తపరిప్లాతముగ ధీరో
దారతఁ బిఱిందికి బటం బిడక పృష్ఠ
ద్వైరితతి నొంచి తెపనా రఘుమే లు
ర్వీరమ ణకోటి కని చేయములు సెప్పుఁ."

కందము

"దానాగ్ర్యత్తము కగ్గ్మచి
ధానంబులఁ బ్రియముగ ను నాత్తరాసువం
జా నేర్చువానిచనిగెను
మానితగతిఁ బోలవం గ్రు మనునీ గూఁ గు."

— నారసింహము, అస్తపర్వము, ప్రథమాశ్వాసము.

అనుబంధము

చారిత్రకజిజ్ఞాస—వాఙ్మయాధారములు

Historical Research—Literary sources.

I

దేశవాఙ్మయగ్రంథములందలి కృతికర్తృకృతిభర్తల వంశాభ్యుదయభాగములును, అధ్యాయాంతపుపద్యములును, చరిత్రనిర్మాణ సంబారముల కనల్పమూలము (Resources) లనుట చరిత్రకళానిపుణులగు డాక్టర్ కృష్ణస్వామి అయ్యంగార్లవారి మతము. ఈజిజ్ఞాసక్రమమును గొని Sources of Vijayanagar History అను పేరితో సంస్కృతాంధ్రవాఙ్మయములందలి యుల్లేఖనములు శోధించి, విజయనగర చరిత్రాంశములు కుప్పగ చేర్చి పుస్తకమునే ప్రకాశియున్నాడు. ఇయ్యది మదరాసు యూనివర్సిటివారిచే ప్రచురించబడియున్నది. ఈయుక్తి అయ్యంగార్లవారి కనుభవవేద్యమయి, తాము శోధించిన చరిత్రాంశములందలి, సంశయగుట్టులు వెలయించుటకు వలుమార్లు తోడ్పడిన ననుచుందురు.

ఈ జిజ్ఞాసక్రమమునందలి తాత్పర్యమును తెలియ నోరి, అయ్యరాయలు కాలనిర్ణయాంశములు నీవల నిమర్శించ

సంవత్సరమున ప్రకటించినట్టిది. ఇందు కృత్యాదిపద్యములు లేవు. ప్రథమాశ్వాసమునకే పీఠిక 'కథాప్రారంభము' నామిత్రులగు ప్రొఫెసరు రెడ్డి కృత్యాదిభాగమును వెతకి వ్రాయించియుంచుకొన్నదానినే నాకు పంపుట.

ఈపద్యముల సాంగముగ చదివినపుడు, ఈక్రింద వివరించిన చరిత్రాంశములు స్ఫురణకు వచ్చినవి.

1. కృష్ణదేవరాయలకాలమునుండియే, కదిరి చుట్టుప్రక్కల ప్రదేశములు మైసూరు రాజ్యమందలి యిప్పటి తేకల్లువరకు నొకరాష్ట్రమై వ్యాపించియుండినట్టును, ఆవంశమునకు మూలపురుషుడు పెద్దయూబళరాజయినట్టును, ఈపెదయూబళనాయడు రాయలకును ఆ ప్రాంతమునకును సమకాలికుడయి వారిపురిచే మన్ననలందినట్టును తేటపడును.

2. ఈయూబళరాజు మునిమనుమడు మాధవ్యరాజు అళియరామరాజుతో సమానముగ సింహాసనము నధివసించునంతటి చెల్లుబడి గల్గియుండినవాడనియు, సామంతరాజ్యములు స్థాపించినవాడనియు వ్యక్తమయ్యెడిని.

3. విజయనగరపు చక్రవర్తులవలెనే యప్పటి సామంతులు సహితము, ఖిస్తనైపుణ్యముండెకాక, కవన

బూనుట నాకు తటస్థించినది. ఈవిమర్శనఫలముగ ఈపుస్తక మచ్చయినవిమ్మట విజయనగర చరిత్రాంశములు మరి కొన్ని స్ఫురణకు వచ్చినవి. వాని నీయనుబంధమున జేర్చితిని.

అనంతపురమండలమున కదిరి యాత్రాస్థానమనుట నవేకు లెరిగినసంగతి. ఈపట్టణమున కనతిదూరమున పాతశేషాల్లెపట్టణము లేక పాతర్లపల్లెపట్టణ మనుపేరితో చిన్నగ్రామ మొకటి కలదు. ఈయూర వేంకటరమణప్ప శ్రేష్ఠిగారను వైశ్యశిరోమణులు నాకు చిరపరిచితులు. తెలుగుకావ్యప్రబంధము లవారికి రుచి మెండు. మొన మొన్న వారితో సళియరామరాజు కాలమునుగూర్చి సంభాషించుచుండ, 'శుకసప్తతి' యను గ్రంథమున రాజ వంశ మొకటి వర్ణింపబడియున్నదనియు, కదిరి నేలుచుం డిన కదిరీపతినాయ డాకృతికి కర్తయనియు, ఆ నాయని ముత్తాత మూబళరాజను మూలపురుషుడు అళియరామ రాజునకు సమకాలికుడనుట నాగ్రంథమున కనగను ననియు వారు ముందలించిరి. మరికొన్నిదినములకే 'శుక సప్తతి' యచ్చుపుస్తకపుప్రతియు, దానితోపాటు వ్రాత పుస్తకము నొకదానిని వారు దయతో నాకు పంపిరి. అచ్చుపుస్తకము బ్రౌన్ (Brown) దొరగారిచే సంపాది తము; కాకినాడ సరస్వతీముద్రాక్షరశాలవారు 1909-వ

సంవత్సరమున ప్రకటించినట్టిది. ఇందు కృత్యాదిపద్యములు లేవు. ప్రథమాశ్వాసమునకే కల్పిత 'కథాప్రారంభము' నామిత్రులగు ప్రేష్ఠిగారెల్లరి కృత్యాదిభాగమును వెతకి వ్రాయించియుంచుకొన్నదానినే నాకు నంపుట.

ఈపద్యముల సాంగముగ చదివినపుడు, ఈక్రింద వివరించిన చరిత్రాంశములు స్ఫురణకు వచ్చినవి.

1. కృష్ణదేవరాయలకాలమునుండియే, కదిరి చుట్టుప్రక్కల ప్రదేశములు మైసూరు రాజ్యమందలి యిప్పటి తేకల్లువరకు నొకరాష్ట్రమై వ్యాపించియుండినట్టును, ఆవంశమునకు మూలపురుషుడు పెద్దయాబళరాజయినట్టును, ఈపెద్దయాబళనాయడు రాయలకును [illegible] సమకాలికుడయి వారిపురిచే మన్ననలందినట్టును తేటపడును.

2. ఈయాబళరాజు మునిమనుమడు మాండ్యరాజు అళియరామరాజుతో సమానముగ సింహాసనమునధివసించునంతటి చెల్లుబడి గల్గియుండినవాడనియు, సామంతరాజ్యములు స్థాపించినవాడనియు వ్యక్తమయ్యెడిని.

3. విజయనగరపు చక్రవర్తులవలెనే యప్పటి సామంతులు సహితము, ఖచ్చితమైపుణ్యంచేకాక, కవన

చాతుర్యమందును, వైష్ణవభక్తియందును సవ్యగ్రమన స్కులై యుండిరనుటయు తెల్లమగును.

4. ఓబళరాజునకును, వాని నాల్గవతరపు మునిమనుమడగు మాణిక్యరాజునకును, రామరాజుసమకాలీనులై యుండవలెననుటచే నా రాయడు తొంబదియారేండ్లు దేహపటుత్వముతో జీవించియుండవలెననుటకు మరియొక యాధారము.

పాలవేకరినాయక వంశవృక్షము

(తాళ్ళిగోళ్ల వారు)

పెద్ద యోబళుడు

(కృష్ణదేవరాయల సమకాలీనుడు

ఖాద్రి నృసింహస్వామి కైంకర్యపరుడు)

నాగపరాజు

ఓబళరాజు

= బాలాంబ

మాణిక్యరాజు

వసంత రాజు	రామరాజు		నారపరాజు	కదిరీపతి
	రఘునాథరాజు			కదిరీపతిరాజు (శుకసప్తతి కృతికర్త)
				వెంకటాద్రిరాజు

మూలపురుషుడగు బొబ్బళరాజు ఖాద్రి నృసింహస్వామి కైంకర్యపరు డనుటకు ఈ క్రింది కృత్యాది పద్య మాధారము.—

సీ. కొడుకుగల్ మొదలైన గురుతరగ్రామముల్
మహిమ జెన్నగు భోగమంటపములు
సరస గుభాళించు వరధూపవాసనల్
వివిధరాజాన్న నివేదనములు
కట్టాణిముత్యాల గట్టి చౌకట్లజో
డరుదైన నవరత్నహారతతులు
కడుబీష్టి మెరయు నఖండదీపజ్యోతు
లనుపమ సుప్రసూనార్చనములు
గీ. మొదలుగా గల్గు కైంకర్యముల నమర్చె
శ్రీకరుండైన ఖాద్రి నృసింహమూర్తి
కెనయ ప్రహ్లాదు డీతడో యనగ భక్తి
గలిగి పెదయాభ భేంద్రుండు వెలయుజగతి.

కృష్ణరాయలకును, రామరాయనికిని బొబ్బళరాజు సమకాలీనుడనుటకు—

సీ. రాయదత్తాశ్వవారణ రత్ననవరత్న
హారాంబరంబులే యధిపుడందె

అళిరామరాజేంద్రు బలవద్రిపులద్రుంచు
కలనికే ధీరుండు కర్ణయయ్యె
గద్దెరాకనుమ 'తేకల్' మొదలుగాగల్గు
బహురాజ్య మేశౌర్యమహిమ దేలె
.....తాళిగోళ్లన్వయాఖ్య
జలధిచంద్రుండు పెద్దనూబళవిభుండు.

ఇక మాణిక్యరాజునుగూర్చి—

సీ. ఏవదాన్యుడు రామనేనరాయలసరి
గద్దియ నొడ్డోలగమునగండె
ఏమనుజాధీశు డితరస్పృహాలా
జ్యస్థాపనాచార్యుడై చెలంగె
.....
.....
తాడిగోళ్లాభళ నృపాలతనయహృత్
సీతిగీప్సతి కరియమాణిక్యనృపతి.

మాణిక్యరాజుమనుమడు కదిరీపతిరాజు శుకసప్తతి కర్త యనుటకు ఈక్రింది సీసపద్యమును ఆశ్వాసాంత గద్యను చూడవలెను.—

సీ. కావ్యనైపుణి శబ్దగౌరవ ప్రాగల్భ్య
మర్థాననాస్కి యతిశయోక్తి

నాటకాలంకార నయమార్గసాంగత్య
సాహిత్య సౌహిత్య సరసముద్ర
సకలప్రబంధవాసన సువాక్ప్రౌఢిమా
స్ఫిత చతుర్విధ సత్కవిత్వధాటి
లక్ష్యలక్షణగుణ శ్లాఘ్యతాపటిమంబు
నైఘంట్వికసదానునయనిపుణి
గనిన నీకు నసాధ్యంబె గణుతిసేయ
ధాత్రి నీకన్న స్తుతినోనర్చ తాడిగోళ్ల
ఘనగుణ కలాప కదుశేంద్ర కదురభూప
చెలగి వాక్ప్రౌఢిచే గృష్ణనేయుమనిరి.

II

అచ్యుత, అళియరామరాయలకాలమున నిజయ నగరమునకు సామంతుడై, పాండ్యదేశమున మధురయె రాజధానిగ నెలకొని దాదాపు ముప్పదివత్సరములు (1534-1564) మిక్కిలి వితరణతో దక్షిణప్రాంతముల నేలి సామ్రాజ్యమునకే కీర్తిగడించి ఖ్యాతిగన్న వాడు విశ్వనాథనాయకుడు. ఈధీరోదాత్తుని జీవితోదంతము ఈపుస్తకమున నయిదవయధ్యాయమం దిమిడియున్నది.

ఈనాయకుడు పరమపదించుట క్రీ.శ. 1564-వయేట. ఈయన యనంతరము పట్టమునకు వచ్చినవాడితని యూర సుడు కృష్ణప్పనాయకుడు. అటుపిమ్మట యీనాయక మణి వంశపరంపరనుగూర్చి 'శృంగారసత్యభామాసాంత్వ నమ'ను నాంధ్రకావ్యమున వర్ణించియుండుట మొన

మొన్న నే చూడగల్గితిని. ఇందలి పీఠికను శోధించిచూచిన పుడు-ఈక్రిందివంశవృక్షము స్ఫురించినది. కావ్యగ్రంథములు చరిత్రనిర్మాణమున కాధారములనుట కిది మరియొకసాక్ష్యం.



ఈ కావ్యమును ప్రచురించినవారు బ్రహ్మశ్రీ గంటి సూర్యనారాయణశాస్త్రులవారు. 1928 సం. గ్రంథమును మొదట ముద్రించినది చెన్నపురి పద్మాముద్రాక్షరశాల. ఈ వ్యాసమునకు శాస్త్రులవారు రచియించిన పీఠిక ముఖ్యబీజము (Source). ఈ కావ్యము శృంగారరసప్రధానము. 'కవిత్వము మృదు మధురశైలితో ద్రాక్షాపాకమున బడినట్టిది! మధురాంధ్రకృతులలో మొదటిది.'

కృతికర్త

దీనిని రచించిన కవిపేరు లింగనమఖి కామేశ్వరుడు. తల్లిపేరు కామాక్షమ్మ. తండ్రి నాగన. శ్రీకాళహస్తి పరిసరప్రదేశములందలి పల్లియ యొకటి యీకుటుంబపు నివాసస్థానమై కానవచ్చుచున్నది. ఇతడు క్రీ.శ. సుమారు 1679 సంవత్సరపుకాలమువాడు. 'సత్యభామా సాంత్వనమును' రచియించుటకుపూర్వము రుక్మిణీపరిణయమును రచియించినాడట. అది యే తాటియాకుల కట్టలలో దాగియున్నదో యిపుడు కానరాదు. ఈకవికి సాహిత్యమందేకాక సంగీతమందును చొరవయున్నట్టును, సనేక గేయముల బాడినట్టును ప్రతీతి యున్నది. వీణ వాయించుటయందును నేర్పుగలవాడట.

కృతిభర్త

ఈ కావ్యపుకృతి భర్తపేరు "ముద్దళ్ళురి" విశ్వనాథునికి యేడవతరపు మనుమడనుట వంశవృక్షము వెల యించును. ఇదియొకనూతన చరిత్రాంశము. ఈతడును సంగీతసాహిత్యములందు రసికుడు. ఆంధ్రకవితావినోది. మధురప్రాంతముల కుంతూరుదుర్గముల నేలుచుండిన వాడు. తంజాపూరిలోను కొంతకాలము స్వతంత్రుడై పాలించుచుండెను. అపుడే శివాజితమ్ముడగు ఏకోజి తంజాపూరిపై దాడివెడలుట. ముద్దళ్ళురి తుదకు ఏకోజీని జయించినట్లు కృతియందు నాలుగు చంపకమాలికల కన నగును. ఈతని సవతి తల్లికొడుకు చొక్కనాయని పేరను, తనపేరను, శృంగారగేయము లనేకములున్నవట.

సాహిత్యరక్తి

ఈ వ్యాసము బయలుపరచు చరిత్రాంశము మరి యొకటి. విజయనగరపు చక్రవర్తులును, వారి సామంతులును పరంపరగ నవనవోన్మేష ప్రౌఢప్రాక్రమముల నలవరచుకొనుటతోపాటు సంగీతసాహిత్యములందు రక్తిని గడించి యీలలితకళలసౌరభమును పదునేడవ శతాబ్దము తుదివరకు వ్యాపింపజేసిన విన్నాణము కొనియాడ

తగినట్టిది. ఆకాలపు విద్యాపద్ధతు లెట్లుండెనో ఈచరిత్రాంశము కొంతవరకు వెలయించును.

విశ్వనాథుని ప్రశంస

(శృంగార సత్యభామా సాంత్వనము)

"సీ. అచ్యుతరాయ లేయవనీశపాళికి
నరుదులో పలువగ బిరుదు లిచ్చె
దక్షిణసింహాస నాక్షీణసామ్రాజ్య
ధౌరేయుఁ డయ్యె నే ధరణిధవుఁడు
ఘనముగా విజయదుర్గను మహాలక్ష్మి నే
ధీరుఁడు దెచ్చి ప్రతిష్ఠనేసె
మధురాపురంబున మహనీయపాండ్య భూ
మండలంబేలె నే మహిపపాళి
అతడు నృపమాత్రుఁడా మహాహవజయాంక
భూవరాహాది బిరుదసంభూతకీర్తి
కార్తికీచంద్రధవళిత గగనవాటి
అలఘుఁ డగు విశ్వనాథనాయకకిరీటి."

తప్పొప్పుల పట్టిక

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
6	11	నూరు	మారు
7	5	తల్లికోట	తాళికోట
11	4	అవనగిరి	ఆదవనిగిరి
14	7	వాడయ్యా	వాడయ్యా.
19	11	కుమురు	కుదురు.
21	20	గయూజుద్దీన్	గియాజుద్దీన్
23	5	(Veera Ballala III)	Veera Ballala.
25	12	పాడకట్టినరీతి.	పాడకట్టినరీతి——
26	7	గొట్టుటకయి	గొట్టుట—
28	14	దాచబడి ;	దాచబడి
28	15	తెచ్చిదాచబడినవే	తెచ్చినవే
103	6	దృష్టాంతము	దృష్టాంతము.
120	15	పరసుదానిని	పరసువానిని
123	2	వ్రాసినవాడు.	వ్రాసినవాడు,
128	11	లేదో. తన	లేదో, తన
163	10	కరకైన	కఱుకైన